ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-7-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 161 పేజీలు: 12 వెల: 6.50

ఎన్డీయె నెల రోజుల పాలనపై కాంగ్రెస్ ఫ్యాక్ట్ షీట్

5లో

అమెరికాలో వెట్టి.. నలుగురు తెలుగువారు అరెస్టు



మంగళవారం మాస్కోలో ప్రధాని మోడీని అత్యున్నత పౌరపురస్కారంతో సత్కరిస్తున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

## ప్రధాని మోడీకి రష్యా అత్యున్నత పౌరపురస్కారం

### 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోజిల్ ది ఫస్ట్‌కాల్డ్' తో సత్కరించిన పుతిన్

**మాస్కో, జులై 9:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి రష్యా దేశ అత్యున్నత పురస్కారం ప్రధానంచేసింది. రష్యాలో అత్యంత ముఖ్యమైన పౌరపురస్కారం అయిన "ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోసిల్‌ది ఫస్ట్ కాల్డ్"ను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని మోడీ మెడలో వేసి సత్కరించారు. భారత రష్యా దేశాలమధ్య మైత్రీబంధం, భాగస్వామ్యం మరింతగా పెంపొందేందుకు ప్రధాని మోడీ అవిరళ కృషిచేసారని పుతిన్ పేర్కొన్నారు. పురస్కారం అందుకున్న ప్రధాని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు, రష్యా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తనకు జరిగిన సత్కారం 140కోట్ల భారతీయులకు జరిగిన సత్కారమని, శతాబ్దాలుగా కొనసాగుతున్న రెండు దేశాల మైత్రీ బంధానికి చిహ్న

>>2


# 'విద్యుత్' నష్టం లక్షకోట్లు పైనే

## గత ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు

### ఇక కరెంటు కోతలుండవు, ఛార్జీలు పెరగవు

### స్మార్ట్ మీటర్లపై త్వరలో నిర్ణయం

### విద్యుత్ రంగంపై విడుదల చేసిన 'శ్వేతపత్రం'లో సిఎం చంద్రబాబు




ఇంధనశాఖపై శ్వేత పత్రాన్ని మంగళవారం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో విద్యుత్తు కోతలుండవు, కరెంటు చార్జీలు పెరగవని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మంగళవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావి తరాల భవిష్యత్‌ను గత ప్రభుత్వం ఎలా దెబ్బతీసిందో చెప్పి, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే శ్వేతపత్రం విడుదల చేస్తున్నట్టు వివరించారు. ప్రజలకు ఇంధన రంగంలో ఎటువంటి ఇబ్బందులున్నాయి. ఎంతగా గత ప్రభుత్వం ఈ వ్యవస్థను నిర్వీర్యం చేసిందో వివరించాలన్నదే తన ఉద్దేశం అన్నారు. "ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని పిలుపునిచ్చాం. ప్రజలు గెలిచి మమ్మల్ని గొప్ప స్థానంలో నిలబెట్టారు. అన్ని శాఖల్లో భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి. శ్వేతపత్రాల ద్వారా ప్రజలందరికీ వాస్తవాలు చెబుతున్నాం. సమర్థమైన పాలన వల్లే పేదలకు మెరుగైన ప్రయోజనాలు అందుతాయి. బాధ్యత లేని పరిపాలన వల్ల అనేక కష్టాలు ఎదురవుతాయి. గత ప్రభుత్వం ఎంత నష్టం చేసిందో ప్రజలకు చెబుతున్నాం. విద్యుత్ తో ప్రతి ఒక్కరి జీవితం ముడిపడి ఉంది. ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా నాశనం చేశారు. అసమర్థులు పాలన చేస్తే ఏమవుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలి. విద్యుత్ సంస్కరణల వల్ల నా అధికారం పోయినా దేశం బాగుపడింది. నేను తెచ్చిన సంస్కరణలు వైఎస్ హయాంలో కనిపించాయి. మా హయాంలో నాణ్యమైన విద్యుత్ సరఫరాచేశాం. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా చర్యలు తీసుకున్నాం. 2014-19లో సౌరశక్తి, పవన విద్యుత్ ఉత్పత్తి పెంచాం. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ ఎదిగింది. 2018-19 నాటికి 14,929 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి చేరేలా కృషి చేశాం. మా హయాంలో ట్రాన్స్‌కో, జెన్‌కోకు అవార్డులు వచ్చాయి. గత ఐదేళ్లలో ప్రజలపై రూ.32,166 కోట్ల ఛార్జీల భారం మోపారు. విద్యుత్ రంగంలో రూ.49,596కోట్లు అప్పులు చేశారు. ట్రూ అప్, ఇంధన సర్‌ఛార్జి, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని

>>2

## 16న కేబినెట్ భేటీ

**విజయవాడ.జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రివర్గ సమావేశం ఈ నెల 16న జరుగుతుంది. రాష్ట్ర సచివాలయంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాంబర్ అనుసంధాన సమావేశ ప్రాంగణంలో ఆయన అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది. ఈ నెల 22నుంచి అసెంబ్లీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. మంత్రి మండలి సమావేశంలో ఈ అంశంపై కీలకంగా చర్చిస్తారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరుకు ముగుస్తోంది. అందువలన దానికి కొనసాగింపుకు మరోసారి ఈ ప్రభుత్వంకూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్

>>2

### అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి

## రామాచార్యులు రాజీనామా

**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రామాచార్యులు మంగళవాం తన పదవికి రాజీనామా చేసారు. ఆయన రాజీనామా లేఖను స్పీకరు అయ్యన్న పాత్రుడికి పంపారు. ఆయన గత ప్రభుత్వానికి అనుకూల రీతిలో వ్యవహరించారనే అభియోగాలు ఉన్నాయి. ఏపీ అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు స్వీకరించే సమయంలో అసెంబ్లీ ప్రసారాలపై పలు టీవీ చానళ్ళపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసే ఫైలు సిద్ధం చేయడంలోనూ రామాచార్యులు వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. అయ్యన్న స్పీకరు హోదాలో తొలి సంతకం చేసే ఫైలు విషయంలో రామాచార్యులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించారని, మూడే చానళ్ళపై నిషేదం ఎత్తివేత అంశాన్ని పక్కదారి పట్టించే యత్నం చేసారని ఆరోపణలు వచ్చాయి.

>>2

## సంపద సృష్టించే రంగాలను బ్యాంకర్లు ప్రోత్సహించాలి



నాలుగవసారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబును అభినందిస్తున్న బ్యాంకర్లు

### బ్యాంకర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు

### 24-25 ఆర్థికసంవత్సరానికి రూ.5,40,000 కోట్లతో రుణప్రణాళిక


### వ్యవసాయరంగానికి రూ.2.64 లక్షల కోట్లు

**విజయవాడ,జూలై9,ప్రభావార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో పూర్వవైభవం సాధించేందుకు బ్యాంకర్లు సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేసారు. సంపద సృష్టించే రంగాలకు బ్యాంకర్లు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. రూ.200లు, రూ.500నోట్లు రద్దు చేయాలన్నారు. నోట్లు వాడకం తగ్గిస్తేనే అవినీతి పోతుందన్నారు. బ్యాంకుల్లో డిజిటల్ లావాదేవీలను పెంచాలన్నారు. ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలోనే 2024-25సంవత్సరానికి గానూ రూ.5.4లక్షలకోట్లతో రుణ ప్రణాళికను ఎస్ఎల్‌బీసీ విడుదల చేసింది. అందులో రూ.3.75 లక్షల కోట్లు ప్రాధాన్య రంగాలకు కేటాయించారు. రూ. 1.65 లక్షల కోట్లు ఇతర రంగాలకు కేటాయిస్తూ రుణప్రణాళికను రూపొం దించారు. వ్యవసాయ రంగానికి రూ.2.64 లక్షల కోట్లు రుణాల ఇవ్వడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇది గతంలో కంటే 14 శాతం ఎక్కువని అధి. కారులు తెలిపారు. వ్యవసాయ రంగంలో మౌలిక వసతులకు రూ.32,600 కోట్ల రుణాలు కేటాయిస్తున్నాట్లు చెప్పారు. అలాగే, డెయిరీ, పౌల్ట్రీ, ఫిసరీస్, సాగులో యాంత్రీకరణ, మౌలిక వసతులకు రుణాల్లో ప్రాధాన్యత ఇస్తామన్నారు. వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు, యూనియన్ బ్యాంక్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ రుద్ర, ఎస్.ఎల్, బీసీ కన్వీనర్ సీవిఎస్ భాస్కర్ రావు, ఇతర బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు. 2023-24 ఆర్థిక సంత్స రానికి ప్రాధాన్యతా రంగానికి రూ.323000 కోట్లు పెట్టుకోగా ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3,75,000 కోట్లు రుణ ప్రణాళికా లక్ష్యం. గతంలో పోల్చితో 16 శాతం అధికంగా రుణాల లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి గత సంవత్సరం రూ.231000 కోట్లు రుణ లక్ష్యం గా పెట్టుకోగా అందులో 90 శాతం అనగా రూ.208136 కోట్ల రుణాలు మంజూరు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు దోహదపడే ఎమ్ఎస్ఎమ్ఇ రంగానికి 2023-24 ఏడాదిలో రూ.69,000 కోట్లు లక్ష్యంగా పెట్టుకోగా, ఈఏడాది ఏకంగా

>>2

## హద్దులు దాటొద్దు..

### జనసేన పార్టీ కేడర్‌కు డి.సిఎం పవన్ హెచ్చరిక



**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ విధానాలపైన, కూటమి పక్షాలపై జనసేన నాయకులు కార్యకర్తలు విమర్శలు చేయడం పట్ల ఆ పార్టీ నేత పవన్ కల్యాణ్ తీవ్ర అహనం వ్యక్తం చేసారు. ఏపీలో అధికారంలో ఉంది జనసేన, టీడీపీ, బిజెపిల కూటమి ప్రభుత్వమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన కార్యకర్తలకు తెలిపారు. ఈ విషయంలో ఆయన తన పార్టీ శ్రేణులకు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, అధికారులను కించపరిచేలా జనసేన నేతలు, కార్యకర్తలు మాట్లాడరాదని స్పష్టం చేశారు. ఎవరైనా హద్దు దాటితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అభివృద్ధి క్షీణ దశకు చేరి, ప్రభుత్వ వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమై ఉన్న స్థితిలో ఏపీ పాలనా పగ్గాలు చేపట్టిన ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి జనసేన శ్రేణులన్నీ వెన్నుదన్నుగా నిలవాలి. పార్టీకి చెందిన ఏ ఒక్కరూ ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా మాట్లాడొద్దు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్న తరుణంలో పార్టీ నియమనిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జనసేన పార్టీలో ఎవరు మాట్లాడినా, అధికారుల పనితీరు ను బలహీనపరిచేలా, మాట్లాడినా, నిరాధార ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటాం. అంతేకాదు, ప్రోటోకాల్‌కు విరుద్ధంగా అధికారిక సమావేశాల్లో పార్టీ నేతలు కానీ, కర్యాకర్తలు కానీ పాల్గొనడం నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుంది. ప్రోటోకాల్ గీత దాటే వారి పైనా చర్యలు ఉంటాయి అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## రాజమహేంద్రవరం అభివృద్ధికి దీర్ఘ ప్రణాళిక

### 2027 గోదావరి పుష్కరాల నాటికి నగరం సుందరీకరణ: మంత్రి కందుల దుర్గేష్



మంగళవారం పుష్కరఘాట్‌లను పరిశీలించిన మంత్రి దుర్గేష్ తదితరులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 9, ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక, ఇకో, మెడికల్ టూరిజం అభివృద్ధే లక్ష్యంగా పర్యాటక ప్రాంతంగా రాజమహేంద్రవరం నగరాన్ని తీర్చిదిద డ్డానికి దీర్ఘ కాలిక ప్రణాళికతో అడుగులు వేస్తున్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ పురందేశ్వరి, కలెక్టర్ ప్రశాంతి, శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరిలు పేర్కొన్నారు. మం గళవారం ఉదయం స్థానిక పుష్కరఘాట్, కోటి లింగాలరేవు, సరస్వతి ఘాట్, హేవ్‌ల్యాక్ బ్రిడ్జి, రైల్వే వంతెన, గామన్ బ్రిడ్జి, రోడ్డు కం రైలు వంతెన గోదావరి నదీ పరి వాహక ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారుల బృందం మూడు గంటల పాటు తిరిగి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రానున్న 2027 గోదావరి పుష్కరాలు నేపథ్యంలో ఇప్పటినుండే రాజమహేంద్రవరం నగరాన్ని పర్యాటక పరంగా ఆధ్మాత్మిక పరంగా అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం వచ్చే లాగా భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా రానున్న మూడు నెలల్లో కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రానున్న నాలుగైదు నెలలు చర్చించి ఆ మేరకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గోదావరి నది తీర ప్రాంతాన్ని కాలుష్య రహితంగా అభి వృద్ధి పరచడంతో పాటు, హేవ్‌ల్యాక్

>>2



మంగళవారం భోగాపురం ఎయిర్‌పోర్టు నమూనాను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ రెండేళ్లలో రెడీ

### ఇక్కడి నుంచి యేటా 50లక్షల మంది ప్రయాణించే అవకాశం

### పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయనగరం, జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి :** ఉత్తరాంధ్రాకి గుండెకాయ లాంటి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2026 డిసెంబర్ నాటికి వినియోగంలోకి తెస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఈమేరకు విమానాశ్రయ నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేస్తామని ఆయనన్నారు. మంగళవారం ఆయన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, భోగాపురం, విజయనగరం ఎమ్మెల్యేలు లోకం మాధవి, పూసపాటి అదితి గజపతి రాజు, కలెక్టర్ అంబేద్కర్‌తో కలిసి విమానాశ్రయాన్ని సందర్శించారు. విమానాశ్రయ నిర్మాణ పనులపై ఆయన సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామనా న్నరు. ఈ విమానాశ్రయ నిర్మాణం పూర్తయితే స్థానికంగా ఆర్థికాభివృద్ధి జరగడమే కాకుండా సుమారు ఆరు లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. గత ప్రభుత్వహయాంలో ఈ విమానాశ్ర

>>2

### రైల్వే లంచం కేసులో

## మరో పెద్ద చేప

### విచారణ వేగవంతం చేసిన సిబిఐ

**గుంతకల్లు రైల్వే, జులై 9 ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలోనే సంచలనం సృష్టిస్తున్న గుంతకల్లు రైల్వే లంచం కేసు ఉదంతం రోజు రోజుకు కొత్త మలుపులు తిరుగుతోంది. అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు గత ఏడాది ఆగస్టు నుంచి ఈ ఏడాది జనవరి వరకు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు అత్యున్నత అధికారిగా పని చేసిన ఓ అధికారి ప్రస్తుతం సెంట్రల్ రైల్వేలోని నాగ్ పూర్ డివిజన్‌లో అత్యున్నత అధికారిగా పని చేస్తున్నారు. అంతకు ముందు గుంతకల్లు డిఆర్‌ఎంగా పని చేసి అధికారి హయాంలో రైల్వే కాంట్రాక్టర్లకు సంబంధించిన అనేక బిల్లులు షెడ్యూల్ ఆఫ్ రేట్లకు అధజకంగా ఉన్నాయనే నెపంతో సదరు బిల్లులను ఆయన ఆమోదించలేదు. సరికదా షెడ్యూల్ రేట్ల మేరకు మాత్రమే ఆమోదిస్తానని ఆయన తెలపడంతో ఆ బిల్లులను అకౌంట్స్ విభాగానికి చెందిన ప్రస్తుతం సిబిఐ అరెస్టు చేసిన సీనియర్ డివిఎఫ్ఎం కుందా ప్రదీప్ బాబు ఏం చేయాలో తోచక మిన్నకుండిపోయారు. ఈ లోగా ఆయన కాల వ్యవధి పూర్తి కావడంతో రైల్వే బోర్డు ఆయనను బదిలీ చేసి, మరో అధికారిని గుంతకల్లు డిఆర్‌ఎంగా నియమించింది. అతని హయాంలోనే పాతబడిన పెండింగ్‌లో ఉన్న అనేకబిల్లులను ఆమోదం పొందాయి. ఈలోపు ఆయనను కూడా

>>2

## క్లాస్‌రూమ్‌లో అవమానించారని ఒంగోలు ఉపాధ్యాయుడి హత్య



**గువాహతి, జులై 9:** అసోంలో సొంత విద్యార్థిచేతిలోనే ఒంగోలు అధ్యాపకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఒంగోలు అన్నవరప్పాడుకు చెందిన బెజవాడ రాజేశ్‌బాబు తన మిత్రులతో కలిసి అసోంలోని శివసాగర్‌ప్రాంతంలో 13 ఏళ్లక్రితం కళాశాల ఏర్పాటు చేసారు. ఆయన ప్రిన్సిపల్‌గా వ్యవహరిస్తుండగా ఆయన భార్య అపర్ణ డైరెక్టర్‌గా ఉన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థికి గణితంలో మార్కులు తక్కువగా రావడంతో పాటు ఆతడి ప్రవర్తన సరిగా లేకపోవడంతో గణిత అధ్యాపకుడు మందలించారు. ఇంటికెళ్లి పెద్దలను తీసుకురావాలని చెప్పారు. ఆ సమయంలో ప్రిన్సిపాల్ రాజేశ్ బాబు అక్కడే ఉన్నారు. తనను

>>2

10-7pg2exHMNWJQE.qxd:10-7pg2exHMNWJQE.qxd 1/1/02 7:13 AM Page 1





మంగళవారం భువనేశ్వర్‌లో జరిగిన ఎన్‌ఐఎస్‌ఆర్ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము తదితరులు

## 16న కేబినెట్ భేటీ

>>ను ప్రవేశపెడుతుంది. దీనికి అనుగణంగా మంత్రి మండలిలో ఒక నిర్ణయం తీసుకుని ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకుని వస్తుంది.సెప్టెంబరులో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టె అవకాశం ఉంది.

## అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రామాచార్యులు రాజీనామా

>> ఈ క్రమంలో రామా చార్యులు రాజీనామా చేసారు.

**ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి రాజీనామా ఆమోదం:** ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి రాజీనామాను రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ఆమోదించారు.ఇటీవల తన పదవికి హేమచంద్రరెడ్డి రాజీనామా చేయగా నేడు నోటిఫికేషన్ విడుదల చేసింది.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ రెండేళ్లలో రెడీ

>>య నిర్మాణ పనుల్లో జాప్యం జరిగిందని చెబుతూ ఈ కారణంగానే ఇప్పుడు దీని నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామన్నారు. విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి ఏటా రమారమి 28 లక్షల మంది ప్రయాణిస్తున్నారని, భోగాపురం విమానాశ్రయ నిర్మాణం పూర్తయితే ఇక్కడి నుంచి ఏటా సుమారు యాభై లక్షల మంది ప్రయాణించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కారణంగానే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ విమానాశ్రయ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారని, నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు ఈనెల 11వ తేదీన ఇక్కడికి వస్తున్నారని రామ్మోహన్ వెల్లడించారు. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి చిన్న చిన్న సమస్యలేమైనా ఉంటే వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడంతో పాటు అవసరమైన అన్ని అనుమతులు తీసుకొచ్చి నిర్దేశించిన సమయం ప్రకారం వినియోగంలోకి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు. 3.8 కిలోమీటర్ల రన్‌వేతో విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అలాగే, నేషనల్ హైవేకి సమాంతరంగా మత్స్యకార గ్రామాలను అనుసంధానం చేస్తూ విశాఖ నుంచి శ్రీకాకుళం పోర్ట్ వరకూ బీచ్ రోడ్ కూడా ఏర్పాటు చేస్తామని రామ్మోహన్ వెల్లడించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ భవిష్యత్తులో కేవలం ఏపీకే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌గడ్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటూ క్యాచ్‌మెంట్ పాయింట్‌గా రూపాంతరం చెందుతుందన్న ఆశాభావాన్ని రామ్మోహన్ వ్యక్తం చేశారు. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లాంటి సమస్యను కూడా త్వరలోనే అధిగమిస్తామని చెబుతూ ఇప్పటికి నిర్మాణం 25 శాతం పూర్తయిందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎయిర్ ట్రావెల్ డిమాండ్ పెరిగిందని ఆయన మరొక ప్రశ్నకు బదులిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, అందుకే ఇటీవలి ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అయిందని వ్యాఖ్యానించారు. భోగాపురం విమానా శ్రయ నిర్మాణానికి సంబంధించి తొలుత ఏదయితే ప్లాన్ ఉందో దాని ప్రకారమే వ్యవహరిస్తామని, గత ప్రభుత్వం పక్కన బెట్టిన ఐదు వందల ఎకరాలను కూడా విమానాశ్ర యానికి అనుసంధానంగా ఉండే నిర్మాణాల కోసం వినియోగిస్తామని రామ్మోహన్ స్పష్టం చేశారు.

# 'విద్యుత్' నష్టం లక్షకోట్లు పైనే

>> రకరకాలుగా గత ప్రభుత్వం ప్రజల నుంచి వసూలు చేసింది. గృహ వినియోగదారులపై 45 శాతం ఛార్జీలు పెంచారు. ఛార్జీల పెంపుతో కోటీ 53 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడ్డారు. 50 యూనిట్లు వాడిన పేదలపై వందశాతం ఛార్జీలు పెంచారు. టారిఫ్ ద్వారా రూ.16,699 కోట్లు, ట్రూ అప్ ద్వారా రూ.5,886 కోట్లు, ఇంధన ఛార్జీలు రూ.3,977 కోట్లు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో రూ.5,607 కోట్ల మేర వసూలు చేశారు. రూ.వేల కోట్ల రుణం తీసుకుని విద్యుత్ రంగంపై పెనుభారం వేశారు. ఐదేళ్లలో విద్యుత్ సంస్థల అప్పు 79శాతం మేర పెరిగింది. కొన్ని సార్లు ఉత్పత్తి నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయాలు కూడా ప్రజలపై భారం మోపాయి. కోర్టు ఆదేశంతో నిర్వహణ ఛార్జీలు రూ.9వేల కోట్లు చెల్లించారు. పవన విద్యుత్‌లో చేసుకున్న 21 ఒప్పందాలు రద్దు చేశారు. అసమర్థ పాలనతో విద్యుత్ రంగం 47,741 కోట్లు నష్ట పోయింది. విద్యుత్ రంగంలో ప్రజలకు, ప్రభుత్వానికి దాదాపు రూ.1,29,503 కోట్ల నష్టం జరిగింది. సాధ్యమైనంత త్వరగా విద్యుత్ రంగాన్ని గాడిలో పెడతాం. భవిష్యత్తులో ఈవీ వాహనాలు మరింత పెరుగుతాయి. ఈవీ వాహనాల డిమాండ్ మేరకు విద్యుత్ ఉత్పత్తి పెంచుకోవాలి. టారిఫ్ నియంత్రణపై దృష్టి సారిస్తాం. విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు కేంద్రం సాయం తీసుకంటాం. వ్యవసాయ పంప్‌సెట్లకు స్మార్ట్ మీటర్లపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం. థర్మల్ విద్యుత్‌ను గ్రీన్ హైడ్రోజన్‌గా మార్చేందుకు పలు సంస్థలు ముందుకొస్తున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ వస్తే మనకు అదనంగా పన్నులు వస్తాయి. రూఫ్ టాప్ సౌర శక్తి ఉత్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. తెలంగాణ నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలపై కమిటీ నిర్ణయిస్తుంది. విద్యుత్ సరఫరాలో నష్టాలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం. విద్యుత్ రంగం బలోపేతానికి సాంకేతిక సాయం తీసుకుంటాం. జగన్ అహంకార వల్ల ఒక్క పోలవరం ప్రాజెక్టులోనే 4,773 కోట్ల మేర ప్రభుత్వంపై అదనపు భారం పడింది. సెకి నుంచి కొనుగోలు చేయాల్సిన 7వేల మెగావాట్ల వల్ల ఒక్క ట్రాన్స్‌మిషన్ కోసమే రూ.3,850 కోట్ల నుంచి 4,350 కోట్ల వరకు అదనంగా చెల్లింపులు చేయాల్సి వచ్చింది. గత ప్రభుత్వం చేతగాని తనం వల్ల ఊహించని కోణాల్లో విద్యుత్ సంస్థలకు నష్టాలు వస్తున్నాయి. ఏపీ బెవరేజస్ కార్పొరేషన్ బాండ్లలో ఏపీ జెన్‌కో, ట్రాన్స్‌కోలు పెట్టుబడులు పెట్టాయంటే జగన్ ప్రభుత్వం ఎలాంటి దుష్ట ఆలోచనలు చేసిందో అర్థం అవుతోంది. అని చంద్రబాబు వివరించారు. ఏమీ తెలియని వారు అధికారంలోకి వచ్చి అహం భావంతో వ్యవహరిస్తే వ్యవస్థలన్ని నాశనం అవుతాయన్నారు. ఆజమాయిషీ లేకపోతే అధికారులు పనిచేయరు,సిబ్బంది పనిపై ఆసక్తి చూపించరన్నారు.దీనికి నేను ఎవ్వరిని తప్పుపట్టనన్నారు.ఇకనైనా విధానాల్లో మార్పు రావాలన్నారు.తమ ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక విపత్కరపరిస్థితుల్లో వచ్చిందో గమనించండి.మాకు సానుకూలరీతిలో స్పందించడం. వ్యవస్థను గాడిలో పెట్టడానికి అందరు బాధ్యతతో ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఒంగోలు ఉపాధ్యాయుడి హత్య

>> మందలించడాన్ని అవ మానంగా భావించిన విద్యార్థి ఇంటికెళ్లి కత్తితో వచ్చి క్లాస్ రూమ్‌లో కూర్చున్నాడు. రాజేశ్‌బాబు కెమిస్ట్రీ క్లాస్ చెపుతుండగా ఒక్కసారిగా కత్తితో దాడి చేసాడు. తన ఛాతీపై విచక్షణారహితంగా పొడిచాడు. ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లేలోపే ఆయన ప్రాణాలు కోల్పోయారు. రాజేశ్‌బాబుకు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా టీచర్ రాజేశ్‌బాబు అంత్యక్రియలు మంగళవారం ఆయన స్వస్థలం అన్నవరప్పాడులో అంత్యక్రియలు నిర్వహించారు.



## తెలంగాణ కేడర్ ఐపిఎస్ ఏపీకి బదలీ

**విజయవాడ,జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ అభ్యర్థన మేరకు, తెలంగాణ కేడర్ ఐపిఎస్ సుబ్బారాయుడును మూడు సంవత్సరాల డిప్యుటేషన్ పై ఏపీకి బదిలీ చేసేందుకు అనుమతినిచ్చిన కేంద్రం. సిబిన్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన సుబ్బారాయుడు ఐపిఎస్‌కు ఏపీలో కీలక పోస్టింగ్ దక్కనుందని సమాచారం.



## అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా సాంబశివ ప్రతాప్

**అమరావతి, జూలై 9, ప్రభాతవార్త ప్రతినిధి:** అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా ఇవన సాంబశివ ప్రతాప్ నియమితులయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, తిల్లపూడి గ్రామా నికి చెందిన సాంబశివ ప్రతాప్ ఉమ్మడి హైకోర్టులోనూ, విభజిత ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సీనియర్ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. బిఎస్సీ బిఎల్, డిపిఎం పూర్తిచేశారు. ఉన్నత న్యాయ స్థానంలో 40 సంవత్సరాలుగా ప్రాక్టీస్ చేస్తునాననరు. 1996-2002 మధ్య మునిసిపల్ స్టాం డింగ్ కౌన్సిల్‌గా ఆంధ్రా రీజియన్ మునిసిపాలి టీలకు సేవలు అందించారు. 2016-2019 ఉమ్మడి హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా (జి.పి)గాపనిచేశారు.



మంగళవారం మాస్కోలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

## ప్రధాని మోడీకి రష్యా అత్యున్నత పౌరపురస్కారం

>> మని మోడీ అన్నారు. పుతిన్ నాయకత్వంలో భారత రష్యాల సంబంధాలు మరింత పటిష్టం అయ్యాయని ఇరుదేశాల ప్రజలమధ్య కూడా భాగస్వామ్యం మరింత పెరుగుతుందని మోడీ అన్నారు. భారత్ రష్యా భాగస్వామ్యం ఎంతో సంక్లిష్టమైనదని, శాంతిసుస్థిరతపైనే రెండుదేశాలకు ఎంతో నమ్మకం ఉందని ఈదిశగా ఉభయులం నిర్మాణాత్మక కృషిచేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ఈదిశగానే పనిచేస్తామని ప్రధాని అన్నారు. మోడీకి ప్రధానంచేసిన 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ ది అపోసిల్ ది ఫస్ట్ కాల్డ్'ను 1698లో ఏర్పాటుచేసారు. సార్‌పీటర్‌ది గ్రేట్ ఈ అవార్డును సెయింట్‌ఆండ్రూ గౌరవర్థాం ఏర్పాటుచేసారు. సెయింట్ ఆండ్రూ మొట్ట మొదటి జీసస్ అపోసిల్,రష్యా ప్యాట్రన్ సెయింట్ అని చెపుతారు. ప్రధానిమోడీకి ఈ పౌరపురస్కారం గ్రాండ్ హాల్ ఆఫ్‌ది ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ వేదికగానే జరిగింది.

# రైల్వే లంచంకేసులో మరో పెద్ద చేప

>> రైల్వే బోర్డు అర్ధాంతరంగా సెంట్రల్ రైల్వేలోని నాగ్‌పూర్ డివిజన్‌కు బదిలీ చేయడంతో ఆయన నాగ్ పూర్ వెళ్లి పోయారు. కాగా గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ఇటీవల సిబిఐ నిర్వహించిన దాడుల్లో డిఆర్‌ఎం వినీత్ సింగ్, సీనియర్ డిఎఫ్‌ఎం కుందా ప్రదీప్ బాబు, అప్పటి సీనియర్ డిఇఎన్ కో-ఆర్డినేషన్‌గా పని చేస్తున్న అక్కిరెడ్డి సహా మరో ఇద్దరు కింది స్థాయి సిబ్బందిని సిబిఐ అధికారులను అదుపులో తీసుకుని ప్రాథమిక విచారణ అనంతరం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుచుగా న్యాయస్థానం వారందరికి 14 రోజుల రిమాండ్ విధించింది. అయితే సిబిఐ విచారణలో నాగ్ పూర్‌కు బదిలీపై వెళ్లి అత్యున్నత అధికారి పాత్ర కూడా ఉందని తేలడంతో సిబిఐ అధికారుల బృందం నాగ్ పూర్ వెళ్లి ఆయనను కూడా విచారిస్తున్నట్లు సమాచారం ఈ విచారణ అనంతరం ఏం చర్యలు ఉంటాయోనని స్థానిక అధికారులు, సిబ్బంది క్షణంక్షణం బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు.

# బ్యాంకర్లు ప్రోత్సహించాలి

>> రూ.87,000 కోట్లు లక్ష్యం. అంటే 6 శాతం అధికంగా రుణాలు ఇవ్వాలని ప్రణాళికలో స్పష్టీకరించినట్లు వివరించారు.గృహ నిర్మాణానికి రూ.11500 కోట్లు రుణాలు ఇచ్చేందుకు ప్రణాళిక. సాంప్రదాయేతర ఇంధన సెక్టార్ కు రూ.8000 కోట్లు రుణ ప్రాణాళిక సిద్ధం. ప్రధాన అంశాలపై మెరుగైన ఫలితాలు సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, బ్యాంకర్లతో సబ్ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం. .వ్యవసాయంలో సాగు ఖర్చులు తగ్గించడం, కౌలు రైతులకు సులభంగా రుణాలు అందించడం, మెరుగైన పంటల బీమాను అందుబాటులోకి తేవడం. . పి 4 విధానం ద్వారా పేదరిక నిర్మూలనకు అవసరమైన ప్రాజెక్టులు, ప్రణాళిక చేపట్టడం,డిజిటల్ లావాదేవీల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడం,స్కిల్ దవల్మెంట్ కు చర్యలు తీసుకోవడం, సంపద సృష్టించే, జిఎస్ డిపి పెంచే రంగాలకు తగు ప్రోత్సాహం ఇవ్వడంపై మంత్రులు, బ్యాకర్లు, ఆయా రంగాల నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసామన్నారు.గత ప్రభుత్వ అనుసరించిన ఆర్థిక విధానాలు. ఇతరంశాల కారణంగా రైతాంగం ఇబ్బంది పడిందని,ఇకపై ఆ పరిస్థితి ఉండకూడదన్నారు. కీలకంగా కౌలు రైతులకు అండగా నిలవాలన్నారు. గత ప్రభుత్వ అనుచిత విధానాలు కారణంగా కుదేళు అయిన రంగాల్లో ప్రధానమైనది వ్యవసాయం అన్నారు.ఎస్.ఎల్.బీ.సీ సమావేశంలో 4వ సారి ముఖ్యమంత్రి అయిన సీఎం చంద్రబాబు నాయుడుకు బ్యాంకర్లు శుభాకాంక్షలు తెలిపారు.వ్యవసాయ శాఖా మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఉద్యానం,ఆక్వారంగాలకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలన్నారు.ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిలో బ్యాంకర్లు ట్రస్టెడ్ పార్టనర్స్ కావాలన్నారు.ఈ సమావేశంలో యూనియన్ బ్యాంకు కార్య నిర్వాహక సంచాలకులు సంజయ్‌రుద్ర. ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ సీవిఎన్ భాస్కర్ పాల్గొన్న తదితరులు పాల్గొన్నారు.ఇక ఏపీలో రూ.5.4 లక్షల కోట్లతో రుణప్రణాళికను అమలు చేసేం దుకు ఎస్ఎల్‌బీసీ ఆమోదం తెలిపింది.

## వారం - వర్జ్యం

తేది : 10-07-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
చవితి ఉ.7.52
మఖ ఉ.10.14
వర్జ్యం రా.7.11-8.58,
దు.ఉ.11.54-12.46
శుభసమయం : ఉ.9.00-9.20,
సా.5.50-6.35
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృషభం :** నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. నూతన వ్యాపారాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** నూతన వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. పలుకబడి కలిగిన వ్యక్తులను కలుస్తారు.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం:** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. సోదరుల నుండి శుభవార్తలు వింటారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**తుల :** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెట్టిన అధిగమిస్తారు. సంతానం నుండి ధనవస్తు లాభాలు.

**వృశ్చికం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**ధనుస్సు:** మిత్రులతో ఏర్పడిన కలహాలు పరిష్కరించుకొంటారు. అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. విద్యా, ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**మీనం :** ముఖ్యమైన పనులలో విజయం సాధిస్తారు. బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాజమహేంద్రవరం అభివృద్ధికి దీర్ఘ ప్రణాళిక

>> బ్రిడ్జిపై సుందరీకరణ పనులను చేపట్టడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి పాదాచారులకు అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అంతరాజ్తీయ స్థాయిలో రాజమహేంద్రవరం పర్యాటకపరంగా ఒక ప్రత్యేక గురి ్తంపు తీసుకొచ్చే దిశగా ఆలోచన చేపట్టడం అందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందన్నారు. పర్యాటకపరంగా తూర్పుజిల్లా ప్రధాన రాజమహేంద్రవరం రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేసేలా, పర్యాటక పరంగా అన్ని చర్యలు తీసుకోవడం కోసం స్థానిక ప్రజా ప్రతినిధుల సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకోనున్నట్లు తెలిపారు. దక్షిణ కాశీగా పేరొందిన ఈ ప్రాంత అభివృద్ధి, గోదావరి నది పరిరక్షణ, రానున్న 2027 గోదావరి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించడంలోనూ చేపట్టవల్సిన ప్రణాళికలపై ప్రజాప్రతినిధులు అధికారులతో తొలి సమావేశం నిర్వహించామన్నారు. ఎంపి పురందేశ్వరి, ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసులు అధికారులతో కలిసి ఘాట్లను సందర్శించి పర్యవేక్షణ చెయ్యడం జరిగిందన్నారు. ఈ ప్రాంతం పర్యాటక పరంగా మంచి అవకాశం ఉన్న దృష్ట్యా, పర్యాటకానికి పెద్ద పీట వేసేలా గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధి, ఇకో టూరిజం, టెంపుల్ టూరిజం, మెడికల్ టూరిజంను కలుపుకుని సమగ్ర పర్యాటక అభివృద్ధి సామర్థ్య విధానంలో అభివృద్ధి చేసే ఆలోచన చెయ్యడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ప్రపంచ పర్యాటకులు ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమేనని, రానున్న రోజుల్లో దశల వారీ ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆ మేరకు అడుగులు వేయనున్నట్లు తెలిపారు. 2027నాటికి ఈ ప్రాంతాన్ని సుందరంగా తయారు చేయడమే లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లుల మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ రానున్న 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని సాంస్కృతిక ఆధ్యాత్మిక కేంద్రం రాజమహేంద్రవరం మరింత సుందరంగా తీర్చిదిద్దే వినాయకులపై పర్యాటక శాఖ మంత్రి ఆధ్వర్యంలో అధికారులతో కలిసి ప్రాథమికంగా చర్చించడం జరిగిందన్నారు. అందులో భాగంగా రహదారుల అభివృద్ధి, నగరానికి వచ్చే సందర్శకులకు మౌలిక సదుపాయాలపై చర్చించామన్నారు. రానున్న పుష్కరాలకు భక్తులు తాకిడి ఎక్కువ స్థాయిలో ఉండే అవకాశం ఉన్న దృష్ట్యా అందుకని చర్యలు అంశాలపై కూలంకషంగా చర్చించామన్నారు. రెవెన్యూ, పోలీస్, నగరపాలకసంస్థ, ఆర్‌అండ్‌బి, పర్యాటకశాఖ, ఇరిగేషన్ శాఖ తదితర అన్ని సమావేశాలతో సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నామన్నారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్ ఆయా శాఖలతో సమీక్ష నిర్వహించి నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఆ నివేదిక ఆధారంగా పరిరక్షణ మంత్రి సమక్షంలో సమీక్ష నిర్వహించి నిధులు విషయమై తగిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. కేవలం గోదావరి పుష్కరాలు నేపథ్యంలో కాకుండా రాజమహేంద్రవరం అత్యంత ప్రాధాన్యత కలిగిన నగరంగా 50 ప్రాంతాలను కూడా సమాంతరంగా అభివృద్ధి చేసి ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చేలాగా అడుగులు వేస్తామని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, నగరపాలక సంస్థ కమీషనర్, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ కే.దినేష్‌కుమార్, జాయింట్ డైరెక్టర్ టూరిజం అధికారి వి.స్వామినాయుడు, ఎపీసీ ఆర్ఎంసి జి.పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:09/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- ND 147812
2nd Prize Rs.1000000/- 478356
3rd Prize Rs.7000/- 97720
4th Prize Rs.3500/-
12085 12798 35817 44422 50619
70082 72330 84141 88998 97135
5th Prize Rs.200/-
0244 0514 3967 4730 4756
4808 5464 7499 8481 9621
6th Prize Rs.100/-
0053 0151 0949 0971 1401
2102 3724 6232 7327 8780
7th Prize Rs.50/-
061 199 275 347 410
554 670 750 842 943
8st Prize Rs.100000/- 147812
9st Prize Rs. 50000/- 47812
10st Prize Rs. 30000/- 7812
11st Prize Rs. 1000/- 812
12st Prize Rs. 100/- 12
13st Prize Rs. 10/- 2

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SA 889313
2nd Prize Rs.1000000/- 883593
3rd Prize Rs.7000/- 29672
4th Prize Rs.3500/-
01745 13327 42130 63146 69961
79011 80970 86932 90986 95027
5th Prize Rs.200/-
0457 1270 4451 4662 5131
6130 6377 7378 8479 9299
6th Prize Rs.100/-
0692 0869 2171 2326 3142
5276 5330 5453 6489 8809
7th Prize Rs.50/-
096 143 237 350 481
540 607 752 875 909
8st Prize Rs.100000/- 889313
9st Prize Rs. 50000/- 89313
10st Prize Rs. 30000/- 9313
11st Prize Rs. 1000/- 313
12st Prize Rs. 100/- 13
13st Prize Rs. 10/- 3

DrawDate on:09/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- KL 927893
2nd Prize Rs.1000000/- 267517
3rd Prize Rs.7000/- 95544
4th Prize Rs.3500/-
09263 10317 10427 33076 36707
53523 53894 56707 81178 93679
5th Prize Rs.200/-
2246 3479 4383 4639 5418
5698 6675 7813 8041 9027
6th Prize Rs.100/-
1361 1921 2084 4028 4983
5674 6032 6510 7012 7942
7th Prize Rs.50/-
080 175 228 370 476
528 628 763 871 954
8st Prize Rs.100000/- 927893
9st Prize Rs. 50000/- 27893
10st Prize Rs. 30000/- 7893
11st Prize Rs. 1000/- 893
12st Prize Rs. 100/- 93
13st Prize Rs. 10/- 3

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- SK 280969
2nd Prize Rs.1000000/- 127659
3rd Prize Rs.7000/- 48261
4th Prize Rs.3500/-
04902 19509 21881 37322 44348
51365 54882 79682 87282 92573
5th Prize Rs.200/-
0481 2114 3985 4533 4683
5678 6108 6499 7269 9896
6th Prize Rs.100/-
0571 1579 2959 4808 5013
6015 6071 6928 7052 9634
7th Prize Rs.50/-
035 143 263 390 486
538 658 776 835 931
8st Prize Rs.100000/- 280969
9st Prize Rs. 50000/- 80969
10st Prize Rs. 30000/- 0969
11st Prize Rs. 1000/- 969
12st Prize Rs. 100/- 69
13st Prize Rs. 10/- 9

DrawDate on:09/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- EJ 418625
2nd Prize Rs.1000000/- 519805
3rd Prize Rs.7000/- 16987
4th Prize Rs.3500/-
07399 32987 52453 55685 61851
75552 83073 99802 99824 99832
5th Prize Rs.200/-
0270 0581 0700 1138 1756
2049 3191 4777 6127 8961
6th Prize Rs.100/-
1672 2546 3691 4426 5071
5513 5646 6345 7715 8663
7th Prize Rs.50/-
021 137 234 318 469
510 678 753 826 927
8st Prize Rs.100000/- 418625
9st Prize Rs. 50000/- 18625
10st Prize Rs. 30000/- 8625
11st Prize Rs. 1000/- 625
12st Prize Rs. 100/- 25
13st Prize Rs. 10/- 5

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- KB 073166
2nd Prize Rs.1000000/- 993409
3rd Prize Rs.7000/- 80267
4th Prize Rs.3500/-
03623 12783 21284 32201 38943
52780 65428 78054 80924 81396
5th Prize Rs.200/-
0187 2488 2784 3148 4754
5024 6439 8978 9583 9974
6th Prize Rs.100/-
1872 2429 2935 2962 4332
5356 8021 8606 8921 9669
7th Prize Rs.50/-
043 105 260 380 491
558 667 751 820 925
8st Prize Rs.100000/- 073166
9st Prize Rs. 50000/- 73166
10st Prize Rs. 30000/- 3166
11st Prize Rs. 1000/- 166
12st Prize Rs. 100/- 66
13st Prize Rs. 10/- 6

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:09/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 872929
2nd Prize Rs.7000/- 65610
3rd Prize Rs.3500/-
15714 22195 38201 38259 66144
69888 73877 78538 84112 94838
4th Prize Rs.200/-
1708 2956 3751 4172 5035
5130 5195 8439 8756 9798
5th Prize Rs.100/-
0103 2212 2850 4978 5030
6638 6760 7081 8959 9636
6th Prize Rs.50/-
038 180 258 337 469
520 699 770 836 923

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 714108
2nd Prize Rs.7000/- 30932
3rd Prize Rs.3500/-
17603 18423 21104 35840 38915
40814 47706 73037 86120 94632
4th Prize Rs.200/-
1225 3680 3965 4038 4760
4824 4937 5347 6585 8522
5th Prize Rs.100/-
0112 0934 2231 2368 2777
3026 4538 6036 6342 8491
6th Prize Rs.50/-
054 131 256 311 424
506 624 745 836 913

DrawDate on:09/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 955513
2nd Prize Rs.7000/- 27255
3rd Prize Rs.3500/-
10772 11177 15609 28532 48435
60243 69376 73115 76952 97386
4th Prize Rs.200/-
0853 2571 3529 3971 4608
4963 5019 7651 7759 9518
5th Prize Rs.100/-
0355 0361 1609 4341 5131
5156 6064 6578 7790 8860
6th Prize Rs.50/-
068 139 220 373 485
549 606 738 891 975

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 772604
2nd Prize Rs.7000/- 78910
3rd Prize Rs.3500/-
06388 10405 12115 12941 16292
20021 30867 47526 56251 97868
4th Prize Rs.200/-
0920 3685 3934 4474 4723
6089 6102 8263 9030 9701
5th Prize Rs.100/-
1254 1547 2245 3489 6151
6315 8314 8340 8490 9548
6th Prize Rs.50/-
010 141 271 371 497
556 678 769 869 992

DrawDate on:09/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 347925
2nd Prize Rs.7000/- 82247
3rd Prize Rs.3500/-
14736 25154 36313 47168 58709
69265 69776 71689 82658 93340
4th Prize Rs.200/-
0399 1056 2831 3584 4047
4252 8089 9104 9147 9188
5th Prize Rs.100/-
1313 2932 2946 3892 4140
4809 5596 6862 6932 7984
6th Prize Rs.50/-
044 136 241 332 482
518 674 752 863 916

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 135934
2nd Prize Rs.7000/- 79676
3rd Prize Rs.3500/-
13421 24464 35676 46332 57398
68800 79194 81968 92428 92997
4th Prize Rs.200/-
2817 2851 3609 6168 7250
7266 7274 7613 8709 9212
5th Prize Rs.100/-
0643 1177 1453 4726 5099
6570 6606 7313 7785 9711
6th Prize Rs.50/-
074 159 270 354 470
547 608 708 873 929

# సిబిఐ దాడులు.. విజిలెన్స్ తనిఖీల పర్వంలో కళంకిత రైల్వే వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ల బదలీలు..

- పెండింగ్ కేసులు సహా అప్పగించాలని ఆదేశం

**గుంతకల్లు రైల్వే, జూన్ 09 ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో వివిధ సెక్షన్లలో పని చేస్తున్న కొందరు కళంకిత వెల్ఫేర్ఇన్స్‌పెక్టర్లను ఆఘమేఘాల మీద బదిలీలు చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా అవినీతి, అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లతోపాటు మరికొందరు వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లను కూడా అధికారులు బదిలీలు చేశారు. వారి ఆధీనంలో ఉన్న పరిష్కారం అయిన, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను, ఫైళ్లను సైతం, రిలీవర్‌లకు అప్పగించాలని ఆదేశించారు. బదిలీలైన వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లు.. సీనియర్ డిపిఒ కార్యాలయంలోని కాన్ఫిడెన్షియల్ సెక్షన్‌లో ఎస్‌డబ్ల్యూఐగా పని చేస్తున్న ఆర్.బాలరాజు చౌదరి ఆర్‌టిఐ సెక్షన్‌కు బదిలీ చేశారు. అక్కడ పని చేస్తున్న సురేష్‌ను మట్మారీహాగరి సెక్షన్‌కు బదిలీ చేయగా, అక్కడ పని చేస్తున్న మోహనరంగ కాన్ఫిడెన్షియల్ సెక్షన్‌కు బదిలీ చేశారు. అలాగే డోన్ సెక్షన్ చీఫ్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తున్న ఆర్.రాజేష్ ప్రసాద్‌ను తాడిపత్రి సెక్షన్‌కి బదిలీ చేయగా, అక్కడ పని చేస్తున్న సుదర్శన్‌ను డోన్ సెక్షన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా మరో ముగ్గురు అంకితం వెల్ఫేర్ ఇన్స్‌పెక్టర్లను కూడా బదిలీలు చేసే అవకాశం ఉన్నప్పటికీ పాలనాపరమైన కారణాల వల్ల వీరి బదిలీలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అయితే ప్రస్తుతం రైల్వే డివిజన్‌లో కొనసాగుతున్న సిబిఐ దాడులు, విజిలెన్స్ తనిఖీల పర్వం నేపథ్యంలో వీరిని కూడా బదిలీలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# మా ప్రభుత్వంలో దాడులు చేసే సంస్కృతి లేదు

- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి



**కడప, జూలై 09, ప్రభాతవార్త బ్యూరో:** ప్రభుత్వం అంటే ప్రజలకు సేవ చేసి వారి మన్ననలు పొందే విధంగా ఉండాలే కాని గత ప్రభుత్వం లాగా దాడులు చేసే విష సంస్కృతి టిడిపి ప్రభుత్వంలో ఎప్పుడు లేదని రాష్ట్ర రవాణా, ఆర్‌టీసీ,యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సభా భవనంలో సర్వసభ్య సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే 5 ఏళ్లలో ప్రజల్లో మంచి ప్రభుత్వం అనిపించుకునేల మా ప్రభుత్వ పరిపాలన ఉంటుందన్నారు. ఉమ్మడి జిల్లాల్లో యంగ్ అండ్ డైనమిక్ కలెక్టర్లను నియమించడం జరిగిందన్నారు. జిల్లాల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఒకటవ తేదిన 65 లక్షల పెన్షన్లను ఇచ్చిన ఘనత టిడిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వైసీపీ నిరుద్యోగుల పొట్టకొట్టిందని గుర్తుచేశారు.

టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటిగా డిఎస్సీ విడుదల నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పూర్తిగా విస్మరించిందని మా ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పూర్తి చేసి మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆద్వర్యంలో జాతికి అంకితం చేస్తాడన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని అఖండ మెజార్టీతో గెలిపించినందుకు వారికి ఎంత చేసిన తక్కువేనన్నారు.

స్థానిక సంస్థల బలోపేతానికి రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తామన్నారు.

# నూతన ఒరవడి సృష్టిస్తున్న నారా లోకేష్ 'ప్రజాదర్బార్'



**మంగళగిరి,జూలై 9,ప్రభాతవార్త :** ఉండవల్లిలోని నివాసంలో విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" నూతన ఒరవడితో ముందుకు సాగుతోంది. మస్యలు విన్న వించేందుకు వచ్చిన ప్రజలను నమస్కారం తాతయ్య,నమస్కారం అమ్మ, నమస్కారం చెల్లి అంటూ ఆత్మీయంగా పలకరిస్తున్న యువనేత..వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నారు.గత ప్రభుత్వంలో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చినవారిని బారికేడ్లతో నిలువరించి అనేక ఇబ్బందులకు గురిచేశారు. నేడు ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరిని నేరుగా కలిసి విజ్ఞప్తులు స్వీకరించడంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బంది ఆదేశాలు జారీచేశారు.14వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరి నియోజకవర్గంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

**-- ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలి**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న కొంతమంది ఆయాలు,పారిశుద్ధ్య కార్మికులను గత ప్రభుత్వం అర్ధాంతరంగా తొలగించిందని,ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని విజయవాడకు చెందిన ఏపిజీసీఏఎస్ యూనియన్ ప్రతి నిధులు నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో 9ఏళ్ళుగా విధులు నిర్వహిస్తున్నామని పాఠశాలల విలీనం వల్ల పని ఒత్తిడి పెరిగిందని తమ సమస్యలను మంత్రిదృష్టికి తీసుకొచ్చారు.కనీసం వేతనం అమలుచేయడంతో పాటు అకారణంగా విధుల నుంచి తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఆయాలు, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను విన్న మంత్రి లోకేష్..పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.

**- తాగునీటి సమస్యను పరిష్కరించాలి**

పక్షవాతంతో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం మెల్లంపూడికి చెందిన సీహెచ్ వెంకటేశ్వర్లు లోకేష్‌ను కలిసి విజ్ఞప్తిచేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన సతీమణి వైద్యఖర్చులకు ఆర్థిక సాయం చేయాలని మంగళగిరి హుడా కాలనీకి చెందిన షేక్ మౌలాలి కోరారు.దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తాడేపల్లి కృష్ణా సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల జీతం బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కేసి వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.తమ ప్రాంతంలో తాగునీటి సరఫరాతో పాటు వీధిలైట్లు ఏర్పాటుచేయాలని ఆత్మకూరులోని సీతారామా అపార్ట్‌మెంట్ వాసులు విజ్ఞప్తి చేశారు.ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన అక్రమాలపై న్యాయ విచారణ జరిపించి,తక్షణమే వైస్ చాన్సలర్ ను నియమించాలని విశాఖకు చెందిన ఏపి బిసి సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.తిరుపతి జిల్లా నాగలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా పనిచేస్తున్న తనను గత ప్రభుత్వం అకారణంగా తొలగించిందని,తిరిగి ఉద్యోగం కల్పించాలని ఎన్.మహేశ్వరీ కోరారు.

శ్రీశైలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో అధ్యాపకుడిగా పనిచేస్తున్న తనకు మినిమమ్ టైమ్ స్కేల్ వర్తింపచేయాలని డిసి ఉనూ ్నరు సాహేబ్ కోరారు.గుంతకల్లు నియో జకవర్ ్గం కసాపురం గ్రామంలో నిరుప యోగంగా ఉన్న వాటర్ ట్యాంక్‌కు మరమ్మత్తులు చేయించి 8గ్రామాల ప్రజలకు తాగునీటి వసతి కలి ్పంచాలని వై.జీవన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.మూడేళ్ళ సర్వీస్ పూర్తిచేసుకున్న దివ్యాంగ ఉద్యోగులకు సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు కల్పించాలని విజయవాడకు చెందిన ఏపిఐఎస్ డబ్ల్యూఎస్ దివ్యాంగ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తిచేశారు. ఆర్ఎంపి,పిఎంపిలకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఇప్పటికే శిక్షణ పూర్తిచేసుకున్న వారికి పరీక్ష నిర్వహించాలని,అర్హత పత్రాలు మంజూరు చేయాలని లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు.

# దక్షిణ మధ్య రైల్వే కొత్త సిపిఆర్‌ఒగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్



**గుంతకల్లు రైల్వే, జులై 09 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే నూతన ముఖ్య పౌరసంబంధాల అధికారిగా ఎ.శ్రీధర్ బాధ్యతలు స్వీకరించారు. రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలోని రైల్ నివాసంలో మంగళశారం జరిగిన కార్యక్రమంలో ఆయన సిపిఆర్‌ఓగా బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన శ్రీధర్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2011లో జాతీయ స్థాయిలో నిర్వహించిన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన భారతీయ రైల్వేలోని ఇండియన్‌రైల్వే ట్రాఫిక్ సర్వీసెస్ (ఐఆర్‌టిఎస్)క్యాడర్‌ను ఎంపిక చేసుకొన్నారు. బరోడాలోని రైల్వే స్టాఫ్ కాలేజ్ (నేషనల్ అకాడమీ ఆఫ్ ఇండియన్ రైల్వేస్)లో శిక్షణ అనంతరం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని భద్రాచలం, రావగుండంలలో ఏరియా అధికారిగా, హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లలో సీనియర్ స్కేల్ హోదాలో డిసిఎంగా, సికింద్రాబాద్ డివిజన్‌లో డిఓఎంగా పని చేస్తూ, అనంతరం జెఏ గ్రేడ్ పదోన్నతిపై నాందేడ్ సీనియర్ డిఓఎంగా, జోనల్ ప్రధాన కేంద్రంలో ప్లానింగ్, ఫోయిస్ విభాగం డిప్యూటీ సిఓఎంగా, డిప్యూటీ జనరల్ మేనేజర్ (జనరల్)గా పనిచేస్తూ ప్రస్తుతం సిపిఓగా నియమితులయ్యారు. కాగా ఇక్కడ పని చేస్తున్న రాకేష్‌ను ఎస్‌డిజిఎం కార్యాలయంలో ట్రాఫిక్ విభాగం డిప్యూటీ చీఫ్ విజలెన్స్ అధికారిగా బదిలీ చేశారు. ప్రస్తుతం డిప్యూటీ సివిఓ (టి)గా పని చేస్తున్న అనితా బరిక్‌ను హైదరాబాద్‌లోని కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో సీనియర్ జనరల్ మేనేజర్‌గా డిప్యూటేషన్‌పై బదిలీ చేయగా, కోట్ల ఉదయ్ నాద్‌ను జనరల్ అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో డిజిఎం (జి)గా సర్దుబాటు చేశారు.

# కిడ్నీ రాకెట్‌పై హోంమంత్రి అనిత తీవ్ర అసహనం, ఇటువంటి అమానవీయ చర్యలు సహించం

-ఆసుపత్రిపై చర్యలకు ఆదేశాలు

**విజయవాడ.జూలై 9,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో కిడ్నీ రాకెట్ వ్యవహారంపై హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు కలెక్టర్, ఎస్పీ, విజయవాడ సీపీతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. డబ్బులు ఆశ చూపి కిడ్నీ కొట్టేసిన ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలపై పోలీసులు నిఘా పెట్టాలని చెప్పారు. బాధితుడి ఫిర్యాదుపై హోంమంత్రి ఆదేశాలతో పోలీసులు విచారణ చేపట్టారు. విజయవాడ కేంద్రంగా ఇటీవల కిడ్నీ రాకెట్ ముఠా మోసాలు వెలుగులోకి వచ్చాయి. ఆర్థిక ఇబ్బందులతో కిడ్నీ విక్రయానికి అంగీకరిస్తే..కిడ్నీ తీసుకున్న తర్వాత డబ్బులు ఇవ్వకుండా తనను మోసం చేశారని గుంటూరు జిల్లా కొండా వెంకటప్పయ్యకాలనీకి చెందిన బాధితుడు మధుబాబు వాపోయారు. ఆయన గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇటువంటి చర్యలు సహించమన్నారు.

# కలెక్టర్ చొరవతో మూడు సంవత్సరాల తర్వాత కన్నతల్లిని చేరిన బాలుడు

డిసిపియు, పోలీస్, ఐసిడిఎస్, సిడబ్ల్యూసి సిబ్బందిని అభినందించిన కలెక్టర్ వెట్రిసెల్వి



**ప్రభాతవార్త: ఏలూరు జిల్లా:** మూడు సంవత్సరాల క్రితం ఇంటి నుండి తప్పిపోయి హౌరాలో హాస్టల్ ఉన్న బాలుడిని గుర్తించి ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి కృషితో బాలుడి తల్లికి అప్పగించిన సంఘటన వెలుగుచూసింది. ఇన్నేళ్ళకు కన్న కొడుకు తిరిగి తన చింతకు రావడంతో ఆ తల్లి కళ్ళల్లో కోటికాంతులు కనపడ్డాయి. పశ్చిమ బెంగాల్ హౌరాకి చెందిన డిసిపియు,పోలీస్,ఐసిడిఎస్, సిడబ్ల్యూసి సిబ్బంది కృషితో మూడు సంవత్సరాల తర్వాత ఓ బాలుడు తన కన్న తల్లి వద్దకు తిరిగి చేరిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది.ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలానికి చెందిన 12 సంవత్సరాల బాలుడు అలిగి 2021లో ఇంట్లోంచి వెళ్ళిపోయాడు అయితే కొడుకు ఇంటి నుంచి వెళ్ళిపోయిన తల్లి ఎవరికి ఎలాంటి ఫిర్యాదు చేయలేదు. ఎవరైనా అడిగిన బంధువుల ఇంటికి వెళ్ళాడు అని చెప్పేది.అయితే ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలంలోని ఇంటి నుండి వెళ్లిపోయిన ఆ బాలుడు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హౌరా రైల్వే స్టేషన్లో ప్రత్యక్షం అయ్యాడు. ఒంటరిగా, అనుమానితుడుగా ఉన్న బాలుడిని గమనించిన రైల్వేశాఖ పోలీస్ సిబ్బంది బాలుడుని చేరదీసి హౌరాలోని స్థానిక "ఐటిఐఎన్‌డిఎ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ" అనే చైల్డ్ కేర్ సంస్థలో బాలుడిని జాయిన్ చేశారు. అనంతరం ఇటీవల హౌరాలోని డిసిపియు, సిడబ్ల్యూసి అధికారులు "ఘర్ పోర్టల్"లో వివరాలు నమోదు చేస్తూ ఉండగా అతడు ఇచ్చిన అస్పష్టమైన సమాచారంతో బాలుడిది ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలోని ఏలూరు జిల్లా అని ప్రాథమికంగా గుర్తించిన హౌరా అధికారుల బృందం ఏలూరు జిల్లా బాలల సంరక్షణ అధికారి సూర్య చక్రవేణిని ఫోన్లో సంప్రదించి బాలుడు వివరాలు తెలుసుకునేలా వీడియో కాల్ ఏర్పాటు చేశారు.బాలుడుతో మాట్లాడిన ఏలూరు జిల్లా డిసిపిఓ అతని తల్లిదండ్రుల పేర్లు, ఊరు వంటి వివరాలు ఏమన్నా కొన్ని గుర్తుచేసుకోమని కోరగా తాను కె.ఆర్.పురం పరిధిలోని కోయ గిరిజన వర్గానికి చెందిన వాడినని బాలుడు తెలిపారు. దీనితో ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశాలతో జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.పద్మావతి పర్యవేక్షణలో జిల్లా డిసిపిఓ సూర్య చక్రవేణి ఆధ్వర్యంలో బాలుడి ఫోటోతో ఏలూరు జిల్లాలోని ఐసీడీఎస్, సిడిపిఓల సిబ్బంది సమన్వయంతో పాటు గిరిజన హాస్టళ్ల సహా పలు గ్రామాల్లో విచారణ చేపట్టారు చివరకు బుట్టాయిగూడెంలో బాలుడి తల్లిని గుర్తించారు. అనంతరం బుట్టాయిగూడెం చేరుకున్న సిబ్బంది బాలుడి తల్లికొడుకులతో గ్రూప్ వీడియో కాల్ ఏర్పాటు చేసారు దీనితో బాలుడు తల్లిని గుర్తించడంతో ఆ బాలుడిని ఏలూరు జిల్లా పంపేందుకు అవసరమైన పత్రాలు సమర్పించాలని హౌరా పోలీసు అధికారులను కోరగా సంబంధిత వివరాలను పంపారు.దాంతో బాలుడిని ఏలూరు జిల్లాకు పంపించేలా అనుమతి ఇస్తూ హౌరా బాలల సంరక్షణ సమితి వారు ఉత్తర్వులు జారీ చేసారు. ఈ నేపథ్యంలో జూలై,8వ తేదీ సోమవారం ఉదయం సంబంధిత అధికారుల పర్యవేక్షణలో బాలుడిని రైలు ప్రయాణం ద్వారా సిబ్బంది ఏలూరుకు తీసుకువచ్చి శనివారపుపేటలోని జిల్లా బాలల సంరక్షణ సమితి ముందు హాజరు పరిచారు.అనంతరం ఉదయం కలెక్టర్ సమక్షంలో బాలుడిని తల్లికిఅప్పగించారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

- ఉదయం 11గంటలకు సర్వదర్శనానికి అనుమతి



**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంద ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు. ఉదయం 11గంటలకు సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈసందర్భంగా ఆలయంలో జరగాల్సిన అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది.

## సామాన్యభక్తులకు మరింత సంతోషకర దర్శనం అమలుచేయాలి

- ఆలయంలోపల క్యూలైన్ల తీరుపై ఇఒ శ్యామలరావు ఆరా



**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులు స్వామిని సంతోషంగా చూశామని అభిప్రాయంతో వెనుదిరగాలని, అందుకు అవసరమైన ప్రణాళికలు అమలుచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. భక్తులకు ఏఏ దర్శనాలకు ఎంత సమయం పడుతోంది, రోజువారీగా ఎంతమందిదర్శనం చేసు కుంటున్నారు. సర్వదర్శనం, టైమ్‌స్లాట్, దివ్యదర్శనం, శ్రీవాణి ట్రస్ట్ భక్తుల సంఖ్యను ఇఒఅధికారుల నుండి తెలుసుకున్నారు. శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు ఎన్ని టిక్కె ట్లుకేటాయిస్తున్నారు, రోజువారీగా ఎంతమంది భక్తులు దర్శనం చేసుకుం టున్నారని ప్రత్యే కంగా సమాచారం సేకరించారు. ఆలయంలో త్వరగా భక్తులకు దర్శనం చేయించేలా, సంతోషకరంగా భక్తులకు స్వామివారిని చూసేలా చూడాలని ఆదేశాలిచ్చారు. సరాసరి రోజువారీగా 70వేలమంది వరకు భక్తులకు దర్శనం చేయిస్తున్నట్లు సమాచారం తెలిపారు. ఈసంఖ్యను మరింతగా పెంచి సామాన్యభక్తులకు సత్వర దర్శనం చేయించేలా ప్రణాళికలు అమలు చేయా లన్నారు. అనంతరం తిరుమల పరిశుభ్రతపై ఇఒ శ్యామలరావు జెఇఒ గౌతమితో వర్చువల్‌గా వివరాలు రాబట్టారు. ఈ సమావేశంలో జెఇఓ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విజిఒ నందకిశోర్, ఆలయ ఏవిఎస్ఓ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతో రాష్ట్రానికి మంచిరోజులు :జనసేన ఎమ్మెల్యేలు



**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం మరింత అభివృద్ధిదిశగా అడుగులు వేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రానికి మంచిరోజులు వచ్చాయని జనసేన ఎమ్మెల్యేలు వంశీ కృష్ణశ్రీనివాస్, వెంకటేశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుందన్నారు.

మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న వాళ్ళు ఉదయం విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో హీరాలాల్ సమారియా



**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ హీరాలాల్ సమారియా దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తిరుపతి పాస్‌మనోవికాస్ కేంద్రంలో ప్రబలిన డయేరియా

- ఇద్దరు మానసిక దివ్యాంగులు మృతి



**తిరుపతిహెల్త్,జులై 9ప్రభాతవార్త:** తిరుపతి పద్మావతిపురంలోని పాస్ స్వచ్ఛందసంస్థ పాస్ మనోవికాస్ మానసిక దివ్యాంగుల ప్రత్యేక ఆశ్రమపాఠశాలలో డయేరియా(అతిసారవ్యాధి) ప్రబలి ఇద్దరు మానసిక వికలాంగ యువకులు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం సాయంత్రం ఉన్నఫళంగా కేంద్రంలోని 16మంది డయేరియా వ్యాధి బారిన పడ్డారు. వీరిని హుటాహుటిన కేంద్రం నిర్వాహకులు సిబ్బంది చికిత్స నిమిత్తం రుయా ఆస్పత్రికి తరలించారు. రుయా డయేరియా వార్డులో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం ఇద్దరు మానసిక దివ్యాంగ అనాథ యువకులు గణపతి(30), శేషాచలం(15) మృతి చెందారు. దీంతో అక్కడ మరింత ఉద్రిక్తత ,ఆందోళనకర పరిస్థితులు మారాయి. డయేరియా బారిన మానసిక వికాస్ కేంద్రం ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలోని దివ్యాంగులు డయేరియా బారిన పడి చికిత్సపొందుతున్న సమాచారం అందుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి ఆర్డీఒ నిశాంత్‌రెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రీహరి, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు,ఆశ్రమ పాఠశాల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణమూర్తి రుయాకు చేరుకున్నారు. డయేరియా బారిన పడి మృతి చెందిన ఇద్దరు మానసిక దివ్యాంగుల మృతదేహాలను పరిశీలించారు. అనంతరం వార్డులో చికిత్స పొందుతున్న మరో 14మంది దివ్యాంగులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని రుయా సూపరింటెండెంట్ రవిప్రభును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కాగా ఆశ్రమపాఠశాలలో బోజనం కలుషితమై ఉంటుందని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఆదివారం ఉదయం నుండి కొంతమంది దివ్యాంగులు వాంతులు,విరేచనాలతో బాధపడటంతో వారికి పాఠశాల వైద్యులు వైద్యచికిత్సలు చేశారు. అయినా కోలుకోలేకపోవడంతో సోమవారం మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత 16మంది మానసిక దివ్యాంగులు డయేరియా బారిన పడటం విచారకరం. కాగా తీవ్ర అనారోగ్యపరిస్థితులు ఉన్న మరో ఇద్దరిని మెరుగైన వైద్యంకోసం స్విమ్స్‌కు తరలించారు. జిల్లా యంత్రాంగం ఆశ్రమపాఠశాలను సందర్శించి అక్కడ డయేరియా ప్రబలకుండా పారిశుధ్యం చర్యలు, బ్లీచింగ్ చల్లడం చేశారు. ఆశ్రమంలో ఉన్న మిగిలిన మానసిక దివ్యాంగులు డయేరియా వ్యాధిన బారిన పడకుండా ప్రత్యేక మెడికల్‌క్యాంపు ఏర్పాటుచేసి వైద్యచికిత్సలందిస్తున్నారు. 72మంది అనాథ దివ్యాంగులు ఆశ్రయ పాఠశాలలో ఆశ్రయం పొందుతున్నారు. మంగళవారం సాయంత్రానికి పరిస్థితి అదుపులోకి వచ్చిందని వైద్యులు తెలిపారు.


సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్
భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ
J.L.N.B.C.E.H అనుసంధాన్ భవన్
నం.61-65, ఇనిస్టిట్యూషనల్ ఏరియా, "D" బ్లాక్ ఎదుట, జనక్‌పురి, న్యూఢిల్లీ-110058.
ఇ-మెయిల్: dg-ccras@nic.in, వెబ్‌సైట్ : www.ccras.nic.in
టెలి: 011-28525852

ప్రకటన - 2024
పంచకర్మ టెక్నీషియన్ కోర్స్

ది సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్ (CCRAS), ఆయుష్ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం 12వ ఉత్తీర్ణత విద్యార్థులకు CCRAS, ఆయుష్ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం న్యూఢిల్లీచే నిర్వహించబడుతున్న ఒక సంవత్సరం పూర్తికాలం మరియు స్వయం ఆర్థిక సంబంధితమైన పంచకర్మ టెక్నీషియన్ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతున్నారు. హెల్త్‌కేర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ (HSSC) అనుబంధంగా 4 శిక్షణా కేంద్రాల వద్ద నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (NSDC) అనగా (1) CARI, న్యూఢిల్లీ (10 సీట్లు), 2) NARIP, చెరుతురుతీ (30 సీట్లు), 3) RARI, జమ్ము (15 సీట్లు) మరియు (4) CARI, గౌహతి (10 సీట్లు).
ప్రకటన వివరాలకు, దరఖాస్తు ఫారం, కోర్సు, దరఖాస్తు పెట్టుకొనే విధానం, కోర్సు ఫీజు, వయో పరిమితి, రిజర్వేషన్, దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ వగైరాలకు కౌన్సిల్ యొక్క వెబ్‌సైట్ www.ccras.nic.in దయచేసి దర్శించండి.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (Estt).
CBC 17216/11/0006/2425

10-7Pg6exHMNWJQE- ff.qxd:10-7Pg6exHMNWJQE- ff.qxd 1/1/02 6:45 AM Page 1



# ఆరేళ్ల క్రితం లక్షలు కట్టించుకున్నారు: టోకెన్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు!



**శ్రీకాళహస్తి,జూలై 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో 2015-16 సంవత్సరానికి గాను పేద మధ్యతరగతి ప్రజలకు గూడు సదుపాయం కల్పించుటకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఓ విన్నూత్న పథకాన్ని రూపొందించింది. టిడ్కో గృహాలని నామకరణం చేసారు. లబ్దిదారుల భాగస్వామ్యం అన్నారు. మొదట లక్షలు కట్టించుకున్నారు. కొంత సొమ్ము బ్యాంకు రుణం అన్నారు. నిర్మాణం చేపట్టారు. బ్యాంకుల వారితో లబ్దిదారులచే సంతకాలు చేయించారు. 2018 డిసెంబర్‌లో హంగామాగా సమావేశం నిర్వహించి కడుతున్న ఇళ్ళలో లబ్దిదారులకు లాటరీ పద్దతిలో కేటాయించి చేతికి టోకెన్లు ఇచ్చారు. చేతులు దులుపుకున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం ఓడిపోయింది. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఐదేళ్ళ పాటు ఇళ్ళకు రంగులు మార్చింది కానీ లబ్దిదారులకు అందించలేదు. బ్యాంకులేమో నేడు వసూళ్ల పర్వం మొదలెట్టింది. మరి ఇళ్ళు ఎప్పుడు ఇస్తారో? శ్రీకాళహస్తిలోని రాజీవ్ నగర్ సమీపంలో లబ్దిదారుల భాగస్వామ్యంతో ఇళ్ల నిర్మాణాన్ని 2015-16లో ప్రభుత్వం చేపట్టింది. ఈ ఇళ్లను ఆపార్టుమెంట్‌లుగా నిర్మించి అందులో అవకాశం కల్పిస్తారు. ఉచితంగా అందిస్తే లబ్దిదారులు అనుభవించటం లేదని అమ్ముకుంటున్నారని వారి భాగస్వామ్యం ఉండాలని బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించారు. లబ్దిదారులు రూ. 50వేలు, రూ., లక్ష చెల్లించారు. డబుల్ బెడ్ రూం, సింగిల్ బెడ్ రూంలుగా నిర్మాణం చేపట్టారు. ఈ నేపధ్యంలో సుమారు 6వేల మందిని ఎంపిక చేసారు. వారిలో సుమారు 4500 మంది ఇళ్ళకు తాము ముందుగా చెల్లించాల్సిన పాతిక వేలు, 50వేలు, రూ. లక్ష చెల్లించారు. ఇళ్ల నిర్మాణం అదిగో ఇదిగో అంటూ ఊరించి ఊరించి చివరకు 2018 చివరిలో ఓ పెద్ద సమావేశం నిర్వహించి

## హౌసింగ్ శాఖకు రుణ పత్రాలిచ్చి ఖాతాల్లో పట్టుకుంటున్నారు! టిడ్కో లబ్దిదారుల గోడు: పట్టించుకోని అధికారులు

లబ్దిదారులకు ఆపార్టుమెంట్లు కేటాయించారు. వారికి టోకెన్ నెంబర్లు ఇచ్చారు. అయితే నిర్మాణంలో చివరి దశలో ఎన్నికలు జరగటం ప్రభుత్వం ఓడిపోవటం కొత్త ప్రభుత్వం రివర్స్ టెండర్ల పేరుతో నిర్మాణాలను మూల పడేసింది. ఆరేళ్ళు గడు స్తున్నా అతీగతి లేదు. టిడ్కో ఇళ్ళకు తమ పార్టీ రంగులు వేసుకున్నారు. కానీ లబ్దిదారులకు ఆపార్టుమెంట్లు అప్పగించలేదు. శ్రీకాళహస్తిలో నిర్మించిన టిడ్కో ఇళ్ల పరిస్థితి గమనిస్తే ఆరేళ్ళ క్రితం సొంత గూడు ఆశతో లబ్దిదారులు అప్పులు చేసి కొందరు తమ వద్ద కాస్తోకూస్తో ఉన్న నగలను తాకట్టు పెట్టి మరి కొందరు టిడ్కో ఇళ్ళకు రూ. 50వేలు, రూ. లక్ష డిపాజిట్ చేసారు. దానికి తోడు బ్యాంకుల వద్ద రుణపత్రాలపై సంతకాలు చేయించారు. కానీ ఇల్లు ఇవ్వలేదు. ఆరేళ్లు గడిచింది. ఇస్తారో లేదో? తెలియదు? ఎప్పుడు ఇస్తారో అంతుపట్టడం లేదు. అయితే బ్యాంకర్లు మాత్రం తమ అకౌంట్లలో సొమ్ములను రికవరీ పేర సర్దుబాటు చేసుకుంటున్నారు. బ్యాంకులో ఖాతాదారులు తమ అకౌంట్లో డబ్బులు ఎందుకు సర్దుబాటు చేసుకుంటున్నారని ప్రశ్నిస్తే ఇంటి ఇఎంఐ రికవరీ అంటూ వర్రి చేస్తున్నారు. దాంతో లబ్దిదారులు షాక్‌కు గురౌతున్నారు. ఒక్కొక్క లబ్దిదారుని పేరిట బ్యాంకులు రూ. 1,60,000లు రుణం ఇచ్చినట్లు రికార్డులున్నాయి. ఈ మొత్తాన్ని ప్రస్తుతం రికవరి చేస్తూన్నారు. మూడేళ్ల క్రితం ప్రభుత్వం బ్యాంకుల నుంచి అగ్రిమెంట్ చేసిన లబ్దిదారుల పేరిట రుణం తీసుకున్నట్లు సమాచారం. దాంతో బ్యాంకులు తమ మనుగడ కోసం లబ్దిదారుల ఖాతాల నుంచి సర్దుబాటు చేసుకుంటున్నారు. ఖాతాలు లేని వారికి బ్యాంకులు నోటీసులు జారి చేస్తున్నారు. ఇదేమి చోద్యమని లబ్దిదారులు ప్రశ్నిస్తే తమకు అందంతా తెలియదు మీరు పేర రుణం ఉంది. మీరు చేసిన అగ్రిమెంట్ ఉందంటూ బెదిరిస్తున్నట్లు చెబుతున్నారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు: శ్రీకాళహస్తిలో టిడ్కో లబ్దిదారులు బ్యాంకుల బెదిరింపులు, సొమ్ములు సర్దుబాటుకు సంబంధించి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. ఈ సమస్య తమ పరిధిలో లేదంటూ చేతులు దులుపుకుంటున్నారు. ఇందుకు ఓ లబ్దిదారుని బాధను గమనిస్తాం.

# దుర్గమ్మ సేవలో తెలంగాణ డిప్యూటి సిఎం, ఐటి మంత్రి



దుర్గమ్మ చిత్రపటాలు స్వీకరిస్తున్న తెలంగాణ డిప్యూటి సిఎం మల్లుభట్టివిక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**ఇంద్రకీలాద్రి, జూలై 9, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు మంగళవారం ఆలయంలో ప్రసాదం తయారీ విభాగానికి చెందిన సిబ్బంది, అధికారులు ఆషాడం సారెను అందించారు. వారు ఇఒ కెఎస్ రామారావును ఆహ్వానించగా ఆయన ప్రసాదం తయారీ విభాగంలోని శ్రీ అమ్మవారిని పూజించిన అనంతరం జమ్మిదొడ్డి వద్ద వున్న దేవతలకు పూజలు నిర్వహించారు. అనంతరం వారు ఊరేగింపుగా దుర్గమ్మ ఆలయానికి చేరుకోగా ఆలయాధికారులు , పండితులు వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం కల్పించారు. అనంతరం 6వ అంతస్తులో వున్న శ్రీ అమ్మవారికి పవిత్ర సారెను అందించగా అక్కడ అర్చకస్వాములు శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసాదవిభాగం వారికి వేదాశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో ఏఇఒలు లీలాకుమార్, పి చంద్రశేఖర్, శానిటేషన్, ప్రసాదవిభాగ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు. అలాగే విజయవాడ నుండి అపరాజిత సేవ భజన మండలి బృందం 200 మంది, విజయవాడ నుండి కె రామరావు 100 మంది బృందం, వివిధ ప్రాంతాలకు చెందిన పలు బృందాలు పాల్గొన్నారు. మొత్తం 786మంది పైగా బృందసభు ్యలు మంగళవారం దుర్గమ్మకు సారెను సమర్పించారు. వారికి ఆలయ అధి కారు లు స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి న అనం తరం మహా మం డపం లోని 6 వ అంత స్తులోని దుర్గమ్మవారికి సారెను సమ ర్పించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. బృందాల వా రికి వేదా శీర్వ చనం పలి కారు. దుర్గమ్మ ను మంగళవారం తెలంగాణ డి ప్యూ టి సి ఎం మల్లు భట్టివిక్రమార్క , ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు లు దర్శిం చుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఏపి ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణ, ఇఒ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేద పండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మను శ్రీశైలం పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీడా చిన్న సిద్ధరామ పండితారాధ్య శివచార్య మహాస్వామీజి మంగళవారం దరి ్శంచుకున్నారు. ఆయనకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లుచేశారు. అనంతరం వేదపండితు, అర్చకులు స్వామీజికి వేదస్వస్తి పలికారు. ఇఒ స్వామిజికి శ్రీ అమ్మవారి ప్రసాదం అందజేశారు. స్వామీజి అనుగ్రహభాషణం చేశారు. అనంతరం స్వామీజి శ్రీ మల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు మంగళవారం సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ ఆలయంలో ఏర్పాటు చేసిన సెక్యూరిటి అంశాలపై ఇంజ నీరింగ్, పోలీస్, ఇంటలిజెన్స్, అగ్నిమాపక అధికారులతో ఈ ఆడిట్ జరిగింది. ఆలయంలోని పలు సెక్యూరిటీ విభాగాలు, సిసిటివి కెమేరాలు, ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, క్యూలైన్లు, ఎగ్జిట్ పాయింట్లు, స్పందించే విధానం అంశాలపై చర్చించారు.

## టిడిపి కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన సజ్జల

**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆశ్రయించారు. గత ప్రభుత్వం హయంలో రెండున్నర ఏళ్ళకు పూర్వం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దాడి జరిగింది. ఈ కేసులో సజ్జల నిందితునిగా ఉన్నారు. ఈ కేసును విచారణకు స్వీకరించిన హైకోర్టు విచారణను బుధవారానికి వాయిదా వేసింది. విజయవాడ తూర్పు ఇన్‌చార్జీ దేవినేని అవినాష్ ముందస్తు బెయిల్ పిటిషన్‌కుడా రేపటికి వాయిదా పడింది. ఇప్పటికే ఈ కేసులో మంగళగిరి మాజీ ఎంఎల్ఏ ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు తలశిలరఘురాం, లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ మంత్రి జోగి రమేష్ ముందస్తు బెయిల్ కోరుతూ పిటిషన్లు దాఖలు చేసారు.

## పందుల వివాదం.. యువకుడి దారుణ హత్య

**కోవూరు (నెల్లూరు) జూలై 9 ప్రభాతవార్త :** పందులు దొంగిలించేందుకు మంగళవారం తెల్లవారుజామున వచ్చిన ముగ్గురు వ్యక్తులు విషయంలో చెలరేగిన వివాదం చివరకు 10.30 గంటలకు హత్యకు దారి తీసి ఓ యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన కోవూరు పంచాయతీ పరిధిలోని రాళ్లమిట్ట ప్రాంతంలో నెలకొంది. గాంధీ గిరిజన కాలనీ వారధి సెంటర్ ప్రాంతానికి చెందిన పి. దర్గయ్య, పి. కోటేశ్వరరావు, పి. నాగరాజులు మంగళవారం తెల్లవారుజామున రాళ్లమిట్టలో పందులు దొంగిలించేందుకు స్కూటీలో రావడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతానికి చెందిన రామకృష్ణ, తదితరులు వీరు వచ్చిన స్కూటీ వాహనానికి తాళాలు తీసుకుని ముగ్గురిని పట్టుకోబోగా.. కోటేశ్వరరావు మాత్రం పారిపోయాడు. దర్గయ్య, నాగరాజులు అక్కడే ఉండిపోయారు. జరిగిన ఈ విషయాన్ని రామకృష్ణ, తదితరులు గాంధీ గిరిజన కాలనీలో ఉన్న గ్రామ పెద్ద పెంచలయ్య దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం తాము మంగళవారం కావడంతో పూజలో ఉన్నామని, పూజ అయిపోగానే 10.30 గంటలకు వస్తామని, అప్పుడు మాట్లాడుకుందామని వారిద్దరిని పంపించేయమన్నారు. గ్రామ పెద్ద ఇచ్చిన మాట ప్రకారం వారిరువురిని పంపించేశారు. అయితే మరలా ఆ ముగ్గురు తిరిగి 10 గంటల ప్రాంతంలో రాళ్లమిట్టకు వచ్చారు. ఈ సందర్భంగా తాము వచ్చిన స్కూటీని, స్కూటీలో ఉన్న సెల్‌ఫోన్ ఇవ్వాలని కోటేశ్వరరావు , దర్గయ్యలు.. రామకృష్ణతో వాదోపవాదాలు వేసుకున్నారు. ఈ సమయంలో తెచ్చుకున్న కత్తితో దర్గయ్య స్వైర విహారం చేశాడు. ఒకవైపు నాగరాజు మనం వచ్చింది సెల్‌ఫోన్ , బండి కోసం ఘర్షణలు వద్దని నచ్చజెప్పబోయాడు. ఈ సమయంలో ఎం. రామకృష్ణ, మరో రామకృష్ణపై కోటేశ్వరరావు కత్తి తీసుకుని దాడి చేశాడు. ఈ సందర్భంగా వారిరువురికి కాలు , పొట్టపై తీవ్రగాయాలు కావడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో నాగరాజు సమస్యను తీవ్రతరం చేయడద్దని వారిస్తున్నా.. తన దగ్గర నుంచి కత్తితో నాగరాజుపై దాడి చేసి దర్గయ్య , కోటేశ్వరరావులు అక్కడి నుంచి పారిపోయారు.



## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి బాలవీరాంజనేయులు

**అమరావతి, జూలై 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచిమంగళవారం వెలగపూడిలోని సచివాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మంత్రిని కలిశారు. చాలా ఏళ్ల నుంచి వసతి గృహాల్లో ఔట్ సోర్సింగ్ విధానంలోపనిచేస్తున్నామని తమను ఆప్కోస్‌లో చేర్చారని మంత్రికి విన్నవించారు. ఈ విషయంపై మంత్రి వెంటనే సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీతోఫోన్‌లో మాట్లాడారు. పలువురు బిసి సంం ప్రతినిధులు పేద బడుగుబలహీనవర్గాల విద్యార్థులకు ఎపి స్టడీ సర్కిల్ సెంటర్‌లో ఉచితంగా డిఎస్సీ శిక్షణ నిప్పించాలని మంత్రిని కోరారు. ఎపి హౌసింగ్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పలువురు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని మంత్రిని కోరారు. ఆయా విషయాలపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

## రేపటి నుంచి ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు

**శ్రీకాళహస్తి,జూలై 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఉత్సవాలను శుక్రవారం నుంచి ప్రారంభమౌతాయని ఆలయ ఇఒ మూర్తి తెలిపారు. ఇప్పటికే భారత పఠనం జరుగుతుంది. శుక్రవారం (12.07.24) నుంచి ప్రధాన ఉత్సవాలు ప్రారంభమౌతాయని వివరించారు. శుక్రవారం సాయంత్రం 4గంటల నుంచి అంకురార్పణ జరుగుతుందని తరువాత ధ్వజారోహణం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అలాగే మధ్యాహ్నం భారత పఠనం రాత్రి భోగాతం కళాకారులచే ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు. పది రోజుల జరిగే ఉత్సవాల్లో వచ్చే శుక్రవారం(19.07.24) అర్జున తపస్సు నిర్వహించనున్నట్లు వివరించారు. ఏర్పాట్లును పర్యవేక్షించుటకు డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి బాధ్యతలు అప్పగించి అదనంగా ఎసి మల్లికార్జున్‌కు సహాకార బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు. ఇప్పటికే ఆలయ ఆవరణంతా విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశామన్నారు. నిత్య కళ్యాణం పచ్చతోరణంలా తీర్చి దిద్దామన్నారు. చలువ పందిళ్ళు వచ్చిన భక్తులు సెద తీరటానికి పందిళ్ళు ఏర్పాటు చేశామన్నారు. చెన్నై రోడ్డు నుంచి ఆలయం వరకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇక్కడ ఏర్పాట్లుకు సంబంధించి ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతోనిర్వహించే ఉత్సవాలకు సంబంధించి కొత్తగా గెలిచిన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ద వహించారు. తన పర్యవేక్షణలో మొదటి ఉత్సవం కావటంతోనూ, అలాగే ఈ ఉత్సవం నియోజకవర్గంలోని ఇతర గ్రామాలకు సంబంధించినది కాబట్టి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకూడదని పలు సూచనలు చేసారు. దాంతో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇఒ మూర్తి పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆలయ పరిసరాల్లో గతంలో సూచించిన మేరకు ఇంజనీరింగ్ విభాగం చేపట్టిన పనులను ఎప్పటి కప్పుడు చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్యతో చర్చిస్తున్నారు.. శుక్రవారంనుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు ఏ మాత్రం పూర్తి అయ్యాయి అనే అంశాన్ని సమీక్షించారు. ఆలయ శుద్ది, ధ్వజస్థంభం శుద్ది కార్యక్రమాలను చేపట్టారు. అగ్నిగుండం వద్ద తోసులాట తొక్కిసలాట జరగకుండా అగ్నిగుండం గత ఏడాది వెడల్పు చేసారు. ఇక్కడ వేదిక వెడల్పుకార్యక్రమాలతో పాటు భక్తులు ప్రవేశించటానికి అనుకూలంగామెట్లు ఏర్పాటు చేసారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని కాబట్టి ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి సూచించారు. ఆలయంను చూసినవెంటనే ఆధ్యాత్మిక భావం కల్గేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇక్కడ అగ్నిగుండ ప్రవేశంలో ఈ ఏడాది సుమారు పదివేల మంది పాల్గొంటారని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు అధికారులు ముందుజాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.

# నామినేటెడ్ వరం ఎవరికో?


- నియోజకవర్గానికి వంద పేర్లతో జాబితాలు - అక్రమ కేసుల్లో బాధితులకే అధిక ప్రాధాన్యత
- ఈసారి మారిన నామినేటెడ్ కొలువుల ఛాన్స్ - భారీ జాబితాలతో నష్టమంటున్న కేడర్

**ఒంగోలు, ప్రభాతవార్త :** పార్టీలో ఐదేళ్ల పాటు కష్టనష్టాలకు ఎదురొడ్డి పార్టీ కోసం, విజయం కోసం నిరంతరం కష్టపడిన వైసీపీ అరాచకాలకు బలియైన, అక్రమ కేసులకు గురైన వారికి తగిన గౌరవం ఇవ్వాలని ఇప్పటికి టీడీపీ నిర్ణయించింది. నియోజకవర్గాల వారీగా అక్రమ కేసుల్లో ఇరుక్కున వారిని వైసీపీ అరాచకాలకు ధీటుగా ఎదురొడ్డి నిలబడిన వారిని గుర్తించే పనిలో పడ్డారు. నియోజకవర్గ స్థాయిలో అందరిని గుర్తించి తమకు జాబితా అందజేయాల్సిందిగా ఆదేశించింది. జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా టీడీపీ అధిష్టానం మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగానే దాదాపు వంద మంది పేర్లకు తగ్గకుండా ఒక్కో నియోజకవర్గం నుండి జాబితాను అధిష్టానంకు పంపించినట్లు సమాచారం. పదవులు ఎవరెవ్వరికి ఇవ్వాల్సింది అధిష్టానమే. ఒకప్పుడు తెలుగుదేశం అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే ఎమ్మెల్యేలు, మంత్రులు లేదా ముఖ్యనేతలు సిఫార్సులు చేసిన వారికి నామినేటెడ్ పదవులు దక్కాయి. పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేసిన అనేక వందలాది మంది అలా చూస్తూ ఊరుకునేవారు. పార్టీ మీద ఉన్న అభిమానం అలాంటిది. ఎమ్మెల్యేలకు అనువుగా శిష్యులుగా ఉన్న వారికి, సామాజిక వర్గాల్లో బలం ఉన్న వారికి పదవులు దక్కేవి. పలానా వారికి నామినేటెడ్ పదవి వచ్చిందని ప్రకటన వెలువడితే తప్ప అంత ముందుగా ఊహించడమే కష్టంగా ఉండేది. ఈ పరిస్థితి అంతటిని తెలుగుదేశం గడిచిన ఐదేళ్లలో పరిశీలించింది. తెలుగుదేశం కేడర్ ఊరు వాడ వైసీపీ అరాచకాలను తట్టుకుని నిలబడి పార్టీ విజయం కోసం ఎంతలా శ్రమించారో స్వయంగా ఇప్పుడు పరిగణలోకి తీసుకుంటున్నారు. టీడీపీలో ఎవరైతే కష్టపడి పనిచేస్తారో, వైసీపీకి వ్యతిరేకంగా నిలబడతారో అటువంటి వారిని గడిచిన ఐదేళ్లలో అప్పటి వైసీపీ ప్రభుత్వం టార్గెట్ చేసింది. ఎక్కడికక్కడ కొందరి ఆస్తులను ధ్వంసం చేసింది. మరికొందరిపై అక్రమ కేసులు బనాయించింది. వైసీపీ వాళ్ళు దాడిచేసినా టీడీపీ వాళ్ళమీదే కేసు బనాయించే వారు. ఇలాంటి పరిణామాలన్నింటిని తెలుగుదేశం ముఖ్య నేతలంతా భరించారు. ఆఖరికి పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టైన సమయంలోనూ ఎవ్వరెవ్వరూ వైసీపీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసింది గమనించి వారిపైన పోలీసులు కేసులు నమోదు చేశారు. ఒక వేళ ప్రస్తుత తాజా చట్టమే లేకపోతే టీడీపీ కార్యకర్తలతో జైళ్లన్ని ఎప్పుడో కిక్కిరిసి పోయేవి. వైసీపీ వేదింపులను టీడీపీఈ కేడర్ ధైర్యంగా ఎదుర్కొంది. అప్పట్లో తెలుగుదేశం అధ్యక్షుడిగా ఇదంతా గమనించిన చంద్రబాబు ఎన్నికల సమయంలో మాట్లాడుతూ అక్రమ కేసులు అంతు చూస్తామని అధికారంలోకి వచ్చాక ఈ కేసుల వ్యవహారం నిగ్గుతేల్చి, ఎవరైతే అక్రమ కేసుల్లో ఇరుక్కున్నారో వారందరికి పార్టీలో గౌరవించేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఇప్పుడు ఆ భరోసా నేత నేపథ్యంలోనే టీడీపీ ముఖ్య నేతలు కేడర్ అందరికి నామినేటెడ్ పదవుల ప్రక్రియకు కూటమి ప్రభుత్వం దాదాపు సంసిద్ధమై తగు సంకేతాలు పంపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కష్టించి పనిచేసిన కేడర్‌కు ఇప్పుడు నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించి వారికి గౌరవప్రదమైన గుర్తింపు తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. దీనిలో భాగంగానే ప్రత్యేకంగా టీడీపీ తన పార్టీ కేడర్‌లో ఎవరెవ్వరూ ఎక్కడెక్కడ ఏ రీతిలో వైసీపీతో పోరాడారన్న సమాచారం తెలుసుకుంటున్నట్లు సమాచారం. జిల్లాల వారీగా జాబితాలను సేకరించే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. ప్రతి నియోజకవర్గం నుండి వంద మందికి తగ్గకుండా గుర్తించి జాబితాలు పంపాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, యూనిట్ ఇన్‌ఛార్జీలు, మండల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు పార్టీలో వివిధ కేడర్‌లో పని చేస్తున్న వారందరి కష్టనష్టాలను గడిచిన ఐదేళ్లలో బేరీజు వేసి, తాము సూచించిన యాప్‌లోనే నమోదు చేసేందుకు అనువుగా ఇప్పటికే నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలకు ఒక స్పష్టత ఇచ్చింది. ఎక్కడైతే నియోజకవర్గాల్లో గెలిచిన ఎమ్మెల్యేలు ఉంటారో వారి సమక్షంలోనూ మరెక్కడైతే నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు ఉంటారో వారి సాయంతోనే ప్రతి నియోజకవర్గం నుండి వంద మందికి తగ్గకుండా తాము సూచించిన మార్గదర్శకాలకు అను గుణంగానే పేర్లను పంపించాలని సమాచారం.

# రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం, త్వరలోనే శ్వేత పత్రం విడుదల చేస్తాం: సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఈ వ్యవస్థను గత ప్రభుత్వం భ్రష్టు పట్టిందన్నారు. రెవెన్యూ వ్యవస్థపై గత ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమాలకు. అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. అసైన్డ్ భూములపై శాశ్వత హక్కుల పేరుతో రెవెన్యూశాఖలో అక్రమాలు, సహజ వనరులు దోపిడి జరిగాయన్నారు. రెవెన్యూశాఖలో చోటు చేసుకున్న ఆర్ధిక అరాచకాలపై శ్వేత పత్రం విడుదల చేస్తామన్నారు. రెవెన్యూశాఖ ప్రస్తుత వాస్తవ పరిస్థితిపై శ్వేతపత్రం త్వరలో విడుదల చేస్తామన్నారు. ఏపీ భూమి హక్కు చట్టం, రీసర్వే, విద్యుత్తు సంస్థలు,. వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయాలకు భూముల కేటాయింపు. పేదలకు సెంటు స్థలాలు, రెవెన్యూ వ్యవహారాల్లో రాజకీయ నాయకుల జోక్యంపై రెవెన్యూ అధికారులు అందించిన నివేదిక సీఎం చంద్రబాబు క్షుణంగా పరిశీలించారు. అయితే చంద్రబాబు ఈ నివేదికపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏం జరిగిందో తెలియనంతగా రెవెన్యూ అధికారులున్నారా అని ప్రశ్నించారు. నీతి ఆయోగ్ ప్రతిపాదించిన నమునా టైట్లింగ్ యాక్ట్ స్ఫూర్తికి భిన్నంగా గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రూపొందించింది. ఆ చట్ట నిబంధనలతో ప్రజల భూములకు రక్షణ ప్రశ్నార్ధకంగా మారింది. ప్రమాదకరమైన ఈ చట్టాన్ని ఎక్కడ ఏ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని రాలేదు. భూముల రీసర్వే నిర్వహణకు సమయం ఇవ్వనందున తుది రికార్డుల్లో అనేక తప్పులు దొర్లాయి. రాజముద్రకు బదులుగా భూముల హక్కుల పత్రాలపై జగన్ ఫోటోలు వేయడాన్ని ప్రస్తావిస్తూ ఇది రాజ్యాంగ విరుద్ధమని తెలిసినా మీరెందుకు స్పందించలేదని ప్రశ్నించారుఈ వ్యవహారంలో అధికారుల ప్రమేయం లేనట్లు మీరు నివేదిక సమర్పించడం ఆశ్చర్యంగా

## - గత రెవెన్యూ వ్యవస్థపై అధికారులు సమర్పించిన నివేదికపై అసంతృప్తి



ఉంది. తిరిగి నివేదికను రూపొందించండి. ఈ వ్యవహారాలన్నింటిని ప్రజలకు వివరిస్తూ శ్వేత పత్రం విడుదల చేద్దామని ఆయన స్పష్టం చేసారు. విశాఖ పట్టణంలో రామానాయుడు స్టూడియోను నిబంధనలకు విరుద్దంగా నివేశన ప్రాంతంగా మార్చడం, వివాదస్పద సీబీపీఎన్‌సీ భూముల్లో మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు భవన నిర్మాణ ప్రాజెక్టులకు ఎలా అనుమతినిచ్చారు. రూ. 65కోట్లు విలువైన టీడీఆర్ బాండ్‌లు జారీ చేసారు. ఎన్‌సీసీ, దసపల్లా, హయగ్రీవ భూములు స్వాహా చేసారు., శారతా పీఠానికి కొత్తవలసలో అత్యంత విలువైన 15 ఎకరాలు భూమిని ఎకరం రూ. 1చొప్పున కేటాయించారు. కేటాయింపు జరిగి 20 ఏళ్ళు దాటిన ఎసైన్డ్‌భూములపై యాజమాన్యహక్కులు కల్పించేలా గత ప్రభుత్వం చేసిన చట్టం మేరకు 9,93,284 ఎకరాలును 22(ఎ), జాబితానుంచి తప్పించారు. ఆ తరువాత అధికార పార్టీ నాయకులు ఈ భూములన్నింటిని తక్కువ ధరకు కొట్టేసారు. తీవ్ర అవకతవకలకు పాల్పడిన నలుగురు తహసీల్దార్లు డిస్మిస్, నిర్బంద పదవీ విరమణ, 10 మంది హోదా తగ్గింపుకు సీసీఎల్ఏ ఆదేశాలిస్తే ఎందుకు గత ప్రభుత్వం వారికి శిక్షను తగ్గించింది. అనే అంశంపైన సమాచారం అవసరమన్నారు. సాగు భూముల్లో అక్రమ లేఅవుట్లు వేసి, నిబంధనలకు విరుద్దంగా వ్యవసాయేతర భూములుగా మార్చేసుకున్నారు., నాన్ ఆక్వా జోన్ పరిధిలోకి వచ్చే భూములను 22(ఎ) జాబితాలో పెట్టించి, వారిపై వత్తిడి తెచ్చి చాలా తక్కువ ధరలకు కొట్టేసారు. ఇళ్ళస్థలాల్లో భారీ దోపిడికి పాల్పడ్డారు. ఈ స్థలాల కోసం అధికార పార్టీ నేతలు తక్కువ ధరలకు స్థలాలు కొని అధిక ధరలకు విక్రయించారు. ఈ వ్యవహారాలపై అధికారులకు అవగాహన లేదని ఎలా అనుకోవాలన్నారు. రెవెన్యూ శాఖలో చోటు చేసుకున్న అంశాలపై లోతుగానే అధ్యయనం చేయండి. గత ప్రభుత్వ పెద్దలు, వారికి సహకరించిన అధికారులు తదితరంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వండి , రెవెన్యూశాఖను కచ్చితంగా ప్రక్షాలన చెద్దామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అధికారులు అందించిన రెవెన్యూ నివేదికపై సీఎం చంద్రబాబు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎక్జైజ్‌శాఖా మంత్రి కొల్లు రవీంద్ర, పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్‌తో సీఎం చంద్రబాబు సమీక్షలను నిర్వహించినట్లు సమాచారం.

## కీలక అడుగులు వేస్తున్న వైఎస్సార్సీ అధినేత జగన్

**ఒంగోలు, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో నిన్నటి రోజు నుంచి వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా పోటీ చేయబోతున్నారన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీని ద్వారా కేంద్రంతో తత్సంబంధాలు మెరుగుపడతాయన్న వార్తలు కూడా వినిపిస్తున్నాయి. అందుకోసమే రెండు రోజుల ముందే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులకు వెళ్ళడం జరిగిందని విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా తన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి ఉత్సవాలకు సంబంధించి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంలో అంతటితో ఆగకుండా వైసీపీ నేతల మీద కార్యాలయాల మీద దాడులు జరుగుతూ ఉన్నప్పటికి అందులో వైసీపీ కార్యకర్తలు దాడిలో గాయపడటంతో పరామర్శించడానికి వెళ్లారు. ఇది జగన్‌మోహన్‌రెడ్డికి ఒక మంచి అడుగు అని కూడా చెప్పవచ్చు. గతంలో కార్యకర్తలకు ఏమి జరిగినా కూడా చాలా మంది పత్రికా ప్రకటనలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకునే వారు. ఎవరు కూడా కార్యకర్తల దగ్గరకు వెళ్లి పరామర్శించిన దాఖలాలు లేవు. కేవలం అంబటి రాంబాబు, పేర్ని నాని వంటి వారు మాత్రమే ప్రస్తుతానికి వెళ్లి పరామర్శించినట్లు సమాచారం. ఇలాంటి సందర్భాల్లో జగన్ వెళ్ళడం అంటే మిగతా నాయకులకు ఇది ఒక సంకేతం అని చెప్పవచ్చు. గాయపడిన వాళ్ళు బాధితులకు దగ్గరకు వెళ్ళడం, వారిని ఓదర్చడం, వారికి అండగా ఉంటానని చెప్పడం ప్రభుత్వానికి మరొక సారి హెచ్చరిక జారీ చేయడమేనని పలువురు విశ్లేషకులు అంటున్నారు. ఈ తరహా దాడులు మంచి సంస్కృతికి కాదని, దీని వల్ల ప్రమాదం అంటూ హెచ్చరించారు. అయితే ఇలాంటివి నాయకులు ప్రోత్సహిస్తున్నారని చెప్పారు గాని అడ్డుచెప్పకపోతే క్రింది స్థాయిలో నేతలు రెచ్చిపోవడం జరుగుతుంది. రేపటి రోజున కూడా ఇలాంటి విషయాలపైన ఎవరు అదుపు చేయలేదు. ఏ పార్టీ వాళ్ళు అయినా సరే పోలీసులు ఫర్‌ఫెక్ట్‌గా ఉండాలి.

## కొండపల్లిని టూరిజం హబ్‌గా మారుస్తాం : మంత్రి సవిత

**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగువారి హస్త కళా నిపుణతకు విశ్వవ్యాప్త గుర్తింపును తీసుకుని వచ్చిన కొండపల్లిని టూరిజం హబ్‌గా మారుస్తామన్నారు. కొండపల్లి బొమ్మలకు మరింత మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. హస్త కళాకారులకు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని కొండపల్లి కోటను, బొమ్మల తయారీ కేంద్రాలను మంత్రి సవిత సందర్శించారు. అక్కడి కళాకారుల ఇబ్బందులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బొమ్మల తయారీ విధానం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ హస్త కళాకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హస్త కళాకారుల సమస్యలు తెలుసుకునేందుకే తాను కొండపల్లికి వచ్చానన్నారు. వారి సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే కొండపల్లి అభివృద్ధి జరిగిందన్నారు. కొండపల్లి బొమ్మల తయారీపై ఆసక్తి వున్న కళాకారులకు ఇచ్చే శిక్షణా కాలపరిమితిని ఉపకారవేతనంతో ఏడాది కాలానికి పెంచే ఆలోచన చేస్తున్నా మన్నారు. కొండపల్లి కళాకారులందరికి ఉచితంగా పంపిణీకి కృషి చేస్తానన్నారు. కొండపల్లి బొమ్మలను ప్రోత్సహించింది శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. ఆయన స్ఫూర్తితో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఈ కళకు ప్రోత్సాహన్ని అందించారన్నారు. మహిళలు బొమ్మల తయారీలో భాగస్వాములు కావడం సంతోషదాయకమన్నారు.

10-7pg5.qxd:10-7pg5.qxd 1/1/02 6:03 AM Page 1



# మూడు రెట్లు వేగంతో పని చేస్తా

## రష్యాలో ప్రవాస భారతీయులతో ప్రధాని మోడీ

## టీమ్ ఇండియా విజయ రహస్యం కూడా అదే: ప్రధాని



**మాస్కో, జులై 9:** ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ ప్రవాస భారతీయుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. మన ఎదుగుదలను ప్రపంచం గుర్తిస్తోందని అన్నారు. రాబోయే ఈ ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోడీ అన్నారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారని, మూడు రెట్ల వేగం తో పనిచేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని, 140 కోట్లమంది ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. 'ఏ దేశానికి సాధ్యం కాని విధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలిదేశంగా పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఉన్నాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్‌లో ఉంది. భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా నిలబెడతాను. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్ఠమైంద్ధి అని వివిధ రంగాల్లో భారత్ సాధిస్తోన్న విజయాలను ప్రస్తావించారు. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యానించారు. భారత యువతే దేశ నిజమైన ఆస్తి అని, ఆత్మవిశ్వాసం దేశానికి అతి పెద్ద ఆయుధమని అన్నారు. సవాళ్లను సవాల్ చేయడం తన డీఎన్ఏలోనే ఉందన్నారు. 'ఇటీవల టీమ్ ఇండియా టీ20 వరల్డ్ కప్ గెలిచిన సందర్భాన్ని మీరు ఇక్కడ సెలబ్రేట్ చేసుకొని ఉంటారు. గెలుపుకోసం వారు పడిన ఆరాటం.. అందుకు సాగించిన ప్రయాణమే వారి విజయం వెనుక ఉన్న అసలు కథ. ఈరోజుల్లో యువత చివరి క్షణం వరకు ఓటమిని అంగీకరించడం లేదు. అలా ముందుకు సాగే వారినే విజయం వరిస్తుంద్ధి అని రోహిత్ సేనను ప్రధాని కొనియాడారు. అలాగే మన ఇరు దేశాల సంబంధాలు బలోపేతం కావడంలో సినిమాలది కీలకపాత్ర అని చెప్పారు. ఈ సందర్భంగా అలనాటి ప్రముఖ నటులు రాజ్‌కపూర్, మిథున్ చక్రవర్తి ప్రస్తావన తీసుకొచ్చారు. వారి సినిమా రష్యాలో ప్రజాదరణ పొందాయని చెప్పారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థులు చిక్కుకుపోతే వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోడీ గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. 'భారత్– రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యా చలికాలంలో ఉష్ణోగ్రతలు ఎంత మైనస్‌లోకి పడిపోయినా సరే.. మన రెండు దేశాల మధ్య బంధం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. అది మన స్నేహాన్ని ఆహ్వాదంగా ఉంచుతుంది. ఇప్ప టివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాన్ను అని తెలిపారు.



## రష్యా కళాకారులకు మోడీ ప్రశంసలు

### రష్యన్ కల్చరల్ ట్రూప్ కళాకారులతో ప్రధాని సంభాషణ

**మాస్కో, జులై 9:** ప్రధాని నరేంద్ర మోడీ రష్యా పర్యటనలో భాగంగా మాస్కోలోని భారతీయులను కలిశారు. వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రవాస భారతీయులతో పలు ప్రశ్నలడిగి, వారితో ఉత్సాహంగా ముచ్చటించారు. తనకు స్వాగతం పలికేందుకు ప్రదర్శించిన రష్యన్ కల్చరల్ ట్రూప్ కళాకారులతో ప్రధాని మోడీ సంభాషించారు. మాస్కోలో భారతీయ కమ్యూనిటీని ఉద్దేశించి చేసే ప్రసంగానికి ముందు త్రివర్ణ పతాకాన్ని చేబూనిన భారతీయులు చప్పట్లతో మోడీ, మోడీ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం తన ప్రసంగంలో మోడీ ఒక శుభవార్త పంచుకున్నారు. రష్యాలో కొత్త కాన్సులేట్‌లను ప్రారంభిస్తున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించారు. కజాన్, యెకటెరిన్‌బర్గ్‌లలో భారత కాన్సులేట్‌లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇది పర్యాటకం, వ్యాపార వాణిజ్యాన్ని మెరుగు పరుస్తుందన్నారు. ఎన్నాళ్ల నుంచి డ్యాన్స్ నేర్చుకుంటున్నారని కళాకారులను ప్రధాని మోడీ ప్రశ్నించారు. కొంతమంది పదేళ్లు, మరికొంత మంది 30ఏళ్లు అని సమాధానమిచ్చారు. కొంత మంది భారతదేశంతో, మోడీతో తమకున్న అనుభవాన్ని పంచుకున్నారు. ఇస్కాన్ మాస్కో ప్రెసిడెంట్, సాధు ప్రియాదాస్, రామ్ కృష్ణ మిషన్ నుండి స్వామి ఆత్మలోకానంద తదితరులు మాట్లాడారు. రష్యాలోని మాస్కోకు చేరుకున్న ప్రధాని మోడీ తన పర్యటనను కొనసాగిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా రష్యా ఉప ప్రధాని డెనిస్ మంత్రోవ్ స్వాగతి పలికారు. ఈ సందర్భంగా తన ఇంటికి వచ్చిన మోడీకి పుతిన్ ఘనస్వాగతం పలికారు. మోడీని ప్రశంసల్లో ముంచెత్తారు.



## బెంగళూరులోని విరాట్ కోహ్లీ పబ్‌పై పోలీసు కేసు

**బెంగళూరు, జులై 9:** నిబంధనలు ఉల్లంఘించి అర్ధరాత్రి దాటిన తర్వాత నడుపుతున్న పబ్‌లపై బెంగళూరు పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఇందులో విరాట్ కోహ్లీకి చెందిన పబ్ కూడా ఉంది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి చెందిన పబ్‌పై బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా దానిని నిర్వహిస్తుండటంతో ఈ చర్యలు తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటకలోని చిన్నస్వామి స్టేడియం సమీపంలో కోహ్లీకి చెందిన వన్8 కమ్యూన్‌తో పాటు మరి కొన్ని పబ్‌లు నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని పోలీసులకు ఫిర్యాదులు అందాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా వాటి నుంచి పెద్ద శబ్దంతో సంగీతం వినిపిస్తోందని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. అర్ధరాత్రి ఒంటిగంట వరకే వాటికి అనుమతి ఉన్నప్పటికీ, ఆ తర్వాత కూడా నిర్వాహకులు వాటిని తెరిచే ఉంచినట్లు గుర్తించామని పోలీసుల తెలిపారు.

'దీనిపై మేం దర్యాప్తు చేస్తు న్నాం. బాధ్యుల్ని గుర్తించి చర్యలు తీసుకుంటాం' అని వెల్లడించారు. ప్రస్తుతం వన్8 కమ్యూన్ మేనేజర్‌పై కేసు నమోదైంది. ఇతర మెట్రో సిటీ లైన ఢిల్లీ, ముంబయి, పుణె, కోల్‌కత్తాలో కూడా వన్8 కమ్యూన్ బ్రాంచ్‌లు ఉన్నాయి.

## అత్త ఇంటికి జగన్నాథుడు..రథయాత్రలో అద్భుత ఘట్టం

**భువనేశ్వర్, జులై 9:** ఒడిశాలోని పూరీలో జరిగే రథయాత్రకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. మంగళహారతితో రథయాత్ర ప్రారంభమయింది. జై జగన్నాథ్ అంటూ భక్తులు నినాదాలు చేస్తుండగా రథయాత్ర మొదలయింది. భక్తులు రెట్టించిన ఉత్సాహంతో రథాల తాళ్లను ముందుకు లాగారు. డప్పు దరువుల మధ్య బలభద్రుడి రథంతో జగన్నాథుడు తన అత్త అయిన గుండిచా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. కొద్దిసేపటికి జగన్నాథుని పూజలు అందుకున్న జగన్నాథుడు, సుభద్రలు గుండిచా ఆలయంలోకి ప్రవేశించనున్నారు. 53 ఏళ్ల తర్వాత ఈ సారి పూరీలో రథయాత్ర రెండు రోజుల పాటు జరుగుతోంది. కాగా ఒడిశాలోని ఝార్సుగూడ జిల్లాలో రథయాత్ర సందర్భంగా శ్యామ్ సుందర్ కిషన్ (45) అనే భక్తుడు రథం చక్రాల కింద పడి మృతి చెందాడు. కుకుజుంఘా గ్రామంలో జగన్నాథ రథాన్ని లాగుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మరో వైపు పూరీలో జరిగిన రథయాత్రలో కొంతమంది



సోదరి దేవి సుభద్ర ఆశీనురాలైన రథం కూడా గుండిచా ఆలయానికి చేరుకుంది. మంగళవారం తెల్లవారుఝాము వరకు రథాలపైనే ఆశీనులై పోలీసులతో సహా 130 మంది గాయపడ్డారు. వారిలో సగం మంది చికిత్స తర్వాత డిశ్చార్జి కాగా, 40 మందికి చికిత్స కొనసాగుతోంది.

## అమెరికాలో వెట్టి చాకిరి.. నలుగురు తెలుగువారు అరెస్టు



**వాషింగ్టన్,జులై 9:**అమెరికాలో నలుగురు తెలుగు వాళ్లు అరెస్టయ్యారు. మానవ అక్రమ రవాణాతో పాటు పలువుర్ని నిర్భందించి తమ కంపెనీల్లో వెట్టి చాకిరి చేయిస్తున్నందుకు వారిని అదుపులోకి తీసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో దాదాపు 100 మందికి పైగా నిర్భదించింది వారితో బలవంతంగా పనిచేయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే.. టెక్సాస్‌లో రాష్ట్రం గిన్స్‌బర్గ్ లేన్‌లోని 1000వ బ్లాక్‌లో ఓ ఇంట్లో అనుమానాస్పద కార్యక్రలాపాలు జరుగుతున్నాయని కొద్దిరోజుల క్రితం ప్రిన్స్‌టన్ పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో ఈ ఏడాది మార్చి 13న వధ్యాహ్నం 3గం.ల ప్రాంతంలో సంతోష్ కట్కూరి నివాసంలో ప్రిన్స్‌టన్ పోలీసులు, సీఐడీ విభాగం సోదాలు నిర్వహించారు. 15 మంది యువతులను ఆ ఇంట్లో గుర్తించారు. వారితో కట్కూరి ఇతరషెల్ కంపెనీల్లో సంతోశ్ భార్య ద్వారక గుండా బలవంతంగా పనిచేయిస్తున్నట్లు నిర్ధారించారు. వారి నుంచి సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, ఇతర కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ సోదాల అనంతరం జరిపిన విచారణలో ప్రిన్స్‌టన్‌తో పాటు మెలిసా, మెక్‌కిన్నీ తదితర ప్రాంతాల్లోనూ ఇలాగే బాధితులతో బలవంతంగా వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు గుర్తించారు.

ఆయా ప్రాంతాల్లోనూ ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లు, ఇతర కీలక డాక్యుమెంట్లను సీజ్ చేశారు. వాటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం.. నిందితులు అక్రమంగా కంపెనీలు నెలకొల్పి కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు అరెస్టు వారెంట్ జారీచేశారు. దీంతో వారిపై హ్యూమన్ ట్రాఫికింగ్, గృహ నిర్బంధం తదితర కేసులు నమోదు చేశారు.

## లైసెన్స్‌రద్దయిన 14 ఉత్పత్తుల అమ్మకాలు నిలిపివేశాం : పతంజలి ఆయుర్వేద్

**న్యూఢిల్లీ, జులై 9:** లైసెన్స్ రద్దు అయిన 14 రకాల ఉత్పత్తుల అమ్మకాలను ఆపేశామని పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్ సుప్రీంకోర్టుకు వెల్లడించింది. ఈ యేడాది ఏప్రిల్‌లో ఉత్తరాఖండ్ ప్రభుత్వం పతంజలి ఉత్పత్తుల లైసెన్స్‌లు రద్దు చేసిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 5,606 ఫ్రాంచైజీ స్టోర్లకు 14 ఉత్పత్తుల అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు పతంజలి మంగళవారం సుప్రీం కోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. ఈ ఉత్పత్తులను వెనక్కి పంపించాలని స్టోర్లకు సూచించినట్లు చెప్పింది. అదేవిధంగా లైసెన్స్ రద్దు అయిన ఈ 14 ఉత్పత్తులకు సంబంధించి ప్రకటనలు సైతం నిలిపివేయాలని పలు మీడియా సంస్థలకు తెలిపామని పతంజలి అఫిడవిట్‌లో పేర్కొంది. ఇక తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్ సంస్థ సుప్రీంకోర్టు విచారణను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. పతంజలి నకిలీ ప్రకటన కేసు




విషయంలో బాబా రాందేవ్, బాలకృష్ణ చెప్పిన క్షమాపణలను సుప్రీంకోర్టు తిరస్కరించింది. తప్పుదోవ పట్టించేలా పతంజలి వాణిజ్య ప్రకటనలు ఇచ్చిందని నిర్ధారణ కావడంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆ సంస్థపై చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ఈ సంస్థకు సంబంధించి 14 రకాల ఉత్పత్తుల తయారీ లైసెన్సును ప్రభుత్వం రద్దు చేసింది. ఈ క్రమంలో ప్రభుత్వం లైసెన్స్ రద్దు చేసిన 14 రకాల తమ ఉత్పత్తుల అమ్మకాలు నిలిపి వేసినట్లు పతంజలి సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది.

# ట్రంప్‌ను ఓడించాలంటే నేనే ఉత్తమం

## నాటకాలాపండి.. ముమ్మాటికీ నేనే అభ్యర్థిని

### డెమోక్రాట్లకు బైడెన్ లేఖ



**వాషింగ్టన్, జులై 9:** డెమోక్రటిక్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిని తానేనని జో బైడెన్ పునరుద్ఘాటించారు. తన అభ్యర్థిత్వంపై పార్టీలో అంతర్గత నాటకాలు, వదంతులను ఇక కట్టిపెట్టాలన్నారు. బరి నుంచి తాను వైదొలగాలని డిమాండ్ చేస్తున్న దాతలు, కొందరు డెమోక్రాట్ సభ్యులకు ఆయన సోమవారం ఈ మేరకు రెండు పేజీల లేఖ రాశారు. తన విషయంలో వీరు వ్యక్తపరుస్తున్న ఆందోళనలు ఏమిటనేది తెలుసుకున్నానని, వాటినేమీ గాలికి వదిలేయలేదని స్పష్టం చేశారు. ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను ఓడించేందుకు తానే ఉత్తమం అనే గట్టి నమ్మకంతో ఉన్నానని, అలాంటి విశ్వాసం లేకపోతే ఎన్నికల గోదాలోకి దూకేవాడిని కాదని చెప్పారు. బరిలో తాను ఉన్నానని, వెనుదిరిగి పోయేదే లేదని తేల్చి చెప్పారు.

**మూడున్నరేళ్ల పనితీరును 90 నిమిషాల చర్చతో తీసేయలేరు:** మూడున్నరేళ్లుగా తాను కనపరిచిన పనితీరును 90 నిమిషాల చర్చా కార్యక్రమంతో తీసిపారేయలేరని బైడెన్ అన్నారు. 'నేను వైదొలగాలని అంటున్న వారు కొద్దిమంది మాత్రమే. ఆర్థిక రంగాన్ని గాడిలోపెట్టి, నిరుద్యోగాన్ని తగ్గించి, ప్రపంచంలో అమెరికా స్థానాన్ని పునరుద్ధరించగలిగాను. 'ప్రైమరీల' ఎన్నికల్లో నాకు అనుకూలంగా ఇంతవరకు లక్షల మంది ఓట్లు వేశారు. మరి వైదొలగాలని కొంతమంది శాసనకర్తలు నన్ను ఎలా డిమాండ్ చేస్తున్నారు? నేను తప్పుకోను. ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నా ధర్మం. పార్టీ అభ్యర్థిని నిర్ణయించాల్సింది వారే గానీ మరొకరు కాదు. సొంత పార్టీలో ప్రజాస్వామ్యాన్ని పట్టించుకోకుండా దేశంలో ప్రజాస్వామ్యానికి అండగా మనం ఎలా నిలబడగలం? నేను అలా చేయను. చేయలేను' అని స్వరం పెంచి స్పష్టం చేశారు. ట్రంప్‌ను ఓడించడమే ఇప్పుడు తమ ఏకైక కర్తవ్యమని చెప్పారు. సంకల్పం ఏమాత్రం సడలినా అది ట్రంప్‌నకు లబ్ధి కలిగిస్తుందన్నారు.

**తప్పుకోవాలంటున్న సొంత పార్టీ**

పోటీ నుంచి బైడెన్ తప్పుకోవాలని పాలక డెమోక్రటిక్ పార్టీ ముఖ్యులే భావిస్తున్నారు. పార్లమెంట్‌లో కీలక కమిటీల నాయకులైన అయిదుగురు డెమోక్రటిక్ పార్టీ ప్రముఖులు తాజాగా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి అభిప్రాయాన్ని బహిరంగంగా కానీ, పరోక్షంగాగానీ వ్యక్తపరిచిన డెమోక్రటిక్ నాయకుల సంఖ్య పదికి చేరింది. వీరంతా న్యాయవ్యవస్థ, సాయుధ దళాలు, ఇంటెలిజెన్స్ కమిటీలలో సభ్యులే.

## హాత్రాస్ తొక్కిసలాటకు అసలు కారణం? సిట్ నివేదిక ఏం చెప్పిందంటే!

**లక్నో,జులై 9:** సంచలనం సృష్టించిన హాత్రాస్ తొక్కిసలాట ఘటనపై సిట్ నివేదిక సమర్పించింది. ఇందులో కుట్ర కోణాన్ని కొట్టిపారేయలేమని పేర్కొంది. ఉత్తరప్రదేశ్‌లోని హాథ్రస్‌లో బోలే బాబా సత్సంగ్ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యులతో కూడిన ప్రత్యేక బృందం విస్తృత విచారణ జరిపింది. ఆ నివేదికను మంగళవారం యూపీ ప్రభుత్వానికి సమర్పించింది. తొక్కిసలాటకు నిర్వాహకులదే బాధ్యత అని, స్థానిక యంత్రాంగం కూడా ఉదాసీనంగా వ్యవహరించిందని పేర్కొంది.' తొక్కిసలాట ఘటనపై ప్రత్యక్షసాక్షులు చెప్పిన వివరాలు, ఇతర సాక్ష్యాల ఆధారంగా ప్రమాదానికి ఈవెంట్ ఆర్గనైజర్ల నిర్వహణ వైఫల్యమే కారణమని ప్రాథమికంగా తెలిసింది. వాస్తవాలను దాచిపెట్టి నిర్వాహకులు సత్సంగ్ కార్యక్రమానికి అనుమతులు తీసుకున్నారు. షరతులు పాటించలేదు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలను ఆహ్వానించి.. వారికి కనీస ఏర్పాట్లు చేయలేదు. ఎలాంటి పోలీసులు వెరిఫికేషన్ లేకుండా వాలంటీర్లను నియమించుకున్నారు. భద్రతాపరమైన ఏర్పాట్లు కూడా లేవు. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు వారు బయటకు వెళ్లేందుకు బారికేడ్లు కూడా పెట్టలేదు. ప్రమాదం జరగ్గానే నిర్వాహకుల కమిటీలోని సభ్యులు అక్కడి నుంచి పారిపోయార్ను అని సిట్ తన నివేదికలో వెల్లడించింది. అటు స్థానిక పోలీసులు, యంత్రాంగం కూడా ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోలేదని సిట్ తెలిపింది. సత్సంగ్ జరిగే వేదిక ప్రాంగణాన్ని తనిఖీ చేయకుండా కనీసం సీనియర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సబ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఆ కార్యక్రమానికి అనుమతులిచ్చారని సిట్ తెలిపింది. సర్కిల్ ఆఫీసర్, రెవెన్యూ అధికారి, ఇన్‌స్పెక్టర్, ఔట్ పోస్ట్ ఇన్‌ఛార్జ్ అందరూ నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపింది. వీరిపై చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. అయితే ఈ ఘటనలో కుట్రకోణాన్ని కూడా తాము కొట్టిపారేయలేమని, దానిపై సమగ్ర దర్యాప్తు అవసరమని సిట్ అభిప్రాయపడింది.



ఈ నివేదిక ఆధారంగా యూపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్థానిక సబ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, సర్కిల్ అధికారితో పాటు మరో నలుగురిని మంగళవారం సస్పెండ్ చేసింది.

## పర్వతారోహణకు వెళ్లి అదృశ్యం.. 22 యేళ్ల తర్వాత చెక్కుచెదరని స్థితిలో మృతదేహం లభ్యం

**లిమా, జులై 9:** 22 యేళ్ల క్రితం పర్వతారోహణకు వెళ్లి అదృశ్యమైన ఓ అమెరికా పర్వతారోహకుడి మృతదేహం ఇటీవల బయటపడింది. ఈ ఘటన పెరులో చోటుచేసుకుంది. వాతావరణంలో మార్పుల కారణంగా మంచు కరిగిపోవడంతో అతడి మృతదేహం బయటపడిందని పోలీసులు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం 2002లో అమెరికాకు చెందిన విలియం స్టాంప్‌ఫ్ల (59) అనే పర్వతారోహకుడు పెరూలోని హుస్కరన్ పర్వతాన్ని అధిరోంచారు. దీని ఎత్తు 6,700 మీటర్లు (22,000 అడుగులు). పర్వతం ఎక్కుతుండగా, కొంతసేపటి తర్వాత అతడు అదృశ్యమయ్యాడు. దీంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినా అతడి ఆచూకీ దొరకలేదు. దీంతో పర్వతారోహకుడి కుటుంబం అతడిపై ఆశలు వదులుకుంది. కాగా తాజాగా వాతావరణంలో మార్పులువల్ల పర్వతం మీద ఉన్న మంచు కరుగుతూ వస్తోంది. అలా కరుగుతున్న సమయంలో 22యేళ్ల క్రితం అదృశ్యమైన పర్వతారోహకుడి మృతదేహం బయటపడింది. అయితే ఇన్నేళ్లు పర్వతారోహకుడి శరీరంపై మంచు దట్టంగా పేరుకుపోవడంతో అతడి శరీరం మునుపటిలానే ఉంది. ఒంటిపైన ఉన్న దుస్తులు, షూ, పాస్‌పోర్టు ఏమాత్రం చెక్కుచెదరలేదు. మృతదేహం వద్ద దొరికిన పాస్‌పోర్టు ఆధారంగా వారి కుటుంబసభ్యులను సంప్రదించామని, మృతదేహాన్ని వారికి అప్పగిస్తామని పోలీసులు పేర్కొన్నారు. ఈశాన్య పెరూలోని హుస్కరన్, కాషాన్ వంటి పర్వతాలను దేశీయ, విదేశీ పర్వాతారోహకులు అధిరోహిస్తుంటారు. కాగా ఇటీవల ఇజ్రాయెల్, ఇటలీకి చెందిన ఇద్దరు పర్వతారోహకులు హుస్కరన్ పర్వతాన్ని అధిరోహిస్తూ మృతి చెందారు.

## రాయబరేలీ హనుమాన్ ఆలయంలో రాహుల్ పూజలు

**రాయబరేలీ, జులై 9:** కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తన సొంత నియోజకవర్గమైన రాయబరేలిలో మంగళవారంనాడు పర్యటించారు. బఛ్రావాన్‌లోని చురువా హనుమాన్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తనసొంత నియోజకవర్గమైన రాయబరేలి మంగళవారం నాడు పర్యటించారు. బఛ్రావాన్‌లోని చురువా హనుమాన్ ఆలయాన్ని దర్శించి ప్రత్యక పూజలు చేశారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాయబరేలి నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతారని, పార్టీ కార్యకర్తలతో కూడా సమావేశమవుతారని కాంగ్రెస్ జిల్లా విభాగం అధ్యక్షుడు పంకజ్



తివారీ తెలిపారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడుగా నియమితులైన తర్వాత రాహుల్‌గాంధీ తన సొంత నియోజక వర్గానికి రావడం ఇదే మొదటిసారి. కాగా, ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో రాయబరేలి నుంచి 3.90 లక్షల ఓట్ల ఆధిక్యంతో రాహుల్ గెలిచారు. కేరళలోని వయ నాడ్ నుంచి కూడా భారీ మెజారిటీతో గెలిచినప్పటికీ ఆ నియోజకవర్గాన్ని ఆయన వదులు కున్నారు. వయనాయడ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సొంతంగా 99 సీట్లు గెలుచు కోగా, వయనాడ్‌కు రాజీనామా చేయడంతో కాంగ్రెస్ సంఖ్యాబలం 98కి తగ్గింది.

## ఎన్డీయే నెలరోజుల పాలనపై కాంగ్రెస్ ఫ్యాక్ట్‌షీట్

**న్యూఢిల్లీ,జులై 9:** ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ మూడోసారి ప్రధానిబాధ్యతలు స్వీకరించి సరిగ్గా నెలరోజులు పూర్తిచేసుకుంది. ఈ నేపథ్యంలో మోడీ పాలనపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈనెలరోజుల్లో మోడీ పాలనలో దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న పది కీలక అంశాలు రైలుప్రమాదం నీట్ పేపర్‌లీక్, జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులు ఇలా పలు అంశాలను కాంగ్రెస్ పార్టీ ఈసందర్భంగా సోషల్ మీడియాలో ప్రస్తావించింది. పశ్చిమబెంగాల్‌లో ఘోర రైలుప్రమాదం, జమ్ముకాశ్మీర్‌లో వరుసగా ఉగ్రవాద దాడులు, ఎనిమిది మంది సైనికులు మృతి, పదిమందిప్రజలు దుర్మరణం, నీట్‌పేపర్ లీక్, నీట్‌పీజీ రద్దు,యుజిసి, నెట్‌ఫేపర్ లీక్, జాయింట్ షిఎస్ఐఆర్ నెట్‌రద్దు, పాలు కూరగాయలు,పప్పులు, ఉప్పులు, గ్యాస్‌ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని కాంగ్రెస్ పార్టీ తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేసింది. అలాగే రికార్డుస్థాయిలో రూపాయి పతనం అయిందని, నిరుద్యోగం ఈ ఎనిమిది నెలల్లో రికార్డుస్థాయిని తాకిందని, ద్రవ్యోల్బణం గత 15 నెలల రికార్డును అధిగమించిందని వెల్లడించింది. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయేకు ఓటర్లు పట్టం కట్టారు. దీనితో వరుసగా మూడోసారి మోడీ ప్రభుత్వం కొలువు తీరింది. జూన్9న ప్రధానిగా మోడీతో పాటు 72 మంది కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసారు. అయితే లోక్‌సభలో మొత్తం 543 స్థానాల్లో ను తమ పార్టీకి 400కిపైగా స్థానాలు గెలుచుకుంటుందని బిజెపి ఎన్నికల్లో ప్రచారంచేసుకుంది.కానీ ఆపార్టీకి ఎన్నికల్లో కేవలం 240 స్థానాలుమాత్రమే వచ్చాయి. ఇక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలంటే 293 స్థానాలు గెలవాల్సి ఉంది. దీనితో ఎన్డీయేభాగస్వామ్య పక్షం తెలుగుదేశం, జెడిఎస్, జెడియు, ఎల్జేపీ పార్టీలమద్దతో మోడీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. మరోవైపు ఇదే ఎన్నికల్లో ఇండియా కూటమి 233 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ సొంతంగా 99 స్థానాలు గెలుచుకుని దశాబ్దం అనంతరం ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది. మరోవైపు దేశంలో వరుసగామూడుసార్లుప్రధాని పదవిని అధిష్టించిన వ్యక్తిగా ప్రధాని మోడీ నిలిచారు.

## బహుబాషా గాయని ఉషాఉతుప్ భర్త కన్నుమూత



**కోల్‌కత్తా, జులై 9:** బహుబాషా గాయని ఉషా ఉతుప్ భర్త జానీచాకో ఉతుప్ సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. 78 ఏళ్ల ఉతుప్ కోల్‌కత్తాలోనే ఆయన నివాసంలో గుండెపోటుతో మరణించారు. టివి చూస్తున్న సమయంలో ఆయనకు ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. కానీ అప్పటికే ఆయన కన్నుమూసినట్లు వైద్యులు ధృవీకరించారు. మంగళవారం ఆయన అంత్యక్రియలు పూర్తిచేసారు. ఉషా ఉతుప్‌కు కుమారుడు సన్నీ, కుమార్తె అంజలి ఉన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

**నక్కపల్లి , ప్రభాత వార్త :**



నక్కపల్లి పట్టణం శివారులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీరం నరసింహమూర్తి నాయకత్వంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా నరసింహ మూర్తి ఉద్యానవనంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు రాష్ట్ర బీసీ నాయకులు గొర్ల బాబురావు తదితరులు తోపాటు మండల ప్రజా ప్రతినిధులు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. సీరం నరసింహమూర్తి మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని నేటికీ ఆ మహానేతను ఎవరు మర్చిపోలేరని అన్నారు. స్థానిక నాయకులు ఎరుపల్లి నగేష్, దేవరపు సత్తిబాబు, ఎరుపల్లి ముసలయ్య, మెరుగు కొర్లయ్య, అల్లు రమణ, గొర్ల నాగ అప్పలరాజు, పళ్ళ చిన్నబ్బాయి, ప్రకాష్‌తోపాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## మహానేతకు ఘన నివాళులు..

**(నక్కపల్లి: ప్రభాతవార్త ):**

దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదిన సందర్భంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న విగ్రహానికి ఉపసర్పంచ్ వీసం రాజుతో పాటు మాజీ సర్పంచ్, బీసీ సంఘం నాయకులు ఎల్లేటి సత్యనారాయణ ,కల్పన, గొడుగుల బంగార్రాజులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మహానేత ప్రజల గుండెల్లో దేవుడిగా ఈనాటికి కొలుస్తున్నారని వారన్నారు.

## మా భూమికి శాశ్వత హక్కు కల్పించండి

**(నక్కపల్లి: ప్రభాతవార్త ):**




పూర్తి హక్కులు కలిగిన మా భూమి 22 ఏ రిజిస్టర్‌లో నమోదవడం వలన క్రయవిక్రయాలు చేసుకోవడం ఇబ్బంది ఏర్పడిందని తక్షణమే ఉన్న హక్కులను బట్టి అందు నుంచి తొలగించాలని నర్సీపట్నం ఆర్డిఓ జయరామ్ కు వినతిపత్రం చేశారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కు హాజరైన పలువురు ఆర్డీవోకు వినతులను అందజేశారు. రేపాక రెవన్యూ పరిధిలో ఉన్న 145 సర్వేనెంబర్‌గా తప్పుడుగా నమోదయిందని 145/1,2 సర్వేనెంబర్లుగా సరిచేసి 22 ఏ రిజిస్టర్ పాత నెంబర్ ను తొలగించాలని వినతి పత్రంలో దార్ల కృష్ణ కోరారు. తక్షణమే పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తాసిల్దార్ శ్రీకాంత్, డిటి సత్యనారాయణ, చైనలు, ఆర్ఐ కన్నబాబు, తదితరులు ఉన్నారు.

## నక్కపల్లిలో మొదలైన ఇసుక విక్రయాలు..



**(నక్కపల్లి :ప్రభాతవార్త):**

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నక్కపల్లి ఇసుక డిపోలో ఇసుక విక్రయాలు సోమవారం సాయంత్రం మొదలు పెట్టారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారం టన్ను 1225 రూపాయలకు ఆధార అనుసంధానంగా వివరాలు పూర్తిస్థాయిలో పరిశీలించి పంపిణీ మొదలుపెట్టారు. నర్సీపట్నం ఆర్డిఓ జయరాం , మైనింగ్ ఏడి సుబ్బారాయుడు రెడ్డి సమ క్షంలో తాసిల్దార్ శ్రీకాంత్ పరివేక్షణలో ప్రారంభిం చారు. ఇసుక కోరిన వారికి నిర్దేశించిన ధరల ప్రకారం ఆధార్ కార్డు తీసుకుని విక్రయించాలని ఎటువంటి అవకతవకులు జరగకూడదని ఆర్డిఓ ఆదేశించారు. డిటి సత్యనారాయణ, ఆర్ ఐ కన్నబాబులు ఉన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడండి : ఎంపిటిసి

**వి.ఆర్.పురం, జూలై 9, ప్రభాతవార్త:**



వరద సహాయక చర్యల్లో ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని, అధికారులు ఆ మేరకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, పెద్దమట్టపల్లి ఎంపిటిసి పూనెం ప్రతీఫ్ కుమార్ సంభందిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గుర్రంపేట, పెద్దమట్టపల్లి గ్రామాల్లో సర్పంచ్ వెట్టి లక్ష్మి అధ్యక్షతన, తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ వరద సహాయక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మౌలానా ఫాజిల్ మాట్లాడారు. గోదావరి వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. వరద సహాయక చర్యల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధికారులకు అన్ని విధాల సహకరించాలని కోరారు. ఆర్ఐ మడకం రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అతిసారపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

**గాజువాక,జులై 9, ప్రభాతవార్త :**



అతిసార వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర తెదేపా కార్యదర్శి బోండా జగన్నాధం (జగన్) అన్నారు. మంగళవారం వార్డ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జగన్ పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ పిల్లలకు ఏవిధమైన ఆరోగ్య సమస్య వొచ్చిన వెంటనే సమీపంలో వున్నా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. కణితి ఆరోగ్య కేంద్రం ఈ ఓ దొర మాట్లాడుతూ పిల్లలకు వీరేచనాలు, వాంతులు, తలనొప్పి, జ్వరం, అపస్మారకస్థితి లక్షణాలు ఉన్నచో సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, ఎల్లప్పుడూ వేడి ఆహారం తినడం , కాచి చల్లార్చిన నీళ్లు తాగడం, ఓ ఆర్ ఎస్ ద్రవాన్ని తాగడం, తినుబండారాలు పై మూతలు పెట్టడం, ఉతికిన బట్టలు ధరించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, జిల్లా నాయకులు కళ్లేపల్లి శ్రీనివాస్ వర్మ, సీనియర్ నాయకులు ప్రగడ దానయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,ఆశావర్కర్లు, ఆర్‌పిలు, గ్రామంలో ఉన్న మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం...!

### 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ

**భీమునిపట్నం (ప్రభాత వార్త):**



విద్యా వ్యవస్థను అన్ని విధాలుగా పటిష్టం చేసి దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని భీమిలి జోన్ 3 వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు. మాజీమంత్రివర్యులు, స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫారంలు పంపిణీ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజుతో పాటు 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో భ్రష్టుపట్టించిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే పనిలో విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వంలో స్కూల్ బిల్డింగ్స్ కి పార్టీ రంగులు వేయడానికే అధిక ప్రాధాన్యత ఇచ్చారు తప్ప మెరుగైన విద్యా వ్యవస్థకు ఎక్కడా ఎటువంటి ప్రణాళిక రూపొందించక పోవడం దారుణమని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు మానవ వనరుల శాఖమంత్రిగా ఉండేటప్పుడు ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రమణ, వ్యాయమ ఉపాధ్యాయులు కె. సతీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు మారోజు సంజీవకుమార్, సంకురుభుక్త జోగారావు, కొక్కిరి అప్పన్న, జలగడుగుల మురళి, కె.ఎస్.ఆర్. కృష్ణారావు, అల్లిపిల్లి సతీష్, నాయుడు, వాసుపల్లి వంశీ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలతో గంజాయి నిర్మూలన

### - జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు,జూలై 9,ప్రభాతవార్త:**



ప్రత్యామ్నాయ పంటలతోనే గంజాయి సాగు నిర్మూలన సాధ్యమని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి నిర్మూలనపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి సాగు చేస్తున్న రైతులను పోలీసు శాఖ ద్వారా గుర్తించి వారికి ఆ సాగు వల్ల కలిగే సమస్యలను, ప్రత్యామ్నాయ పంటల వల్ల కలిగే లాభాలను వివరించి ప్రత్యామ్నాయ పంటల వైపు ఆకర్షించాలని సూచించారు. ముందుగా ఎస్ పి తుహిన్ సిన్హా వర్చువల్ విధానంలో మాట్లాడుతూ గంజాయి సాగు వివరాలు, గంజాయి సాగు చేసే వారిపై తీసుకుంటున్న చర్యలు, కేసుల వివరాలను, పరివర్తన ద్వారా వారిలో తీసుకు వచ్చిన మార్పులను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పెదబయలు, చింతపల్లి, జి.మాడుగుల, జికె వీధి, అరకు, పాడేరు, హుకుంపేట, తదితర తొమ్మిది మండలాల్లో గంజాయి సాగు ప్రభావం ఉందన్నారు. గంజాయి సాగు, రవాణా, వినియోగంపై ముందుగా చర్యలు తీసుకోవాలని తదుపరి వారి పునరావాసం గూర్చి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ భావన వశిస్ట్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, డిఎఫ్ఓ వినోద్ కుమార్ డిఆర్ఓ బి. పద్మావతి, ఎస్.ఇ.బి డిఎస్పి శ్రీనివాసరావు, డిఆర్డిఏ పిడి వి. మురళి, డిఇఓ పి. బ్రహ్మాజీ, జిల్లా వ్యవసాయ, ఉద్యాన, శాఖల అధికారులు బి.ఎస్. నంద్, రమేష్ కుమార్ రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టిబాబు, ఎల్డిఎం నాయుడు, కాఫీ ఎడి అశోక్, స్పైస్ బోర్డ్ కల్యాణి, స్కిల్ డెవలప్మెంట్ ప్రశాంత్ , తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**పాడేరు,జూలై9,ప్రభాతవార్త:**

జి.మాడుగుల మండలం వంతాల పంచాయితీ చింతగొంది గ్రామానికి చెందిన ఐషారం మత్య రాజు నిన్నా పాము కాటుకు గురై చికిత్స కోసం పాడేరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు జిల్లా ఆస్పత్రిలో చేరుకుని మత్యరాజు కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం చెప్పారు. బివైద్యులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ మరణించిన మత్య రాజు మృతదేహాన్ని వారి స్వగ్రామంలో చేర్పించే ఏర్పాట్లు చెయ్యాలని శాసన సభ్యులు విశ్వేశ్వర రాజు కోరారు.

## ప్రతి నెలా ఉద్యోగుల సమస్యల పరిష్కార వేదిక

**పాడేరు,జూలై9,ప్రభాతవార్త:**

ఈ నెల నుండి ప్రతి నేలా ఆఖరి శుక్రవారం ఉద్యోగుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని శాఖల ప్రధాన అధికారులకు సర్క్యులర్ జారీ చేస్తూ వారి వారి కింది సిబ్బందికి సమాచారం చేరవేయాలని ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ నెలలో చివరి శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## బాధితులకు అండగా ఉంటా...

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, ప్రభాతవార్త:**



అచ్యుతాపురం మండలం వెదురువాడ గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి రెండు పూరిల్లు దగ్ధమయ్యాయి. బాధితులను మంగళవారం ఎమ్మెల్యే సుందరపువిజయకుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ వారికి ధైర్యాన్ని ఇచ్చి సిలిండర్ పేలుడులో దగ్ధమైన రెండు పూరీలకు తన సొంత నిధులతో నిర్మించేస్తానని హామీ ఇచ్చారు వెదురువాడ వీఆర్వోను రేపటి నుండే పనులు ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యే అండగా ఉంటాననడంతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ ఐ కుమార్ వీఆర్వో శశి ,త్రివేణి, చోప్పా శీను, కొయ్య శ్రీను రాజేష్ జనసేన బిజెపి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణానికి జడ్పీ చైర్‌పర్సన్ శంకుస్థాపన



**ముంచంగిపుట్టు , జూలై 9, ప్రభాతవార్త:**

ఏనుగురాయి పంచాయతీ సెల్లూమ్ గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర మంగళవారం కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లిసుభద్ర మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేయాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో చాలా గ్రామాలకు తాగునీరు, రహదారుల సౌకర్యం కల్పించేందుకు గత ప్రభుత్వం విస్తృత స్థాయిలో శ్రమించిందన్నారు. వైసిపి ప్రభుత్వం శక్తి మేరకు చేసిన కృషి ఫలితంగానే ఈరోజు అనేక గ్రామాలకు రహదారి సౌకర్యం ఏర్పడిందని ఇంకా చాలా గ్రామాలకు రోడ్ల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. తన నిధులతో ఉమ్మడి విశాఖ జిల్లాలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అవసరమైన ప్రతిచోటా రహదారుల నిర్మాణం చేస్తామని, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ప్రజల కనీస అవసరాలు తీర్చడమే తన తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. సెల్లూమ్ లో డ్రైనేజీ నిర్మాణానికి జిల్లా పరిషత్ నుంచి రూ.ఐదు లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్థానిక సర్పంచ్ నరసింగరావు, , మండల పార్టీ అధ్యక్షులు పద్మారావు, జేసీఎస్ జిల్లా కన్వీనర్ అరబీరు జగబంధు, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు సన్యాసి, , వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది సంక్షేమం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

### - రెండు వారాలు కేజిహెచ్‌లో మెడికల్ క్యాంపు - పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):**



నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో నగర సివిల్, ఆర్ముడ్ రిజర్వ్ , హెూం గార్డ్ లకు కేజిహెచ్ లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. .గత నెల సుమారు 3500 మంది విశాఖ నగర పోలీసులకు పూర్తి రక్త గణన , లిపిడ్ ప్రొఫైల్, కాలేయ పనితీరు పరీక్ష, కిడ్నీ ఫంక్షన్ టెస్ట్,థైరాయిడ్ ప్రొఫైల్, పూర్తి మూత్ర విశ్లేషణ, డయాబెటిక్ ప్రొఫైల్, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. ఆయా పరీక్షలలో ఆరోగ్యం ప్రమాదభరితముగా ఉన్న సిబ్బందిని, కే.జి.హెచ్ ఆసుపత్రి వైద్యులు పరీక్షించి అవసరమైన చికిత్స, మందులు ఈ మెడికల్ క్యాంపు ద్వారా తెలియజేశారు .పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో రెండు వారాల పాటు నిర్వహించనున్న ఈ మెడికల్ క్యాంపులో మంగళవారం 49 మంది పోలీసు సిబ్బంది వైద్యులను సంప్రదించి, అవసరమైన చికిత్స, మందులు తీసుకున్నారు. 49 మందిలో ఒకరికి శస్త్ర చికిత్స చేయవలసినదిగా వైద్యులు సూచించారు.సిబ్బంది సంక్షేమం , వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం పట్ల నగర పోలీసు శాఖ అధికారులు సిబ్బంది సీపీకి ధన్యవాదాలు తెలియజేశారు.



## చురుగ్గా ఏపిటిఎఫ్ సభ్యత్వం

**నక్కపల్లి: ప్రభాతవార్త :**

ఏపీటీఎఫ్ నక్కపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నక్కపల్లి మండలంలో గల వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న జీవో నెం 117 ను రద్దు చేయాలి,సిపిఎస్ రద్దు,అమ్మకు వందనం ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకు మాత్రమే వర్తింపచేయాలి ఉపాధ్యాయుల ఉద్దేశించి ఏపిటిఎఫ్‌రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి. వెంకటపతి రాజు (వేణు ) డిమాండ్ చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ డి. కొండలరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి. శ్రీనివాసరావు, ఏపిటిఎఫ్ పూర్వ గౌరవ అధ్యక్షులు బి. సింహాచలం ,ఏపిటిఎఫ్ నక్కపల్లి బాధ్యులు వై. కృష్ణ, సీహెచ్ ప్పలరాజు, ఏ. యేసుదేవుడు, కె. సూర్యారావు,కిల్లాడ శ్రీనివాసరావు, కాకినాడ నాగేశ్వరరావు,కె. రంగ బాబు, పి. వెంకటరావు,కె. రాజేష్, ఏవివి రమణ, ఎం. కిరణ్ కుమార్,సిహెచ్. సతీష్, ఎస్. శ్రీను, కె. జగదీశ్,తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పేరుతో ఎన్ఎస్ఎస్ వాలంటీరు మొక్క నాటండి

**పాడేరు,జూలై9,ప్రభాతవార్త:**




పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన ఏక్ పెడ్ మాతాకీ నామ్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జాతీయ సేవా పథకం అధికారులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వనమి చిట్టబ్బాయి మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ప్రతి యూనిట్ ఆధ్వర్యంలో చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పి రమేష్ బాబు,జి.గౌరీ శంకర్రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్ రసూల్ సీనియర్ అధ్యాపకులు ఏ. మురళీధర్ ,పి .కోటేశ్వరరావు టీ కొత్తమనాయుడు పిడి ప్రసాద్ నాయుడు అలాగే 76వ ఏబీవీ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రముఖ్ ఎం. ఎం .ఎల్ .పాత్రుడు, జిల్లా కన్వీనర్ పి.సూర్యారావు నాగార్జున ,ఇసాక్, సింహాచలం, పంతులు, బాబు పాల్గొన్నారు.



## గొడిచెర్ల విద్యార్థిని ప్రతిభ

**( నక్కపల్లి , ప్రభాతవార్త):**

ఎన్ఎంఎంఎస్ 2023 పరీక్ష ఫలితాల్లో గోడిచెర్ల ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ చూపించారు. ఇటీవల విడుదలైన ఎన్ఎంఎంఎస్ 2023 పరీక్ష ఫలితాల్లో నక్కపల్లి మండలంలోని సత్తా చాటిని ఏకైక విద్యార్థిని గంగిరెడ్డి విజయ స్వాతి లను అభినందించారు. పాఠశాల విద్యలో మెరుగైన ప్రతిభ కనబరిచిన విషయంను ఉపాధ్యాయులు గమనించి ఆమెకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి పరీక్షలకు సన్నద్ధం చేయగా ఆమె ఎన్ఎంఎంఎస్ 2023 పరీక్షల్లో నక్కపల్లి మండలం నుంచి ఎంపికైన ఏకైక విద్యార్థినిగా గుర్తింపు పొందినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలసి అభినందించారు. ఈ నగదు పురస్కారం మొత్తంతో విజయ స్వాతి భవిష్యత్తులో విద్యా అవసరాలకు ఉపయోగించుకొని మరిన్ని విజయాలను సాధించటానికి తనకి ఎంతగానో దోహదపడుతుందని తల్లిదండ్రులు తెలిపారు. జి .జగన్నాధపురం గ్రామంకు చెందిన విజయ స్వాతి తాను ఈ విజయం సాధించినందుకు గాను ఉపాధ్యాయులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## దిమిలిలో ఎమ్మెల్యే సుందరపు పర్యటన

### కాలవలు అపరిశుభ్రంగా ఉండటంతో అధికారులపై ఆగ్రహం

ఎలమంచిలి, ప్రభాత వార్త: రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులలో పొలాలు గ్రామ ప్రజలు నాయకులు అధికారులతో కలిసి పర్యటించారు గ్రామంలో గల సమస్యలపై ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు వర్షపునీరు చేరుట కాలువలో నీటితో నిండి ఉండటంతో వెనువెంటనే కాలువల పుడిక తీయుట పనులు ప్రారంభించాలని వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలవలు ఎప్పటికప్పుడు పూడిక తీయుట పనులను చేపట్టాలని వర్షాకాలం వలన వాటిని దృష్టిలో ఉంచుకొని గ్రామాన్ని పరిశుభ్రంగా అధికారుల ఆదేశించారు. గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రజలు కూటమి నాయకులు పాల్గొన్నారు.





## స్కూలు బస్సుల పై ప్రత్యేక తనిఖీలు

**మాధవధార, ప్రభాతవార్త:**

నిబంధనలను ఉల్లంఘించిన స్కూలు బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిన్న, నేడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విశాఖపట్నంలో పలు ప్రాంతాలలో స్కూలు, కాలేజీ బస్సుల నిర్వహణ మరియు విద్యార్థుల భద్రత పై పోలీస్ వారి నేతృత్వంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది ఇందులో 15 కేసులు నమోదు అయినవి.13.06.2014 నుండి నేటి వరకు 51 కేసుల నమోదు చేసి 5 బస్సులను సీజు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికార్లు బి. రాజారావు, ఐ. మాధవి, కె. పార్వతి, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ సాగు తయారీపై విద్యార్థులకు అవగాహన

**అరకులోయ, జూలై 9, ప్రభాతవార్త :**



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం టెక్నో సర్వే వాల్ మార్ట్ ఫౌండేషన్, యు ఎస్ ఎస్ ఏ, ఎకనామిక్స్ ఆధ్వర్యంలో కాఫీ సాగు, తయారీ పై విద్యార్థులకు ఎంటర్ ప్రిన్యూర్ షిప్ శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అరకు కాఫీ కి దేశవ్యాప్త గుర్తింపు లభించిందని అన్నారు. దేశ ప్రధాని మోదీ ప్రత్యేకించి అరకు కాఫీని కొనియాడారని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ అరకు కాఫీ ఏజెన్సీ ప్రాంత ప్రత్యేక వాతావరణం పరిస్థితులలో సహజంగా పెరగడం వల్ల దీనికి ప్రత్యేక రుచి లభిస్తుందన్నారు. అరకు కాఫీ పొడి ప్రాసెసింగ్ మరియు కాఫీ తయారీలో విద్యార్థులు శిక్షణ తీసుకోవడం వలన మంచి ఉపాధిని పొందవచ్చునని తెలియజేశారు. మ్యాక్స్ లిమిటెడ్ నుంచి విచ్చేసిన అసోసియేటెడ్ కె శ్రీనివాస్ విద్యార్థులకు పిపిటి ద్వారా వివిధ రకాల కాఫీలను గురించి అరకు కాఫీ గొప్పతనం గురించి వివరిస్తూ విద్యార్థులు విద్యతోపాటు కాఫీ పంటను పండించడంలో భాగస్వాములు కావాలని అన్నారు. కాగా అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అర్థశాస్త్ర అధ్యాపకురాలు డా.లక్ష్మి, ఎన్ఎస్ఎస్ పిఓలు వై విజయలక్ష్మి, పి. నాగబాబు, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాడేరులో మంత్రి గుమ్మడి పర్యటన

**పాడేరు, ప్రభాతవార్త, జూలై 9:**

స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఈ నెల పదవ తేదీన అల్లూరి జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి సంధ్యారాణి పదవ తేదీ బుధవారం ఉదయం 06.30 గంటలకు సాలురులో బయలుదేరి రోడ్డు మార్గం ద్వారా ఉదయం 11.00 గంటలకు పాడేరు చేరుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మ. 02.10 గంటలకు పాడేరు ఐటిడిఎ గెస్ట్ హౌస్ నందు టిడిపి నాయకులతో సమావేశమవుతారు. అనంతరం సా. 04.00 గం.లకు పాడేరు నుంచి విశాఖపట్నంకు బయలుదేరి వెళ్లనున్నారని కలెక్టర్ తెలిపారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలంటూ ర్యాలీ

**అనకాపల్లి, ప్రభాత వార్త, జూలై 9 :**




మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నియమాలు పాటించాలంటూ మంగళవారం ర్యాలీ నిర్వహించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, అనకాపల్లి 10వ అదనపు జిల్లా జడ్జి ఎన్.శ్రీవిద్య, ఎం.ఎంకోర్టు మెజిస్ట్రేట్ బి.వి.విజయలక్ష్మి , ఏ.ఎం.ఎం కోర్టు మెజిస్ట్రేట్ ఏ.రమేష్ ఆధ్వర్యంలో అనకాపల్లి కోర్టు కాంప్లెక్స్ నుండి రింగ్ రోడ్ వరకు తిరిగి కోర్ట్ కాంప్లెక్స్ ప్లకార్డులతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన యాక్సిడెంట్ డేటా ఆధారంగా 3703 కేసులలో 3042 మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలలో చనిపోయారని వీరందరూ కేవలం హెల్మెట్ దరించకపోవడం వలన ఇంతమంది పౌరులు చనిపోయారని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజలు ప్రమాదాల తీవ్రత గుర్తించి ముఖ్యంగా యువత, విద్యార్దులు ద్విచక్ర వాహనంపై వెళుతున్నప్పుడు హెల్మెట్ తప్పక ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి, సురక్షితంగా ఇంటికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ శంకర రావు, పట్టణ నాయకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూర్మావతారంలో జగన్నాథస్వామి



8లో

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

అధికారులకు దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్




8లో

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం, 10 జూలై, 2024



# బీచ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి..

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



8లో

# డిఆర్ఎంతో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు భేటీ



విశాఖపట్నం,జూలై 9 ప్రభాతవార్త

వాల్తేరు డివిజన్‌లో కీలకమైన అభివృద్ధి కార్యకలాపాలతో సహా కొనసాగుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతిని డీఆర్ఎంతో కేంద్రమంత్రి కె.రామోహన్‌నాయుడు అడిగితెలుసుకున్నారు. మంగళవారం రైల్మేవ మేనేజర్ కార్యాలయంలో విశాఖ ఎంపీ శ్రీభరత్, విజయనగరం ఎంపీ కె.అప్పలనాయుడుతో కలసి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ కనెక్టివిటీ, ప్రయాణీకుల సౌకర్యాలను పెంపొందించడంలో తన నిబద్ధతను అమృత్ స్టేషన్‌లు, రైలు స్టాపేజ్‌లు పొడిగింపుల పురోగతిని మంత్రి నిశితంగా సమీక్షించారు. ప్రస్తుతం జరగుతున్న ప్రయాణీకుల సౌకర్యాల పనుల పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# పోలవరం సాధనే చంద్రబాబు ధ్యేయం

హోం మంత్రి అనిత



8లో

# జిల్లా అధికారులతో హోం మంత్రి అనిత సమీక్ష



8లో

ఉచిత ఇసుక ద్వారా

# భవన నిర్మాణ రంగం దూసుకుపోతాది..

ఉచిత ఇసుకపై వైసీపీ ఆరోపణలు అర్థరహితం -ఏపీ టీడీపీ అధ్యక్షులు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



8లో

# దూకుడు పెంచిన సీపీ శంఖబ్రత బాగ్చి

నగరంలో వాస్తవిక పరిస్థితులను స్వయంగా పరిశీలిస్తున్న వైనం -ఎమ్మార్‌పేట పోలీస్ స్టేషన్‌లో అర్థరాత్రి ఆకస్మిక తనిఖీలు -ఏ సమస్య ఉన్నా 7995095799 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలంటూ ప్రజలకు విజ్ఞప్తి



8లో



# జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ బదిలీ

ఏపి టౌన్‌షిప్ ఇనస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండిగా పోస్టింగ్ -జిల్లా కలెక్టర్‌కు జీవీఎంసీ కమిషనర్ బాధ్యతలను అప్పగించాలంటూ ఉత్తర్వులు

8లో

# రాష్ట్రంలో జగన్ దుర్మార్గ పాలన అంతం అయ్యింది..

కూటమి ప్రభుత్వం ఏర్పడడం సంతోషం : ఏపీ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథ్‌రాజు



9లో

# ప్రజలతో సీపీ శంఖబ్రత బాగ్చి ముఖాముఖి



స్థానిక సమస్యలను విన్నవించిన ప్రజలు

8లో

# తిరుమల శ్రీవారిసేవలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు



8లో

ఉచిత ఇసుక పాలసీ

# రాష్ట్ర ప్రగతికి బాట

నెరవేరనున్న పేదల సొంతింటి కల : మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్



8లో

ఉచిత ఇసుక పాలసీ పట్ల టీడీపీ నేత పోతన రెడ్డి హర్షం



8లో

తాళ్లమ్మతల్లిని దర్శించుకున్న


# ఎమ్మెల్సీ సుందరపు విజయ్‌కుమార్



8లో

# కోరలు చాస్తున్న ల్యాండ్ మాఫియా

కె.నగరపాలెంలో భూ బకాసురుడు
-రూ.4కోట్లు విలువజేసే ప్రభుత్వ స్థలం కబ్జా...! చర్యలకు వెనకాడుతున్న రెవెన్యూ అధికారులు : జిల్లా కలెక్టర్ దృష్టి సారించాల్సిందే



8లో

టౌన్ ప్లానింగ్‌లో

# మహామూదురు..!

- అక్రమాలను సక్రమం చేయడంలో దిట్ట
- మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ తాలూక అంటూ కలెక్షన్స్
- అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలకు అనుమతులు
- 10 అడుగుల రోడ్డులో భారీ నిర్మాణానికి అనుమతులు
- పచ్చదనానికి పాతరేసేలా గ్రీన్ బెల్ట్ కబ్జాకు అండదండలు
- బయటపడుతున్న అవినీతి అధికారి లీలలు



8లో

# టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నారు..

గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



8లో

అగనంపూడిలో

# యువకుడి దారుణ హత్య

వివాహేతర సంబంధమే హత్యకు కారణం : ఏసీపీ త్రినాథ్



8లో

# టౌన్ ప్లానింగ్‌లో మహా ముదురు...!



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జోన్-2 టౌన్ ప్లానింగ్ విభాగంలో ఓ అధికారి అక్రమాలను సక్రమం చేస్తూ కాసులు వెనకేసుకుంటున్నాడు. ఈయన గారు టౌన్ ప్లానింగ్ విభాగంలో చాలా ఏళ్లుగా పనిచేసి తరతరాలకు కావాల్సినంత కూటబెట్టుకొన్నాడనే ఆరోపణలైతే లేకపోలేదు. ప్రభుత్వ భూముల్లో చేపట్టే నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, పచ్చదనానికి పాతరేసే విధంగా గ్రీన్ బెల్ట్ కబ్జాలు జరుగుతున్నా అండదండలు వహించడం ఈయన గారి ప్రత్యేకత. ముఖ్యంగా జీవీఎంసీ ఖజానాకు గండి పెట్టడంలో ఆరితేరిన అధికారిగా అందరు చెప్పుకొంటారు. అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు పుట్టుకు రావడంలో ఈ అధికారి పాత్ర పుష్కలంగా ఉంటుందని సంబంధిత టౌన్ ప్లానింగ్ విభాగంలోనే చర్చించుకుంటున్నారు. టీడీఆర్‌లు లేకపోయినా నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ వాటిని సక్రమం చేస్తూ కోట్ల రూపాయలు వెనకేసుకొన్నాడని సదరు మహా ముదురు అధికారిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అన్నిటికన్నా ముక్యంగా మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ బంధువునని చెప్పుకొని ఉన్నతాధికారులు సైతం బెదిరిస్తూ విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి భారీగా ఆర్జించినట్టు తెలుస్తుంది. వీటితో పాటుగా గ్రీన్ బెల్ట్ కబ్జాలకు దండిగా సదరు అధికారి అండదండలు వహిస్తున్నాడు. రోడ్లు లేకపోయినా ఉన్నట్టుగా ప్లాన్స్ ఇవ్వడం, చిన్న రోడ్లలో గాలిలో మేడలకు అనుమతులు మంజూరు చేయడం సెడాన్ మామూలే. సెట్ బ్యాక్స్ విషయంలో చెప్పనక్కరలేదు. కోర్టు కేసుల్లో ఉన్న స్థలాలో కట్టడాలకు అనుమతులు ఇచ్చే ఘనుడుగా సదరు అదికారి పేరు గాంచాడు. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ పేరును ఇష్టానుసారం వాడి అటు ఉన్నతాధికారులను బెదిరిస్తూ మరో వైపు అక్రమ మార్కులకు సహకరించి కోట్ల రూపాయలను వెనకేసుకునట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌కు ఈయన గారు తెలుసో..లేదో..! ఎన్ని అక్రమాలు చేస్తున్నా అయ్యగారి భాగోతం బయటపడలేదు..

### 10 అడుగుల రోడ్డులో భారీ నిర్మాణానికి అనుమతులు..

మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ బంధువని చెప్పుకొని అక్రమాలకు పాల్పడుతున్న జోన్-2 టౌన్ ప్లానింగ్ అధికారి వ్యవహార శైలికి ఆనందరూ ముక్కున వేలేసుకొంటున్నారు. పిఎంపాలెం కార్ షెడ్ పరిధిలో 10 అడుగుల రోడ్డులో భారీ నిర్మాణానికి అనుమతులు ఇవ్వడంతో పాటుగా నిర్మాణం పూర్తి కావడానికి సహకారం అందిస్తున్న సదరు జోన్-2 అధికారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు గోగాడ వెంకట రమణ జీవీఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. ఓ వ్యక్తి ప్రభుత్వ రహదారి భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. ఎటువంటి ప్లాన్‌లో ఆ స్థలం లేనప్పటికీ సెట్ బ్యాక్‌ల పేరిట పది అడుగుల గల రహదారి మార్గాన్ని చూపించి అక్రమ నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదులో తెలిపాడు. పిఎంపాలెం కార్ షెడ్ దగ్గర ఉన్న తన స్థలానికి ఉత్తరం వైపు పది అడుగుల రోడ్డు ఉన్నదని, తన స్థలంనకు ఉత్తరం దిక్కున సదరు వ్యక్తికి 5 అంతస్తుల భవనం ఉన్నదన్నారు. ఆ వ్యక్తి ఇప్పుడు దక్షిణం వైపు 10 అడుగుల రోడ్డును బిల్డింగ్‌కి సెట్ బ్యాక్ కింద చూపించి ప్లాన్ తీసుకున్నాడని, ఆయనకు దక్షిణం వైపు ఒక్క అడుగు కూడా సెట్ బ్యాక్ లేదని బాధితుడు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని తాను జీవీఎంసీ అధికార్లకు పలుమార్లు విన్నవించుకున్నా జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదనే బాధితుడు ప్రభాత వార్తతో అన్నారు. తర్వాత సదరు వ్యక్తి తనను బెదిరించడంతో పిఎంపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని బాధితుడు వాపోయాడు. ఈ వ్యవహారం కోర్టులో ఉందని ప్లాన్ రద్దు చేయాలనీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ శాస్త్రికి విన్నవించుకున్నానని అయినప్పటికీ పట్టించుకోకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్న సదరు వ్యక్తికి సపోర్ట్‌గా వ్యవహరిస్తున్నారని బాధితుడు రమణ ఆరోపించారు.

### గ్రీన్ బెల్ట్ కబ్జాకు అండదండలు..!

అక్రమ కట్టడాలను సక్రమం చేసే జోన్-2 అధికారి ప్రభుత్వ స్థలాలను కూడా కబ్జాదారులకు అప్పగించడంతో సిద్ధహస్తుడు. జాతీయ రహదారికి ఆనుకుని విశాలాక్షినగర్లో ఉన్న గ్రీన్ బెల్ట్ ఆక్రమణకు గురవ్వడంలో సోదరు అధికారి పాత్ర లేకపోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాటు కోళ్లు అమ్మే ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి లక్షల రూపాయలు లంచంగా తీసుకున్నట్టు సదరు జోన్-2 అధికారిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రీన్ బెల్ట్ కబ్జాకు గురైందని మీడియా కోడై కూస్తున్నా చర్యలకు వెనకాడుతున్నప్పుడే సదరు అధికారి లంచగొండితనాన్ని గ్రహించామని ప్రజలు విమర్శిస్తున్నారు.

### హెల్త్ సిటీ ఆసుపత్రి నిర్మాణంలో భారీ ముడుపులు...

విశాఖ నగరంలోని జోన్-2, ఆరిలోవ హెల్త్ సిటీలో ఓ ఆసుపత్రి నిర్మాణంలో సదరు అధికారి భారీ ముడుపులు అందుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ బంధువని చెప్పుకు తిరిగే సదరు అధికారికి బయపడి ఉన్నతాధికారులు కూడా ఆసుపత్రి అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోలేకపోయినట్టు తెలుస్తుంది. గ్రీన్ బెల్టును సైతం కబ్జా చేసి ఆందులో ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం వెనుక జోన్-2 అధికారి పాత్ర పుష్కలంగా ఉన్నట్టు విమర్శలు లేకపోలేదు. లక్షల్లో లక్షల్లో లంచాలు తిని భారీ అక్రమ నిర్మాణానికి అండగా ఉన్నట్టు సదరు డిపార్ట్‌మెంట్‌లోనే అనుకుంటున్నారు. ఇంకా ఎన్నో అక్రమ నిర్మాణాలు ఎన్నో వాటికి జోన్-2 అధికారి సపోర్ట్‌గా ఉన్నట్టుగానే అధికారుల దృష్టి పెట్టకపోవడం వెనుక మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ బంధువని చెప్పుకోవడమే అంటున్నారు తోటి అధికారులు.. ఇప్పటికైనా జీవీఎంసీ జోన్-2లో పాతుకుపోయిన అవినీతి మహా ముదురైనా ఆ అధికారిపై కమిషనర్ సాయికాంత్ వర్మ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకొంటున్నారు.

## కోరలు చాస్తున్న ల్యాండ్ మాఫియా

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే భూ బకాసురులు రెచ్చిపోతున్నారు.. ముఖ్యంగా జీవీఎంసీ నాలుగో వార్డు, కాపులు రెవెన్యూ పరిధిలో కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్నారు. ముందు స్థలాన్ని చదును చేసి తర్వాత పునాదులు వేసి, పెద్ద నిర్మించి తర్వాత లక్షల్లోనూ, కోట్లలోనూ అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారు.. విశాఖ నగర పరిధిలో గల కాపులుప్పాడ ప్రాంతంలో జరుగుతున్న ఆక్రమణలే ఇందుకు నిదర్శనంగా చెప్పొచ్చు.. కే.నగరపాలెంనికి చెందిన ఓ వ్యక్తి ఏకంగా సుమారు నాలుగు కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. కాపులుప్పాడ రెవెన్యూ పరిధి సోమన్నపాలెంలో 312 సర్వే నెంబర్‌లో గల 1500 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారు. గతంలోరెవెన్యూ అధికారులకు అందిన ఫిర్యాదుల మేరకు ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే తర్వాత ఆ స్థలాన్ని అదే వ్యక్తి ఆక్రమించి దాంట్లో ఒక షెడ్డును ఏర్పాటు చేశాడు.. ఒకసారి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొన్న ప్రభుత్వ స్థలం మళ్ళీ కబ్జాకు గురవ్వడం వెనుక రెవెన్యూ సిబ్బంది అండదండలు ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాలుగు కోట్ల విలువ చేసే భూమి మరల కబ్జాకు గురైన సంఘటన మరలా వెలుగులోకి వచ్చింది.. అయితే ఈ విషయం రెవెన్యూ ఉన్నత అధికారులకు తెలిసినప్పటికీ వాటిని మరల సర్వే చేసి పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది.. కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థల ఆక్రమణకు గురైంది అని తెలిస్తే అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని సదరు ఆక్రమదారుడుపై కేసు నమోదు చేసి ఆ కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలి.. కానీ దీనికి విరుద్ధంగా కోట్లు చేసే ప్రభుత్వ స్థలం ఆక్రమణ జరిగినా చర్య తీసుకోకపోవడం పై రెవెన్యూ అధికారులు వెనకడుగు వేస్తున్నారు.. ఇప్పటికే ఈ వార్డులో అనేకచోట్ల భూకబ్జాలు, అక్రమ గ్రావెల్ తరలింపు, అక్రమ మండునీటి రవాణా, అనధికార నిర్మాణాలు చేపడుతున్నారంటే రెవెన్యూ అధికారులు అక్రమార్కులకు ఎంత సహకరిస్తున్నారనేది చెప్పనవసరం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.. ఇప్పటికైనా ఆర్డీఓ, ఎమ్మార్వోలు సోమన్నపాలెం 312 సర్వే నెంబర్‌లో కబ్జాకు గురైన 1500 గజాల ప్రభుత్వ స్థలాన్ని రక్షించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకొంటున్నారు..

## దూకుడు పెంచిన సీపీ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ దూకుడు పెంచారు.. ఇప్పటికే లారీ డ్రైవర్ నుండి డబ్బులు వసూలు చేసిన హార్బర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వర్మను సస్పెండ్ చేసి పోలీస్ అధికారులకు, సిబ్బందికి తనదైన శైలిలో హెచ్చరికలు జారీ చేశారు. విధుల్లో ప్రతీ ఒక్కరు క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీతో పనిచేయాలని చెప్పకనే చెప్పారు.. అలాగే నగరంలోని వాస్తవిక పరిస్థితులను తెలుసుకోవడానికి స్వయంగా ఆయనే రంగంలోకి దిగారు.. సోమవారం అర్ధరాత్రి సీపీ శంఖబ్రత బాగ్చి ఆకస్మాత్తుగా నగరంలో విస్తృతంగా పర్యటించారు. బహిరంగ మద్యపానం చేసేవారిని, డ్రంక్ అండ్ డ్రైవర్లని, వ్యభిచారంకై ఉన్న బ్రోకర్ (ట్రాన్స్ జెండర్), ఓవర్‌లోడ్‌తో ప్రయాణం చేస్తున్న ప్రయాణీకుల ఆటోను గుర్తించి కేసులు నమోదు చేశారు. అలాగే నెంబరు ప్లేట్ లేకుండా తిరుగుతున్న కొన్ని ద్విచక్ర వాహనాలను పట్టుకొని కేసు నమోదు చేశారు. ప్రజలు దొంగను పట్టుకొని నిర్భందించారని 7995095799 నంబరుకు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని దొంగను అరెస్టు చేశారు. పర్యటనలో ఆఖరిగా మహారాణి పేట పోలీసు స్టేషన్‌ను సీపీ ఆకస్మికంగా సందర్శించారు. సిబ్బంది విధుల నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. స్టేషన్ జనరల్ డైరీలో తన విజిటింగ్ హవర్స్‌ను నోట్ చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ విశాఖ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రజలందరూ 79950 95799 నంబరును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి సమాచారం తెలిసినా తెలియజేయాలని చెప్పారు. ఎవరైనా పోలీసులు పట్టించుకోవడం లేదన్నా, లంచం అడిగినా లేదా తీసుకున్నా వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుంటాయన్నారు. నగర పోలీస్ కమిషనర్ దూకుడు పెంచడంతో అడపాదడపా నేరాలు చేసేవారితోపాటు, ప్రొఫెషనల్ క్రిమినల్స్, భూ కబ్జాదారులు గజగజ వణికిపోతున్నారు. మరోవైపు అవినీతి పోలీస్ సిబ్బంది వెన్నుల్లో కూడా వణుకు మొదలైంది..

## బీచ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి..

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

కోస్టల్ బ్యాటరీ నుండి ఆర్కే బీచ్ వరకు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్‌మెంట్) కె.ఎస్.విశ్వనాథన్ ఇతర అధికారులతో కలిసి బీచ్‌రోడ్‌లోని కోస్టల్ బ్యాటరీ నుండి ఆర్కే బీచ్ వరకు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ నగరానికి వచ్చే అవకాశం ఉన్నందున ఆయన కోస్టల్ బ్యాటరీ వద్ద ఉన్న హెలీప్యాడ్ పరిసరాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాలలోను, బీచ్ పరిసరాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్‌ను, నాల్గవ జోన్ జోనల్ కమిషనర్ ప్రసాద్‌రావులను ఆదేశించారు. ముఖ్యంగా రోడ్లపై గుంతలు లేకుండా చూడాలని, రోడ్లను అందంగా తీర్చిదిద్దాలని ప్రధాన ఇంజనీరు రవి కృష్ణరాజు, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజులను ఆదేశించారు. అలాగే పరిసరాలలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని సెంటర్ మీడియన్‌లలో, సైడ్ మీడియన్‌లలో, బీచ్ గార్డెన్లలో అవసరమైన చోట కొత్త మొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దాలని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డా.నరేష్‌కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ పి.వి.వి.సత్యనారాయణ రాజు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఆర్టికల్చర్ ఎం.దామోదరరావు, సహాయ వైద్యాధికారి డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట

అనకాపల్లి, జూలై 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభిందనీయమని ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోపే అమలుకు తీసుకురావడం దేశ చరిత్ర లోనే ప్రప్రదం అని సాండ్ పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేయడం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందని నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉండడమే తెలుగుదేశం విధానమని ఎంతో పారదర్శకంగా ముందుచూపుతో సాండ్ పాలసీని రూపొదించడం చంద్రబాబునాయుడుకే దక్కిందని మాజీఎమ్మెల్సీ బుద్ధనాగజగదీష్ అభినందించారు. గత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫీయాని నడిపించి ఒక్క ఇసుక కంభకోణం ద్వారానే 50వేల కోట్లకు పైగా కొల్లగొట్టారని వైసీపీ నేతలు స్వయంగా ఇసుకాసుర అవతారం ఎత్తి దోచుకున్నారని అన్నారు. పేదల ఇల్లు కట్టుకోవడానికి 5లక్షల ఖర్చు అయితే అందులో ఇసుక కొనడానికి మూడు లక్షల ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదని గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేసారని అన్నారు. జగన్ బినామీ సంస్థ జేపీ వెంచర్స్ కు చెల్లించాల్సిన మొత్తం నుంచి 800కోట్లు ప్రజాధనాన్ని దారా దత్తం చేశారని వైసీపీ నేతలు మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇల్లు కట్టొచ్చుంటే వారి అవినీతి ఏ స్థాయిలో అవినీతి చేశారో అర్థం చేసుకోవచ్చుని అన్నారు.అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిస్తూ రాష్ట్ర ప్రజల ప్రగతి ధేయంగా ఆ పాలసీ రూపొందించడం దీనిపై నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు హైకోర్టు ఎన్టీటీ నిబంధనలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ దెబ్బతినకుండా ఉచిత ఇసుక చంద్రబాబునాయుడు అందిస్తారని జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు. జిల్లాల స్థాయి లో సాండ్ కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆర్టీవోలు మైనింగ్ అదికారులు నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. ఈ ప్రతికా విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి కొట్ని రామకృష్ణ దొర, జిల్లా కార్యదర్శి మళ్ళ గణేష్ భవన నిర్మాణ కార్మికుల గౌరవ అధ్యక్షుడు సాలపు నాయుడు 83వ డివిషన్ కార్యదర్శి మల్ల శివన్నారాయణ, తెలుగు యువత నాయకులు పిల్లా తారకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

ఎలమంచిలి, జూలై 9, ప్రభాతవార్త

ఎలమంచిలి మండలం పురుషోత్త పురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొలకలూరు విజయబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ తాళ్లమ్మ తల్లిని దర్శించుకొని మొక్కు తీర్చుకున్నారు. మండలంలోని ప్రజలు అభిమానలు అమ్మవారి ఆలయం ఆవరణలో విజయోత్సవ ఏర్పాటు చేయడం తాళ్లమ్మ తల్లి ప్రభలమైన తల్లిని కొర్కెలు తీర్చే కలప వల్లనే ఇక్కడ ప్రజలు నన్ను మంచి మనసుతో ఆదరించాలని వీరికి ఎప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.పురుషోత్తం గ్రామంలోని ప్రజలు సుందరపు విజయ్ కుమార్‌కు అఖండ స్వాగతం పలికారు. జనసేన తెలుగుదేశం బిజేపీ నాయకులు భారీగా తరలివచ్చారు.

## పోలవరం సాధనే చంద్రబాబు ధ్యేయం : హోం మంత్రి అనిత

నక్కపల్లి, జూలై 9, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్టు సాధనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని హోం మంత్రి వంగల పూడి అనిత అన్నారు. మంగళవారం ఆమె జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి ఎస్ రాయవరం మండలం దార్లపూడి సమీపంలో పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాయిల్‌ను పరిశీలించారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 11న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉమ్మడి విశాఖ జిల్లాలో పర్యటిస్తారని తెలిపారు. పర్యటనలో భాగంగా పోలవరం లెఫ్ట్ మెయిన కెనాయిల్ ను సీఎం పరిశీలిస్తారని అన్నారు. పోలవరాన్ని పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలనేది ప్రభుత్వ సంకల్పమని ఆ దిశగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. అప్పుడు ఇప్పుడు కూడా పోలవరం ప్రాజెక్ట్ కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు పని చేస్తున్నారని అతి తొందరలలో పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అవుతుందని తెలిపారు. రాజధానితో పాటు పోలవరం ప్రాజెక్ట్‌పై దృషి సారించడమే కాకుండా ప్రధాన మంత్రి మోదీని సమాయ సహకారాలు కోరడం జరిగిందని కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించడం శుభపరి ణామమని అన్నారు. 11నఉదయం విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి సీఎం హెలిక్యాప్టర్‌లో దార్ల పూడి చేరుకుంటారని అనంతరం భోగాపురం ఎయిర్ పోర్టు పనులను పరిశీలిస్తారని తెలిపారు. భోగా పురం నుంచి విశాఖపట్నం చేరుకొని విశాఖలో పలు కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబునాయుడు పాల్గొం టారని తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ అధికారలు పాల్గొన్నారు.

## కూర్మావతారంలో జగన్నాథస్వామి

విశాఖపట్నం,జూలై 9 ప్రభాతవార్త

శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రలో భాగంగా మంగళవారం స్వామివారు కూర్మావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్థానిక టర్నర్ సత్రంలో జరుగుతున్న శ్రీ జగన్నాథస్వామివారి రథోత్సవాల్లో భాగంగా శ్రీస్వామివారు వివిధ అవతారాలల్లో దర్శినం ఇస్తున్నారు. తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ స్వామివారిని దర్శించుకొని విశేష పూజల్లో పాల్గొన్నారు. సాంస్కృతి కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ అధికారి టి.రాజగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## ఉచిత ఇసుక ద్వారా భవన నిర్మాణ రంగం దూసుకుపోతాది..

గాజువాక, జూలై 9, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక పాలసీ వలన భవన నిర్మాణ రంగం ఊపందుకుందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే పలా ల్లశ్రీనివాసరావు అన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత ఇసుక విధానం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పాత గాజువాక పార్టీ కార్యాలయం వద్ద కూటమి నేతలతో కలిసి భవన కార్మికులకు మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రయోజనార్థం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు మంచి నిర్ణయాన్ని తీసుకున్నారని దీనిపైనా వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తుందని ఆరోపించారు. ప్రజలకు మేలు కలిగే నిర్ణయాలను హేళన చేయడం మానుకోవాలని వైసీపీ నేతలకు హితవు పలికారు. ఇప్పుడిప్పుడే ఈ పాలసీ అమలులోకి వచ్చిందని దశలవారీగా ప్రజలకు చేరువ అవుతుంది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో రాష్ట్రం పరుగులు తీయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రయోజన నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు జనసేన నేతలు గడసాల అప్పారావు, గంధం వెంకటరావు నియోజకవర్గం ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్ పల్లా మొల్లి ముత్యాలనాయుడు అనంతలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక పాలసీ పట్ల హర్షం వ్యక్తం చేసిన పోతనరెడ్డి

విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు చేయడం పట్ల టిడిపి పోతన రెడ్డి, హర్షం వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని అనతి కాలంలో నే కూటమి ప్రభుత్వం నెరవేర్చడం పట్ల సంతోషం వెలిబుచ్చారు. గత ప్రభుత్వ చేసిన ఇసుక దోపిడీని ఈ ప్రభుత్వం తొలగించిందని ఒక ప్రకటనలో చెప్పారు. జగన్ సర్కార్ ఇసుక దోపిడీకి పాల్పడి జగన్, అతని అనుచరులు కోట్లాది రూపాయల ధనాన్ని దోచుకున్నారని విమర్శించారు. విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దోచుకోని కోట్లాది రూపాయులు సంపాదించి సామాన్య మధ్య తరగతి ప్రజల నడ్డి వరిచారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం అమలు చేసిన ఇసుక పాలసీ వలన రాష్ట్రంలో నిర్మాణరంగం కుప ్పకూలిపోయందని పోతన రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా ఎందరో భవన నిర్మాణ కారి ్మకులు ఉపాధి కోల్పొయి ఎన్నొ అవస్థలు పడ్డారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక పాలసీ అమలు చేసి తిరిగి రాష్ట్రంలో నిర్మాణ రంగానికి నూతన ఉత్తేజం తీసికొచ్చారని కొనియాడారు. రాబోయే రోజుల్లో నిర్మాణరంగం మరింత దూసుకుపోయి ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పించడం ఖాయమన్నారు. ఈ పాలసీని కూటమి ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తుందని చెప్పారు. ప్రతి రోజుఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఇసుక నిలువ కేంద్రాలు పనిచేస్తాయనితెలిపారు. ఉచిత ఇసుక పొందగోరే వారు డిపోలకు వెళ్లి తమ ఆధార్ ఫోన్ నెంబర్ అడ్రస్ వాహనం నెంబర్ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. ఇసుక లోడింగ్ రవాణా ఫీజును ఆన్లైన్లోనే చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. గతంలో ఇసుకను అడ్డం పెట్టుకొని ధనాన్ని దోచుకున్న వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీని తప్పుపట్టడాన్ని తీవ్రంగా ఖండించారు ఇప్పటికే ప్రజా గ్రహంతో ప్రతిపక్ష స్థాయిని కూడా కోల్పొయిన వైసీపీ నేతలకు బుద్ధి మారలేదని విమర్శించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తున్న ప్రతిదీ తప్పుపడుతూ వైసీపీ నేతలు విమర్శించడం పట్ల పోతన రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతల తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## అగనంపూడిలో యువకుడు దారుణ హత్య

గాజువాక, జూలై 9, ప్రభాతవార్త

అగనంపూడిలో దారుణ ఘటన చోటుచేసుకుంది సోమవారం రాత్రి 10గంటల దాటాకసిగ్నల్ జంక్షన్ వద్ద ఓ యువకుడిని మాటువేసి దారుణంగా హత మార్చారు. దువ్వాడ పోలీస్టేషన్ పరిధిలో ఈ సంఘటనపై గాజువాక ఏసీపీ త్రినిథ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మల్కాపురం ప్రాంతానికి చెందిన క్యాబ్ డ్రైవర్ దొడ్డి సూర్య కిరణ్ (25) డిసెంబర్ 21న శ్రీనగర్ ప్రాంతానికి చెందిన ప్రమోద్ మేఘన పపులేటి (23) అనే యువతిని ప్రేమించి అన్నవరంలో పెళ్లి చేసుకొని ఆమె గర్భవతి కావడంతో గాజువాక అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించాడు. ఈనెల 1న ఒక ఆడ బిడ్డకు జన్మ నిచ్చింది. అయితే విషయం తెలుసుకున్న మృతుడి భార్య తల్లి ఆసుపత్రికి రావడంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో అల్లుడు దొడ్డి సూర్యకిరణ్ అడ్డును తొలగించాలని ఆలోచనలతో అత్త సుజాతతో చనువుగా ఉన్న గంగవరం ప్రాంతానికి చెందిన కోర్లయ్యకు చెప్పడంతో అగనంపూడి జంక్షన్ వద్ద మాటు వేసి హత్య చేసాడు. స్థానికులు సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న దువ్వాడ పోలీసులు మృతుడిని పోస్ట్ మార్టం నిమిత్తం కేజిహెచ్‌కు తరలించారు. నేరం అంగీకరించనందు వలన హత్య చేసిన కోర్లయ్యను ఆదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, హత్యకు వివాహేతర సంబంధం కారణమని గాజువాక సౌత్ సబ్‌డివిజన్ ఏసీపీ త్రినాధ్ తెలిపారు.

## టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలు సంతోషంగా వున్నారు..

విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త

టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు వేపాడు చిరంజీవి రావు అధ్యక్షతన మంగళవారం జరిగింది.పల్లా మాట్లాడుతూ కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇచ్చే పార్టీ టీడీపీ మాత్రమేనని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఇటు ప్రజలు అటు కార ్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారని ఎవరు కూడా ఇంకా అటువంటి ఇబ్బందులు పడకూడదని జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృఢ నిశ్చయంతో ఉన్నారని అన్నారు. అధికారంలో లేపనప్పుడు ప్రతి కార్యకర్త కూడా కష్టపడి పనిచేసి అధికా రులకు తీసుకురావడానికి కృషి చేసిన కార్యకర్తలు అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలు దూరం అవుతున్నారని ఇప్పుడు ఆ పరిస్థితి రాకూడదని కార్యకర్తలు ప్రభుత్వంలో భాగస్వాములు చేయడానికి నామినేటెడ్ పదవులు ద్వారా వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని చెప్పారు. ప్రధానంగా ఉత్తరాంధ్రకి ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రం ఆధోగతి పాలయింది. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పది సంవత్సరాలైనా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఉండాలని అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేసి ప్రజలు కళ్ళలో ఆనందం చూడాలి అని అన్నారు. విశాఖ భరత్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అతిపెద్ద నగరం విశాఖ ఇక్కడ అనేక స్థానిక సమస్యలు రైల్వే జోన్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ సమస్యలను పరిష్కరించడానికి కలిసి కృషి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నీర్వర్యం చేసి అర్థిక వనరులు లేకుండా చేసేసారని చెప్పారు.

## తిరుమల శ్రీవారి సేవలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు

విశాఖపట్నం, జూలై 9,ప్రభాతవార్త

విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పద ్మజ దంపతులు తిరుమలలో ప్రోటోకాల్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సతీమణి పద ్మజ పుట్టినరోజు సందర్భంగా వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకుని దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదములు అందజేశారు. అనంతరం గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణ కుటుంబ సభ్యులు స్నేహితులు, సమక్షంలో కేక్ కట్ చేసి పద్మజకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

విశాఖపట్నం,జూలై 9 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 11న జిల్లాకు రానున్న నేపథ్యంలో ఆయన పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత జిల్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం అనం తరం తొలిసారిగా ముఖ్యమంత్రి విశాఖకు విచ్చేస్తున్నారని ఆయన పర్యటన ఏర్పాట్లలో ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని స్పష్టం చేశారు. కొందరు అధికారుల్లో నిర్లప్తత ధోరణి కనిపిస్తుందని దాని విడనాడి స్వంతకార్యక్రమంలా భావించి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సీఎం సన్నాహక ఏర్పాట్లుపై మంగళవారం సాయంత్రం మెడ్‌టెక్‌జోన్ సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హకేంధిర ప్రసాద్ పోలీసు కమిషనర్ శంకబ్రత భాగ్చి,జాయింట్ పోలీసు కమిషనర్ డా.కె.ఫక్కీరప్ప జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మలతో కలిసి జిల్లా అధికారులతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖపట్నం ప్రాంతమంటే సంతోషాలకు, ఆనందాలకు నిలయమని ఇక్కడ మౌళిక వసతులు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ ప్రాంతమంటే ముఖ్యమంత్రికి చాలా ఇష్టమని అందుకే దీనిపై సీఎం ప్రత్యే దృష్టి సారించారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు గావించాలని పటిష్ట భద్రతను ఏర్పాటుచేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భోగాపురం నుంచి 11వ తేదీ మధ్యాహ్నం 1.45 గంటలకు స్టీల్ ప్లాంట్ లోనిమెడ్ టెక్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు చేరుకుంటారన్నారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 3.30గంటలవరకు సీఐఐ ఆధ్వర్యంలో జరిగే జాతీయ మండలి సదస్సు లోపాల్గొంటారని అన్నారు. 3.30గంటల నుంచి 4.30 గంటల వరకూ మెడ్ టెక్ ఉద్యోగులతో ముఖాముఖి అనంతరం అదే ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రెండు మందులతయారీ యూనిట్లను ప్రారంభిస్తారని తెలిపారు. తదుపరి ఎయిర్ పోర్ట్ కు చేరుకుని సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటలవరకు ఎయిర్ పోర్ట్ లాంజ్‌లో విశాఖలో మౌళిక వసతుల కల్పనలో భాగంగా మెట్రో రైలు, ఎన్.హెచ్‌ఏఐ, విఎంఆర్డీఏ, జీవీఎంసీ, తదితరులు విభాగాలు, జిల్లా అధికారులతో సమీక్షించి విజయవాడకు బయలుదేరి వెళ్తారని కలెక్టర్ హోమ్‌శాఖ మంత్రికి వివరించారు. జిల్లా అధికారులందరూ వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని పర్యటన చివరి వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ జాయింట్ కలెక్టర్ కె.మయూర్‌అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారులు డి.హుస్సేన్ సాహెబ్, ఎస్.భాస్కర్ రెడ్డి, జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, ఆర్‌అండ్ బి.ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజినీర్లు కె.కాంతిమంతి,ఎల్.మహేంద్రనాథ్, జెడ్పీ ముఖ్యకార్య నిర్వాహణ అధికారి ఎం.పోలినాయుడు ఇతర జల్లా పోలీసు అధికారులు మెడ్ టెక్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులతో హెూం మంత్రి అనిత సమీక్ష

అనకాపల్లి, జూలై 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ఈ నెల 11న ఉమ్మడి విశాఖ జిల్లాలో మొదటిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో రాష్ట్ర హెూమ్ శాఖామాత్యులు వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి.మురళీకృష్ణ, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విజయభాస్కర్, అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ, నర్సీపట్నం ఆర్డీవో జయరాం, అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవిందు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, ఇరిగేషన్, రోడ్ల, భవనాలు, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలతో సీపీ శంఖబ్రత బాగ్చి ముఖాముఖి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పోలీసులతో ప్రజలకు సత్సంబంధాలను మెరుగుపరచడానికి నగర్ పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రాత బాగ్చి ప్రజలతో ముఖాముఖి అనే కార్యక్రమానికి రూపకల్పన చేసి ఆచరణలో పెట్టిన సంగతి తెలిసిందే. మంగళవారం రాత్రి గాజువాక స్టేషన్ పరిధిలోస్వతంత్ర నగర్, మందల కోలని ప్రాంతాల ప్రజలకు డంపింగ్ యార్డు ప్రక్కన ప్రజలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో స్థానికులు తమ సమస్యలను సిపికి విన్నవించారు. దొంగల బెడద ఎక్కువగా ఉందని తెలుపగా, సిపి ఆయా ప్రాంతాలలో బీట్‌లు పెంచుతామని, వాలంటీర్లను కాపు కాయడానికి ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాత్రి పూట లైటింగ్ సరిపడినంత లేదనీ, లైట్లు సరిపడినన్ని అమర్చమని కోరారు. దీనికి సిపి స్పందిస్తూ లైటింగ్ మెరుగు పరచడానికి జి.వి.ఎం.సి వారికి తమ ప్రతిపాదన పంపి, వీలైనంత తక్కువ సమయంలో లైటింగ్ ఏర్పాటు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భద్రతా ప్రమాణాలు పెరిగే విధంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయమని కోరారు. సిపి స్పందిస్తూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుకు తగు ప్రణాళికా రూపొందించి లోకల్ స్టేషన్ ఎస్.హెచ్.ఓతో ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. కోలనీ చుట్టుపక్కల ఉన్న పొదలను తొలగించమని కోరగా, జి.వి.ఎం.సి వారి సహకారంతో చుట్టుపక్కల ఉన్న పొదలను తొలగిస్తామని సిపి తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం ఎక్కువగా ఉందని అదే విధముగా గాంబ్లింగ్, కోడి పందాలు జరుగుతాయని వాటిని అరికట్టమని కోరాగా, సిపి మాట్లాడుతూ వీటిపై తక్షణం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి వాటిని పూర్తిగా అరికట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా స్థానిక స్కూల్, కాలేజి విద్యార్థులకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో సిపి మాట్లాడుతూ 7995095799 నంబరును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి సమాచారం కలిగి ఉన్నా, ఎవరైనా పోలీసులు పట్టించుకోవడం లేదన్నా, లంచం అడిగినా లేదా తీసుకున్నా ఎటువంటి సమస్యలు ఉన్నా సదరు నంబరు సమాచారం తెలియజేయాలని తెలిపారు.

## జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ బదిలీ

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ సాయికాంత్ వర్మను బదలీ చేస్తూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ టౌన్ షిప్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీగా సాయికాంత్ వర్మకు పోస్టింగ్ ఇచ్చారు. అలాగే జీవిఎంసి కమిషనర్ బాధ్యతలను జిల్లా కలెక్టర్‌కు అప్పగించాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు. జీవీఎంసీ కమిషనర్‌గా సాయికాంత్‌వర్మ గత ఏడాది ఏప్రిల్ 13న బాధ్యతలు స్వీకరించారు. ఆయన నగరంలో రోడ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, కూడళ్ల అభివృద్ధి, గెడ్డల ఆధునికీకరణపై ప్రధానంగా దృష్టిసారించారు. అలాగే విశాఖ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్ది ప్రజల మన్ననలను పొందారు. అదే సమయంలో గత ప్రభుత్వంలో వైసీపీ నేతల ఆదేశాలను శిరసావహించే వారని ఆరోపణలు ఉన్నాయి. అందుకే సాయికాంత్ వర్మను కీలకమైన జీవీఎంసీ కమిషనర్ పోస్టులో ఉంచకూడదని కూటమి నేతలు రాష్ట్ర ప్రభుత్వంలో పెద్దలను కోరారనీ, అందువల్లే ఆయన్ను బదిలీ చేసినట్టు సమాచారం. ఇదిలా ఉండగా ఏపీ టౌన్ షిప్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీ ఉండి బదిలీ కాబడిన సీహెచ్ శ్రీధర్ త్వరలో జీవిఎంసీ కమిషనర్‌గా రాబోతున్నారని అభిప్రాయాలు వ్యక్తం అవుతుండగా మరోవైపు జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ విశ్వనాథ్‌ను జీవిఎంసీ కమిషనర్‌గా నియమించే అవకాశాలు ఉన్నాయని కొందరు చర్చించుకొంటున్నారు.

# ఓక్స్ ఓవర్సిస్ ఆధ్వర్యంలో 10న గైడెన్స్ ప్రోగ్రామ్

## విదేశీ వైద్య విద్యలోవిద్యార్థులు రాణించేందుకు అవగాకాశం



విశాఖపట్నం జూలై 9, ప్రభాతవార్త

వైద్య విద్యలో విదేశాల్లో రాణించే వైద్య వృత్తిలో విదేశాల్లోఉన్నతమైన స్థానాన్ని సాదించేందుకు విద్యర్ధుకు అన్నిమార్గాలు సూచించేందుకు ఓక్స్ ఓవర్సిస్ ఉద్యూ కేషనల్ కన్సల్టెన్సీ కృషి చేస్తుందని సీనియర్ కౌన్సులర్ మల్లికార్జున ధనరాజ్‌లు తెలిపారు. ఈసందర్భంగా ద్వారకాన గర్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తల్లిదండ్రులకు వారి పిల్లలవిదేశీ విద్యలో ఎంబిబిఎస్ చదువుకు కావలసిన అర్హతు తెలియజేసేందుకు వోక్స్ ఓవర్సిస్ ఎడ్యుకేషన్ బుధవారం సంస్థ ఎంబిబిఎస్ గైడెన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో బెస్ట్ వెస్ట్ హోటల్ లో బుధవారం ఉదయం 11గంటల నుంచి 5గంటలవరకు ఉంటుందన్నారు. గైడెన్స్ ప్రోగ్రామ్‌లో యునైటడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎక్కమినేషన్ (యుఎస్ఎంఎల్ఈ ) ప్రోసెస్‌తో పాటు నెదరేలండ్ రష్య, తో పాటు ఇటలీ ఉచిత ఎంబిబిఎస్ ప్రవేశం కోసం తెలియజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని విదేశీ విద్యకు ప్రయత్నం చేసే తల్లిదండ్రులు విద్యార్థులు సద్వినియోగంచేసూోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ ఎండి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిపి ద్వారక తిరుమలరావుకి అభినందనలు తెలిపిన ఎన్ని శ్రీనివాసరావు



విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త

డిజిపి ద్వారక తిరుమలరావుని మంగళగిరి వారి కారా ్యలయంలో కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎన్ని శ్రీనివాసరావు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బిసి కులాల పైన జరిగిన దౌర్జనా ్యలు, హత్యలు మానభంగాలు మరల పునరవృత్తం కాకుండా శాంతి భద్రతలు కాపాడాలని కోరారు. నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణకు మారుపేరైన ద్వారక తిరుమలరావును రాష్ట్ర డిజిపిగా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్‌కి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ని శ్రీనివాస్‌రావు, కేశన, శంకరరావు, రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# క్వీన్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో జూనియర్ మోడల్ విన్నర్స్ సక్సెస్ మీట్




విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త

క్వీన్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో జూనియర్ మోడల్ సీజన్ 4 ఫైనల్స్ ఇటీవలే విశాఖలో ఘనంగా జరిగాయి ఎమ్. ఉషారాణి నిర్వహణలో జరిగిన ఈ పోటీలకు విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా పోటీలో గెలిచిన చిన్నారులతో కలసి ప్రముఖ ఈవెంట్ ఆర్గనైజర్ ఉషారాణి మీడియా సమావేశం మంగళవారం ద్వారకానగర్ లోని పబ్లిక్ లైబ్రరీలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మీడియాతో మాట్లాడుతూ చదువుతోపాటు పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో భాగంగా ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మూడు కేటగిరీల్లో నిర్వహించిన ఈ పోటీల్లో 120మంది పిల్లలు పాల్గొన్నారని చెప్పారు. వీరిలో ఫైనల్స్ కు 50మందిని ఎంపిక చేసామన్నారు. జూనియర్ కేటగిరి 1లో లాలిత్య సమ్మోహణ మొదటి బహుమతి , భవిష్య మొదటి రన్నర్, వై హర్షిని రెండవ రన్నర్‌గా గెలిపిపొందరన్నారు. సీనియర్ కేటగిరి 1లో షేక్ రోషిణీ విన్నర్‌గా గెలుపొందగా ఎస్ చైత్ర సంజన రెండు మూడు స్థానాల్లో నిలిచారన్నారు. అంతేకాకుండా స్పెషల్ కేటగిరిలో వి కృష్ణ రియాన్స్ జూనియర్ సభ టైటిల్ గెలిచారన్నారు. ఈసందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# విద్యార్థుల సమస్యలపట్ల ఏబీవీపీ నిరంతర పోరాటం



ఆనందపురం, జూలై 9, ప్రభాతవార్త

విద్యార్థుల సమస్య పట్ల ఏబీవీపీ రాజీలేని పోరాటం చేస్తుందని రాష్ట్ర ఎస్ఎఫ్‌డికో కన్వీనర్ అచ్చిబాబు చెప్పారు. ఆనందపురం గాయిత్రి డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పతాకావిష్కరణ చేసిన అయన మాట్లాడుతూ జాతి పునర్నిర్మాణములో విద్యార్థులదే కీలకపాత్ర అన్నారు. ఆర్ఎస్ఎస్ విశాఖ నగర సహ్ కార్యవాహకుడు తమ్మిన నర్సింగరావు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా గుర్తింపు పొందిన ఏబీవీపీ విద్యార్థుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. యువతలో జాతీయ భావం పెంపొందిస్తూ నవ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తుందని వివరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆర్ఎస్ఎస్ కన్వీనర్ రవి, కాలేజ్ డైరెక్టర్ దుక్క అప్పలరాజు, తెలుగు పండిట్ బంటుపల్లి సత్యనారాయణ ఆర్ఎస్ఎస్ బాగ్ కన్వీనర్ వెంకటేశ్, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఆనందపురం, జూలై 9, ప్రభాతవార్త

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి చెప్పారు. మండలంలోని కుసులువాడ పంచాయతీ చిన్నయ్యపాలెంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి నిల్వలు వలన దోమలు వ్యాప్తి పెరుగుతుందని చెప్పారు. నీటిని నిల్వ చేసే కుండీలు ట్యాంకులు, డ్రమ్ములపై పూర్తిగా ఉండేటట్లు మూతలు పెట్టాలన్నారు. దీనివలన నిల్వ ఉన్న నీటిలోకి దోమలు చేరకుండా ఉండవచ్చని ఆరోగ్య వర్కర్లు వివరించారు. జ్వరాలు, విరోచనాలు సంభవిస్తే దగ్గర్లో ఉన్న వైద్య సిబ్బంది ఇంటింటికివెళ్లి నీటి నిల్వలు ఉన్న పాత్రలను పరిశీలించి దోమల లార్వాలను నిర్మూలించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా 25మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు కృష్ణమోహన్ ఏఎన్ఎం దేవి, ఎంఎల్‌హెచ్‌పి స్వర్ణలత, ఆరోగ్య కార్యకర్తలు తారకేశ్వర్ మోహన్ పాల్గొన్నారు.


# స్టూడెంట్స్ కిట్స్ పంపిణీలో అవకతవకలు జరిగితే చర్యలు



ఆనందపురం, జూలై 9, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందించిన స్టూడెంట్ కిట్స్‌ను విద్యార్థులకు సకాలంలో సరఫరా చేయడంలో అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రత్యేక తనిఖీ అధికారి ఎస్. కల్పన హెచ్చరించారు. మండలంలోని నేలతేరులో ఉన్న కేజీబీవీలో ఏర్పాటు చేసిన స్టూడెంట్ కిట్స్ స్టాక్ పాయింట్‌ను ఆమె మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉచిత విద్యలో భాగంగా కిట్స్‌ను కూడా ప్రభుత్వం అందిస్తోందన్నారు. అందులో గల అన్ని వస్తువులు పుస్తకాలు ప్రతి విద్యార్థికి అందాలన్నారు. ఈమేరకు అక్కడ గల కిట్స్ స్టాక్ రిజిస్టర్ కంపెనీ రిజిస్టర్ ని తనిఖీ చేసి సక్రమంగా ఉండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. కిట్స్ వస్తువులలో ఏమైనా లోపాలు తలెత్తితే తమకు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా కేజీబీవీలో కొత్తగా ప్రవేశం పొందిన విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్‌ని అందజేశారు. ఆమె వెంట సమగ్ర శిక్ష అభియాన్ ఏపీవో అప్పలనాయుడు, ఎంఈఓ నాగేశ్వరరావు, ఎమ్మార్సీ సిఆర్ పిలు, విద్యాశాఖ సిబ్బంది ఉన్నారు.

# హైరిస్క్ గర్భిణిలు ప్రత్యేక వైద్య సేవలు



ఆనందపురం, జూలై 9, ప్రభాతవార్త

హైరిస్క్ గల గర్భిణిలు వైద్యాధికారుల చొరవ ప్రత్యేక వైద్య సేవలు తీసుకొని జాగ్రత్త పడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత ఉన్నవారు ఐరన్ మాత్రలు పౌష్టికాహారం తప్పకుండా తీసుకోవాలన్నారు. గర్భం దాల్చిన 6నెల నుంచి ప్రతినెల వైద్యాధికారులతో తనిఖీలు చేయించుకుని మందులు వాడితే సుఖ ప్రసవం జరుగుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో భీమిలి ఐసిడిఎస్ పిఒ శ్రీదేవి, సామాజిక ఆరోగ్య అధికారి సాంబమూర్తి పాల్గొన్నారు.



పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చిని బీసీ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొసూరు శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి నాలుగు సింహాలు జ్ఞాపికను ఇవ్వడం జరిగింది విశాఖపట్నం ప్రభాతవార్త

# ప్రభుత్వ పాఠశాలలో విద్యా కిట్లు పంపిణీ

ఆరిలోవ, జూలై 9, ప్రభాతవార్త



స్థానిక 9వ వార్డు విశాలాక్షినగర్ సంజీవ్‌నగర్‌కాలనీలో ఉన్న జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలు మేరకు వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, స్కూల్ యూనిఫారమ్స్, పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యం, బుడుమూరి భూలక్ష్మి, నల్ల ఈశ్వర్‌రావు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కెమికల్ విద్యార్థులకు ఉపకార వేతనాలు



మధురవాడ, జూలై 9, ప్రభాతవార్త

ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ విద్యార్థులు రూ. 3.5లక్షల కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఏఐసీటీఈ సంస్థ అందించే ప్రగతి ఉపకార వేతనాలకు ఎంపికయ్యారు. ఒక్కో విద్యార్థికి ఏడాది కి రూ. 50వేల చొప్పున మూడేళ్లపాటు అందుతుంది. బి రాజ్యశ్రీ, ఎం స్నేహారిక, కె చాందిని, వై లక్ష్మీ, బి రోహిత, పి కస్తూరి స్వర్ణలత, కె చేష్టలు ఈ ఉపాకార వేతనాలకు ఎంపియ్యారు. వీరంతా కెమికల్ పెట్రోకెమికల్ అయిల్ టెక్నాలజీ బ్రాంచీల్లో చదువుతున్నారు. ఈసందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె వి రమణవిద్యార్థినులను అబినందించారు. ఈకార్యక్రమంలో విభాగాధిపతులు డాక్టర్ బి వి లక్ష్మణరావు, సిహెచ్ జయప్రకాష్‌రెడ్డి, డి దామోదర్, డాక్టర్ ప్రశాంతకుమారి, నోడల్ అధికారి పి కృష్ణారెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాలుగు సంవత్సరాలుగా మరమత్తులకు నోచుకోని చేతి పంపు

## నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం



చింతూరు జూన్ 09 ప్రభాతవార్త

చింతూరు ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న చేతి పంపు మరమత్తుకు గురై నాలుగు సంత్సరాలు దాటింది. అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్షంగా నిలుస్తుంది ఈ చేతి పంపు. ఇది ఎక్కడో మారుమూలన ఉంది అనుకుంటున్నారా లేదు లేదు. చింతూరు ప్రధాన రహదారిపై సిపిఎం పార్టీ కార్యాలయానికి ఆనుకోని ఉన్న చేతి పంపు పరిస్థితి ఇది. చుట్టు ప్రక్కల వాళ్ళకు పెద్దగా ఈ బోరుతో అవసరం ఉందో లేదో కాని రహదారి వెంట పోయే ప్రయాణికులు, టూరిస్టులు బోరింగ్ ఉంది కదా వంట చేసుకోవచ్చు. బ్రష్ చేసుకోవచ్చని ఆగి బోరింగ్ హ్యాండిల్ పట్టుకోని చూసి ఇది పనిచేయటం లేదు అని గ్రహించి నిరాశతో వెనుతిరుగుతున్నారు. సహజంగా చేతి పంపు పాడైతె వారం లేదా రెండు వారాలు పడుతుంది మరమత్తు చేయటానికి. కాని ఇక్కడ ట్విష్ట్ ఏమిటంటె దాదాపు నాలుగు సంత్సరాలు దాటింది ఈ చేతి పంపు పాడై మరి అధికారులు ఎంచేస్తున్నారో. ఇప్పటికైనా ఈ చేతి పంపుకు తక్షణం మరమత్తులు చేయించాలని కోరుతూ.. అధికారులు స్పందిస్తారన్న చిన్నఆశతో.

# అంధులకు అండగా మోదమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన, ఫలహారాలు



చోడవరం, జూలై 9, ప్రభాతవార్త

చోడవరంలో శ్రీ మోదకొండమ్మ తల్లిట్రస్టు ఆధ్వర్యంలో అందులను ఆదుకుందాం అనే కార్యక్ర మాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా భీమిలిలో అంధత్వం కలిగిన వారికి ఉదయం పలహారం, మధ్యాహ్నం శాఖాహార భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ అంధత్వం కలిగిన ఎలాంటి వారు ఏ పనులు చేసుకోవాలనుకున్నా ఎక్కడికి వెళ్లాలనుకున్నా స్వతహాగా చేసుకోలేరన్నారు. కావున చూపు కోల్పోయిన ఇలాంటి వారందరికీ మనం భాసటగా నిలవాలని భావించి కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు బీ.అర్జున్, గణేష్, శివ, ఉదయ్‌కుమార్, బీల సతీష్, గోలుకొండ గణేష్, తప్పెట్ల గణేష్, సురేంద్ర, అనిల్, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# రెండు డిపోలను తహాశీల్దారు తనిఖీలు

రాజవొమ్మంగి, జూలై 9, ప్రభాతవార్త



మంగళవారం మండలంలో గల రెండు జిసిసి డిపోలను తహాశీల్ధారు డి.వి.వి.సత్యనారాయణ ఆకస్మిక తనిఖీలను చేసారు. శరభవరం, బడదనాంపల్లి డిపోలను తనికీల్లో రికార్డులను చూసారు. డిపోల్లో ఉన్న స్టాక్‌కు రికార్డులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో సేల్స్‌మెన్ కె.వెంకట రమణ, కాంట్రాక్ట్ సేల్స్‌ఉమెన్ సుబాషిణి, విఆర్వోలు రామదాసు, మహాలక్ష్మి పాల్గొన్నారు.

# వసతిగృహాల సమస్యలను కలెక్టర్ పరిష్కరించాలి



చోడవరం, జూలై 9, ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యలను కలెక్టర్ వెంటనే పరిష్కరించాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ డిమాండ్ చేస్తూ స్థానిక జూనియర్ కాలేజీ గ్రౌండ్ నుంచి ఎంపీడీఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌నుద్దేశించిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయం సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సవరాల గణేష్ మీడియాతో మాట్లాడారు. అనకాపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి వసతి గృహాలకు గత ఆరు నెలలుగా నిధులు విడుదల కాలేదని ప్రస్తుతం రెండు నెలల నిధులు విడుదలకు ప్రక్రియ మొదలు పెట్టారని అన్నారు. ఇది వసతి గృహాలలోని విద్యార్థులకు ప్రాణ సంకటంగా మారిందని అన్నారు. నిదులు లేని కారణంగా వసతి గృహాలలోని విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందడం లేదని మౌలిక వసతలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఏప్రిల్ నుంచి మే నెలలో చేపట్టవలసిన హాస్టల్ మరమ్మత్తులు ఎన్నికల కారణంగా జరగలేదని గణేష్ గుర్తు చేశార. కొన్ని వసతి గృహాలలో సిబ్బంది కొరత వుందని ఖాళీ అలయిన పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వసతి గృహాలలోకు నోడల్ అధికారులను పంపి సమగ్రమైన ఆడిట్ జరపాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# ఆధార్ సమస్యలపై సర్వే చేయండి

## 10సం. పూర్తియిన ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలి : ఎంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, జూలై 9, ప్రభాతవార్త

ఆధార్ సమస్యలపై గ్రామాల్లో సర్వే చేసి వెంటనే నివేదికను ఇవ్వాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లను ఆదేశించారు. మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో ఆధార్ సమస్యలపై సమావేశాన్ని నిర్వహించారు. యంపిడిఓ మాట్లాడుతూఆధార్ కార్డు 10సం. పూర్తయితే ప్రతీ ఒక్కరూ అప్‌డేట్ చేయించుకోవాలని, చిన్న పిల్లలు ఆధార్, కనీసం ఆధార్‌లేని వారిని గుర్తించి సర్వే నివేదిక అందించాలన్నారు. దాని ప్రకారం జిల్లాకలెక్టర్ దినేష్‌కుమార్ ఏర్పాట్లు చేయిస్తారని అన్నారు. సచివాలయ సిబ్బంది గ్రామాల్లో కుటుంబాలను విభజించి సర్వేని వేగంగా పూర్తి చేయాలని యంపిడిఓ యాదగిరేశ్వరరావు అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు యు.శ్రీనివాస సుబ్రమణ్యం, ఆకుల మల్లేశ్వరరావు, ఆచంట కోటేశ్వరరావు, మల్లాడి వంశీకృష్ణారెడ్డి, షేక్ నాగూర్‌వల్లీ, పరిశిక సూరిబాబు, దిడ్డి కృష్ణమూర్తి, రొంగల కిషోర్, సోమరౌతు పావని, కోనేటి రాంబాబు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కలక్షన్...

## డబ్బులు చెల్లిస్తేగాని మృతదేహాన్ని ఇవ్వం అపోలో ఆసుపత్రి తీరుపై బాలుని కుటుంబ సభ్యులు ఆందోళన టీడీపీ నాయకులు చొరవతో సర్దుమనిగిన సమస్య






ఆరిలోవ, జూలై 9, ప్రభాతవార్త

కార్పొరేటర్ ఆసుపత్రి వసూలు రోజు రోజుకు మితిమీరుతున్నాయి. బాధతో వచ్చిన బాధితులకు ఇదే అనువు చూసుకొని బిల్లులు మోత మోగిస్తున్నారు. తాజాగా ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో ఆసుపత్రి యాజమాన్యం డబ్బులు చెల్లిస్తేగాని మృతదేహాన్ని ఇవ్వమని చెప్పడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వివరాల్లోకి వెళ్తే ఆరిలోవ బాలాజీనగర్‌కు చెందిన 15 ఏళ్ళ పిల్లా నిఖిల్ వెంకటసాయి అనే బాలునికి గత కొన్ని రోజులుగా మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ అపోలో ఆసుపత్రిలో బాలుని తల్లిదండ్రులు చేర్పించారు. ఆసుపత్రిలో ఎడ్మిట్ అయినప్పుడు ఎడ్వాన్స్‌గా 3.65 లక్షల రూపాయలు, ఇన్సూరెన్స్ ద్వారా 7 లక్షల రూపాయలు చెల్లించామని బాలుని తల్లిదండ్రులు తెలపారు. సోమవారం రాత్రి బాలుడు మృతిచెందడంతో మొత్తం వైద్యం ఖర్చు 24 లక్షలు అయిందని, ఇందులో 2 లక్షలు తగ్గిస్తున్నామని, ఇంకా మీరు 11.35 లక్షల రూపాయలు వెంటనే చెల్లించి బాలుని మృతదేహాం తీసుకువెళ్ళాలని యాజమాన్యం చెప్పడంతో బాలుని కుటుంబసభ్యులు దిక్కుతోచక స్థానిక టీడీపీ నాయకులు వద్దకు వెళ్ళి వారి బాధను తెలియజేశారు. దీంతో స్థానిక టీడీపీ నాయకులు ఒమ్మి సన్యా సిరావు, బుడుమూరి గోవింద్, గాడి సత్యం, మగడ రాజారావు, మహిళ నాయకురాలు మజ్జి రమణితో పాటు బాలుని కుటుంబసభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. బాలుని మృతదేహాం తల్లిదం డ్రులకు అప్పగించాలని లేని యెడల ఆందోళన ఉద్రిక్తం చేస్తామని తెలపడంతో అపోలో యాజమాన్యం దిగివచ్చి బాలుని మృతదేహాం కుటుంబసభ్యులకు అప్పగించడంతో సమస్య సర్దుమనిగింది.

# రెజ్లింగ్ విజేతలను అభినందించిన ఐటిడిఎపిఒ



కొయ్యూరు, జూలై 9, ప్రభాతవార్త

గతనెల 28,29తేదీల్లో తమిళనాడులోని మిట్లూరులో జరిగిన అండర్23 సౌత్‌జోన్ నేషనల్‌లెవెల్ రెజ్లింగ్‌పోటీల్లో విజేతలుగా నిలిచిన కొయ్యూరు రెజ్లింగ్‌అకాడమికి చెందిన ముగ్గురు విద్యార్థులను మంగళవారం పాడేరు ఐటిడిఎపిఒ అభిషేక్ ప్రత్యేకంగా అభినందించారు. కొయ్యూరు రెజ్లింగ్ అకాడమి ఇన్‌స్ట్రక్టర్ అంబటినూకరాజు మంగళవారం రెజ్లింగ్‌విజేతలైన పాలిక బుజ్జిబాబు (55కిలోలు ఫ్రీస్టైల్), మద్దూరిరమ ణ(55కిలోలు), గంధం అశోక్(63కిలోలు)లతో పాడేరు ఐటిడిఎపిఒ అభిషేక్‌ను ప్రత్యేకంగా కలవగా, పిఒ అభిషేక్ అభినందించారు.

# యుద్ధప్రాతిపదికన వెలగలపాలెంలో స్ప్రేయింగ్

కొయ్యూరు, జూలై 9, ప్రభాతవార్త



మండలంలోని వెలగలపాలెం పంచాయితీపరిధిలోని కొత్తపాలెం, రావిమానుపాలెం, వెలగలపాలెం గ్రామాల్లో సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయి తీకార్యదర్శి, సచివాలయసిబ్బంది, వైద్యసిబ్బంది ప్రత్యేకచొరవతో దోమలమందు స్ప్రేయింగ్‌ను యుద్ధప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. సర్పంచ్, సిబ్బంది ఇంటింటికీవెళ్లి ప్రస్తుతం వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు, దోమలు పెరిగితే కలిగే నష్టాలు, ప్రబలేవ్యాధులు గూర్చి గ్రామస్థులకు అవగాహన కలిగించిమరీ దోమలమందును స్ప్రేయింగ్ చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తోపాటు ఎఎన్ఎం అన్నపూర్ణ, ఇంజనీరింగ్‌అసిస్టెంటు ఎస్.దేవుడు, ఆశావర్కరు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



# కూర్మావతారంలో జగన్నాథుడు

చోడవరం, జూలై 9, ప్రభాతవార్త

జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో భాగంగా రెండోరోజు మంగళవారం స్వామివారు కూర్మావతారంలో భక్తులకు ధర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ నెల 17వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ నెల 7వ తేదీన ఈ ఉత్సవాలు ప్రారంభిం చారు. ఈ పది రోజులు సా ్వమివారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమి స్తారు. చోడవరంలో కేశవస్వామి ఆలయంలో ఉపాలయంగా శ్రీ జగన్నాథ స్వామి వారు పూజలు అందుకుంటున్నారు. ప్రతి ఏడాది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు వారి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

# ఏపీఎల్‌ల లీగ్ దశకు రాయలసీమ కింగ్స్

ఆరిలోవ, జూలై 9, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రీమియర్ లీగ్ 2024లో లీగ్ దశను రాయలసీమ కింగ్స్ విజయంతో ఘనంగా ముగించింది. ఆఖరి లీగ్‌లో బెజవాడ టైగర్స్‌పై గెలిచింది. దీంతో లీగ్‌ల తిరిగి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. తొలుత టాస్ గెలిచిన రాయలసీమ కింగ్స్ బ్యాటింగ్ ఎంచుకొని హానిశ్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్ కింగ్స్ తరపున ఇన్నింగ్స్ ప్రారంభించారు. అయితే హానీశ్ ఏడు బంతుల్లో 5 పరుగులకే నిష్క్రమించాడు. మరో ఎండ్‌లో ప్రశాంత్ మాత్రం కేవలం 15 బంతుల్లో 18 పరుగులు చేశారు. ఇన్సింగ్స్ ఆఖర్లో వినయ్‌కుమార్ 15 బంతుల్లో 27 పరుగులు చేయగా, గుత్తా రోహిత్ 19 బంతుల్లో 32 పరుగులతో నాటౌట్‌గా నిలువడంతో రాయలసీమ కింగ్స్ 20 ఓవర్లలో 171/8 స్కోర్ చేసింది. అనంతరం బ్యాటింగ్ దిగిన బెజవాడ ఘోరంగా తడబడింది. ధృవ 2 పరుగులకే ఔట్ కాగా, మహీప్ 34 బంతుల్లో 45 పరుగులు, లక్ష్మణ్ (15), దత్తారెడ్డి (21), సాయిరాహుల్ (16), అవినాష్ (17)చేసి ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు కనీసం రెండెంకల స్కోర్ అందుకోలే పోయారు. రాయలసీమ కింగ్స్ తరపున షేక్ కమ్రుద్దీన్ (4బై13) నాలుగు వికెట్లతో విజృంభించాడు.

# రాష్ట్రంలో జగన్ దుర్మార్గ పాలన అంతం అయ్యింది..

విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో జగన్ దుర్మార్గ పాలన అంతం అయ్యిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడడం చాలా సంతోషంగా వుందని ఏపీ బిజెపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథ్ రాజు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ తోనే ఏపీలో అభివృద్ధి సాధ్యం అని అన్నారు. పోలవరం ప్రాజెక్టు ను గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ తో నిర్వీర్యం చేశారు. జగన్ ఐదేళ్ళ పాలనలో రాష్ట్ర అభివృద్ధి వెనక్కి వెళ్ళిపోయిందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి కృషిచేస్తాం అని అన్నారు. ప్రత్యే రైల్వే జోన్‌కి మేము కట్టుబడి ఉన్నాం...అయితే గత ప్రభుత్వం లాండ్ ఇవ్వలేక పోయిందని ఆరోపించారు. విశాఖస్టీల్‌ప్లాంట్ ను సెయిల్‌కి ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రవైట్ పరం కాకుండా చూస్తామని కేంద్రమంత్రి కుమారస్వామి హామీ ఇచ్చారు. రేపు స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులతో కేంద్ర మంత్రి కుమారస్వామి భేటీ కానున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపీ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్
గోపాలపట్నం శాఖ, 11-7 టు 11, మెయిన్ రోడ్డు, రామాలయం ఎదురుగా, గోపాలపట్నం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530027. ఫోన్ : 70324 91068

బంగారు నగల వేలము నోటీసు

ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై మా బ్యాంకు తాలూక దిగువ దాఖలా నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున, వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికినీ వారు ప్రతిస్పందించనందున, సదరు బంగారు నగలు ది.20-07-2024, శనివారం సాయంత్రం గం॥ 4-00 లకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.20-07-2024 మధ్యాహ్నం 3 గం॥లలోపు రూ.10,000/-లు ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| క్రమ సంఖ్య | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | నిలువ తూకం మొత్తం గ్రాములలో |
|---|---|---|---|
| 1. | 7435035508 | శ్రీమతి గంగుల కుమారి, భర్త : కృష్ణ, డి.నెం.11-40, లక్ష్మీ నగర్, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027. | 105 గ్రాములు |

ప్రదేశం : గోపాలపట్నం
తేది : 09-07-2024
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, గోపాలపట్నం శాఖ

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
రిటైల్ అసెట్స్ సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

స్వాధీనత ప్రకటన
(రూల్-8(1) (స్థిరాస్తి కొరకు)

[illegible] రూ. 28,29,937/- [illegible] 30.04.2024 [illegible] 04.07.2024 [illegible]

తేది: 04.07.2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC-2

# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ సహకరించాలి

పాచిపెంట, జూలై 9 ప్రభాతవార్త :



గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే ప్రతీ ఒక్కరూ సహాయ సహకరాలు అందించాలని సర్పంచ్ జి.యుగంధర్ కోరారు. పాంచాలిలో మంగళవారం సర్పంచ్ యుగంధర్ గ్రామ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పు రావడం వల్ల తరచూ వర్షాలు కురుస్తున్నాయని దీని ప్రభావం వలన పలువురు సీజనల్ వ్యాధులకు గురికాకుండా ప్రతీఒక్కరూ తమ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకుని చెత్తచెదారాలను ఇంటి ముంగిట పార వేయరాదని ప్రతి ఒక్కరికీ సరఫరా చేసిన చెత్త బుట్టలో చెత్తను వేయాలని ఆయన గ్రామస్తులను కోరారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి బొత్స జన్మదిన వేడుకలు

గరివిడి, జూలై 9 ప్రభాతవార్త :



మాజీమంత్రి బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం గరివిడిలో ఘనంగా జరిగాయి. బొత్స సత్యనారాయణ క్యాంప్ కార్యాలయంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంచి పెట్టి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, మాజీ వైస్ ఎంపిపి ముల్లు రాంబాబు, వైకాపా నాయకులు పొన్నాడ కుమార్, బమ్మిడి కార్తీక్, గుడివాడ శ్రీరాములునాయుడు, ఎలకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అప్పులు తెచ్చి హామీలు తీర్చడం గొప్పకాదు : మాజీ డిప్యూటీ సీఎం

సాలూరు, జూలై 9 ప్రభాతవార్త




వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుంటే సీఎం జగన్మోహన్‌రెడ్డి అప్పులు చేసి పథకాలు ఇస్తున్నారని విమర్శించిన చంద్రబాబు ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చి నెల రోజులు కాక ముందే 10 వేల కోట్లు అప్పు చేయడం విడ్డూరమని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ప్రశ్నించారు. మంగళవారం ఉదయం ఆయన కార్యాలయంలో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు ఏడాదికి 70లక్షల కోట్లు వెచ్చిస్తే రాష్ట్రం శ్రీలంక, వెనిజులా దేశాల్లా తయారవుతుందని విమర్శించారు. అలాగే ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీలు లెక్క కడితే సుమారు 150 లక్షలు కోట్లుఅవుతుందని మరి రాష్ట్ర ఇప్పుడు ఏటిపోతుందో చెప్పాలని విమర్శించారు. జగన్ క్యాలెండర్ విడుదల చేసి ఇచ్చిన మాటకు కట్టుబడి నూటికి నూరు శాతం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారో క్యాలెండర్ విడుదల చేసి క్లారిటీగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తారో చెప్పాలని డిమాండ్ చేస్తు అనేక విషయాలపై మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ప్రశనల వర్షం కురిపించారు. వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి హామీలు అమలు చేయాలి

రామభద్రపురం, జూలై 9 ప్రభాతవార్త :



రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీలకు గత సమ్మె, ఎన్నికల సందర్భంగా పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేసి, మెరుగైన వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచినవి అమలు చేసి జీవోలు విడుదల చేయాలని ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తరపున రాష్ట్ర మంత్రి జి.సంధ్యారాణి ఆమె నివాసంలో కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. బాడంగి ప్రాజెక్టు కమిటీ నాయకులు రమణమ్మ, రాధ, సత్యవతి తదితరులు కూడా పాల్గొన్నారు.

# అభినందన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే

శృంగవరపుకోట, జూలై 9 ప్రభాతవార్త :



విశాఖలోని టీడీపీ పార్టీ కార్యాలయం లో విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు గండి బాబ్జి ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ పార్లమెంటు పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపికు నిర్వహించిన అభినందన సభలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బారీ మెజారిటీతో విజయం సాధించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఏఈతో పాటు విద్యుత్ సిబ్బంది సస్పెండ్

మెంటాడ, జూలై 9 ప్రభాతవార్త :

మండలంలో విద్యుత్ అధికారులపై సస్పెండ్ వేటు పడింది. ఇటీవల మెంటాడ మండలంలో మీసాల పేట గ్రామ పంచాయతీలో విద్యుత్‌షాక్‌తో భార్యభర్తలిద్దరూ మృతి చెందిన విషయం విదితమే. దీనిపై ప్రభుత్వం అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసకున్నారు. ఎఈ తిరుపతిరావు, లైన్‌మాన్ సుందర్శన్ ,జెఎల్ఎం కాంతారావులను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

# వైద్య శిబిరానికి అనుహ్య స్పందన

పాచిపెంట, జూలై 9 ప్రభాతవార్త :



మండలంలో గురునాయుడుపేట గ్రామంలో నిర్వహించి వైద్య శిబిరానికి అనుహ్య స్పందన లభించింది. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సురేష్‌చంద్రదేవ్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామంలో 45 మందికి తనిఖీలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తమ తమ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని గ్రామస్తులను కోరారు.

# ఎరువుల షాపును తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు



గరుగుబిల్లి, జూలై 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్‌లోని ఎరువుల షాపును మంగళవారం విజిలెన్స్ అధికారులతో పాటు వ్యవసాయశాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.జె.వి రామ్మోహనరావు, విజిలెన్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిరుపతి రావులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్బంగా రికార్డులను పరిశీలించారు. ఎరువులు దుకాణంకు సంబందించిన రికార్డులను సక్రమంగా నిర్వహించక పోవడంతో పాటు అదనంగా ఉన్న దాదాపు 64 మెట్రిక్ టన్నులు ఎరువులను సీజ్ చేశారు. అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ పరిశీలనలో గుమ్మలక్ష్మీపురం, వ్యవసాయశాఖ సహయ సంచాలకులు అలజంగి నిర్మలా జ్యోతి, మండల వ్యవసాయశాఖ అధికారి రేగిడి విజయ భారతీలు ఉన్నారు.

# నేషనల్ గ్రీన్‌టిబ్యునల్ మార్గదర్శకాలు పాటించండి

## మున్సిపల్ రీజనల్ మేనేజర్ నాగనాజు



బొబ్బిలి, జూలై 9 ప్రభాతవార్త :

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుసరించాలని మున్సిపల్ రీజనల్ ప్రాంతీయ సంచాలకులు ఆర్.నాగరాజు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. అన్నిశాఖల సచివాయల అడ్మిన్లు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, పరియావరణ ఇంజనీర్లు ఇన్‌చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, రెవిన్యూ ఆఫీసర్లు, మున్సిపల్ కమీషనర్ ఎల్ రామలక్ష్మి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వార్డులలోతడిచెత్త పొడి చెత్త సేకరణ, సేకరించిన వెంటనేశాగ్రి గేషన్ చేయుట, కావువలు ఎప్పటి కప్పుడు శుభ్రపరుచుట, డిజిటలేషన్ చేయించాలని, కాలువలు ఎక్కడా ఎక్కడ బ్లాక్అవ్వకుండా చూడాలని, సీజనల్ వ్యాదులు పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనంతరం మున్సిపల్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటిపన్ను, కుళాయిపన్ను ఖాళీస్థలాల పన్నులపై సమీక్షసమావేశం నిర్వహించారు.

# హమాలీలకు న్యాయం చేయాలి : ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి, జూలై 9 ప్రభాతవార్త



బొబ్బిలి రైల్యేలోడింగ్ అన్‌లోడింగ్ కేంద్రాన్ని కొనసాగించాలని శ్రీకాకుళంలో కేంద్ర మంత్రిని బొబ్బిలి ఎమ్మెల్యే అర్‌వి ఎస్‌కెకె రంగారావు ఆద వ్యర్యంలో బొబ్బిలి కళాసీ సంఘంనాయకులు కేంద్ర విమానయాన మంత్రి కిజరాపు రామ్మోహననాయుడుకు వినతి పత్రం అందజేశారు.గత 40సంవత్సరాల నుండి బొబ్బిలి కేంద్రంగా గూడ్స్ షెడ్ రైల్వే వేగన్ లోడింగ్ అన్లోడింగ్ సెంటర్ కొనసాగుతుందని ఈపనులుపై సుమారు 500మంది హామాలీలు 200మంది మోటారు కార్మికులు బ్రతుకుతున్నారని కేంద్రమంత్రికి తెలియజేసారు. ప్రస్తుం రద్దచేయాలని చూస్తున్నారు.అన్నివిదాలుగా అనుకూల స్థలం ఉన్నది మీరు ప్రత్యేక శ్రద్దతీసుకొని అన్లడింగ్‌పాయింట్ ఉండేవిదంగా మీరు చొరవతీసుకొని ఇక్కట కార్మికులకు న్యాయం చేయాలని కొరారు.ఈకార్యక్రమంలో దంతులూరి వర్మ పరిడి అప్పారావు, ఎర్రబాలు అప్పారావు, పైలరామకృష్ణ తదితరులు మంత్రిని కలసి వినతి పత్రం అందజేసారు.

# అమర జవాను కుటుంబానికి సత్కరించిన పోలీసులు



గరివిడి, జూలై 9 ప్రభాతవార్త :

అమర జవాను కుటుంబానికి పోలీసులు సత్కరించి వారిలో కొత్త ఉత్సాహం నింపారు. ఆత్మీయ పలక రింపు అందించిన ఆ కుటుంబానికి మనోదైర్యాన్ని అందించారు. స్థానిక టీచర్స్ కాలనీలో నివాసం ఉంటునన కె.సుజాత భర్త సీర్పీఎఫ్ కమాండో కె.గోవందరావు 2007లో చత్తీస్‌గడ్ జిల్లా దంతేవాడలో మావోయిస్టులు జరిపిన దాడలో వీర మరణం పొందారు. సీఆర్పీఎఫ్ డి.జి సీఆర్పీఎఫ్ ఎ.ఎస్.ఐ గంగిరెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు గరివిడి ఎస.ఐ ఎల్.దామోదరరావు ఇతర పోలీసు వర్గాల ప్రినిధులు మంగళవారం వీర జవాను గోవిందరావు భార్య ఇంటికి వెళ్ళి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భార్య సుజాతకు దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిబాయి వెల్ఫేర్ సంఘ అధ్యక్షురాలు బోగాపురపు శ్రీదేవి, ఎస్.ఎస్.ఐలు ఆరి. రమణ, పైడితల్లి, ఆనంద్‌తో పాటు గ్రామ పెద్దలు త్రినాథ్, అప్పల నాయుడు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమార్కులపై రెవెన్యూ కొరడా

## 13 ఎడ్ల బండ్లను పట్టుకున్న తహశీల్దార్

నెల్లిమర్ల, జూలై 9 ప్రభాతవార్త :



మండలంలోని చంపావతి పరీవాహక ప్రాంతాలైన నెల్లిమర్ల, కుడిపి, సారిపల్లి ప్రాంతాల్లో తహసీల్దార్ డి.ధర్మరాజు తన సిబ్బందితో కలిసి మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇసుక, కంకర తదితర మైనింగ్ అక్రమ తవ్వకాలు జరిగితే ఆయా తహసీల్దార్లదే బాద్యత అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్ ఆదేశాలు జారీ చేయడంతో రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. నెల్లిమర్ల తహసీల్దార్ దర్మరాజు ఇప్పటికే అన్ని గ్రామాలకు చెందిన విఆర్‌ఓలకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు తానే నేరుగా రంగంలోనికి దిగారు. మంగళవారం చంపావతి నది పరీవాహక ప్రాంతాలను తనికీ చేయడంతో సుమారు 13 ఎడ్ల బండ్లు రెడ్ హ్యాండెడ్‌గా ఇసుకతో కలిపి పట్టుబడ్డాయి. వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు. వారిపై కేసులు నమోదుచేయాలని పోలీసులను ఆదేశించారు. తహశీల్దార్ డి.ధర్మరాజు విలేకర్లతో మాట్లాడుతూ ఇసుక గాని, కంకర గాని ఇతర రకమైన గనులను అక్రమంగా దోచుకున్నా, తరలించినా చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన వాహనాలను సైతం సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇసుక కావాల్సిన వారు డెంకాడలో ఉన్న రీచ్ దగ్గర ప్రభుత్వ నిబంధనల ప్రకారం సొమ్ము చెల్లించి తీసుకోవాలని సూచించారు.స్థానికంగా ఉన్న కొండల నుంచి కంకర తీసుకునేందుకు తమశాఖ నుంచి అనుమతులు పొందాలని తహసీల్దార్ ధర్మరాజు పేర్కొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



## వైద్యాధికారుల సూచన

నెల్లిమర్ల, జూలై 9 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ మలేరియా అధికారి సురేష్,ఫైలేరియా విభాగం హెల్త్ అసిస్టెంట్ ఆరిపాక బాబూవిశ్వేశ్వరరావు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మలేరియా, డెంగ్యూ, అతిసార వ్యాధులకు సంబంధించి మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థినులను ఉద్దేశించి పలు విషయాలను వివరించారు. దోమల వల్ల మలేరియా వ్యాధి సంక్రమిం చడం వల్ల దోమల వ్యాప్తి లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని అన్నారు. మురుగు నీటి వ్యవస్థ బాగుండాలని, అలాగే పారిశుద్య పరిస్థితులు కూడా బాగుండాలని అన్నారు. డెంగీ దోమలు కేవలం నిల్వ ఉన్న నీటిలో వ్యాప్తి చెందుతాయని అన్నారు. అందువల్ల వర్షం నీరు గాని, వాడుక నీరు గాని నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కుండ పెంకులు, వాహనాల టైర్లు, కుళా యిలు, కొబ్బరి చిప్పల్లో నిలిచి ఉన్న నీటిని ఎప్పటికప్పుడు ఖాళీ చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. అలాగే వర్షాకాలం దృష్ట్యా అతిసార వ్యాధి సోకే ప్రమాదం ఉందని అన్నారు. అతిసార వ్యాధి సోకకుండా ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటినే తాగాలని సురేష్, బాబూవిశ్వేశ్వరరావు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి.ఎం శారద, ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్ కిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి సంధ్యారాణికి కలిసిన రవిశేఖర్, వనజాక్షి

నెల్లిమర్ల, జూలై 9 ప్రభాతవార్త :



రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి మంగళవారం సాలూరులోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కొద్ది సేపు పార్టీ పరిస్థితులపై మాట్లాడారు. నగర పంచాయితీ కౌన్సిలర్, టిడిపి మహిళా విభాగం అధికార ప్రతినిధి కింతాడ కళావతి, పార్టీ నాయకులు రెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# 2026 డిసెంబరు నాటికి వినియోగంలోకి భోగాపురం ఎయిర్‌పోర్ట్...!.

## -కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విజయనగరం, జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి



ఉత్తరాంధ్రాకి గుండెకాయ లాంటి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2026 డిసెంబర్ నాటికి వినియోగంలోకి తెస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఈ మేరకు విమానాశ్రయ నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేస్తామని ఆయనన్నారు. మంగళవారం ఆయన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, భోగాపురం, విజయనగరం ఎమ్మెల్యేలు లోకం మాధవి, పూసపాటి అదితి గజపతి రాజు, కలెక్టర్ అంబేద్కర్‌తో కలిసి విమానాశ్రయాన్ని సందర్శించారు. విమానాశ్రయ నిర్మాణ పనులపై ఆయన సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామనా న్నరు. ఈ విమానాశ్రయ నిర్మాణం పూర్తయితే స్థానికంగా ఆర్థికాభివృద్ధి జరగడమే కాకుండా సుమారు ఆరు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ విమానాశ్రయ నిర్మాణ పనుల్లో జాప్యం జరిగిందని చెబుతూ ఈ కారణంగానే ఇప్పుడు దీని నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామన్నారు. విశాఖ ఎయిర్‌పోర్ట్ నుంచి ఏటా రమారమి 28 లక్షల మంది ప్రయాణిస్తున్నారని, భోగాపురం విమానాశ్రయ నిర్మాణం పూర్తయితే ఇక్కడి నుంచి ఏటా సుమారు యాభై లక్షల మంది ప్రయాణించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కారణంగానే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ విమానాశ్రయ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారని, నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు ఈనెల 11వ తేదీన ఇక్కడికి వస్తున్నారని రామ్మోహన్ వెల్లడించారు. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి చిన్న చిన్న సమస్యలే మైనా ఉంటే వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడంతో పాటు అవసరమైన అన్ని అనుమతులు తీసుకొచ్చి నిర్దేశించిన సమయం ప్రకారం వినియోగంలోకి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు. 3.8 కిలోమీటర్ల రన్‌వేతో విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అలాగే, నేషనల్ హైవేకి సమాంతరంగా మత్స్యకార గ్రామాలను అనుసంధానం చేస్తూ విశాఖ నుంచి శ్రీకాకుళం పోర్ట్ వరకూ బీచ్ రోడ్ కూడా ఏర్పాటు చేస్తామని రామ్మోహన్ వెల్లడించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ భవిష్యత్తులో కేవలం ఏపీకే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌గడ్ తదితర రాష్ట్రాల నుంచి వచ్చే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటూ క్యాచ్‌మెంట్ పాయింట్‌గా రూపాంతరం చెందుతుందన్న ఆశాభావాన్ని రామ్మోహన్ వ్యక్తం చేశారు. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లాంటి సమస్యను కూడా త్వరలోనే అధిగమిస్తామని చెబుతూ ఇప్పటికి నిర్మాణం 25 శాతం పూర్తయిందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎయిర్ ట్రావెల్ డిమాండ్ పెరిగిందని ఆయన మరొక ప్రశ్నకు బదులిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని, అందుకే ఇటీవలి ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అయిందని వ్యాఖ్యానించారు. భోగాపురం విమానా శ్రయ నిర్మాణానికి సంబంధించి తొలుత ఏదయితే ప్లాన్ ఉందో దాని ప్రకారమే వ్యవహరిస్తామని, గత ప్రభుత్వం పక్కన బెట్టిన ఐదు వందల ఎకరాలను కూడా విమానాశ్రయానికి అనుసంధానంగా ఉండే నిర్మాణాల కోసం వినియోగిస్తామని రామ్మోహన్ స్పష్టం చేశారు.

# జిఎంఆర్ స్కిల్ డెవెలప్‌మెంటు సెంటర్‌ను

## పరిశీలించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



గజపతినగరం, జూలై 9 ప్రభాతవార్త :

ఢిల్లీలోని జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ నైపుణ్య శిక్షణా (స్కిల్ డెవెలప్‌మెంటు) కేంద్రాన్ని రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్బంగా అక్కడి యువత కోసం నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ కోర్సులు, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల గురించిఫౌండేషన్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా మంత్రి శ్రీనివాస్‌కు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు.

# ప్రజలకు మంచి రోజులు వచ్చాయి



గజపతినగరం, జూలై 9 ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం అధికారంలో నికి రావడంతో రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వచ్చాయని టీడీపీ నేత, మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. జులై 1 ఏడు వేల పింఛన్ మాట ప్రకారం అమలు చేశారన్నారు. ఇక ప్రతి నెల నాలుగువేల పింఛన్ కొనసాగుతుందన్నారు. అలాగే ఉచిత ఇసుక కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అధికారులు జాగ్రత్తంగా ఉండాలని, ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నడుచు కోవాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు మక్కువ శ్రీదర్, గంట్యాడ శ్రీదేవి, రాష్రట టీడీపీ కార్యదర్శి పి.వి.వి.గోపాలరాజు, దత్తిరాజేరు, గంట్యాడ మండల పార్టీ అద్యక్షుడు చప్ప చంద్రశేఖర్, కొండపల్లి బాస్కరనాయుడు,పాల్గొన్నారు.

# బొత్సకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కడుబండి

శృంగవరపుకోట, జూలై 9 ప్రభాతవార్త :



మాజీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ పుట్టిన రోజు సందర్బగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఎస.కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, డీసీసీబి చైర్మన్ వెచలపు చినరాము నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బొత్స జన్మదిన వేడుకలు

గుర్ల, జూలై 9 ప్రభాతవార్త :

స్థానిక వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో మాజీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ జన్మ దిన వేడుకలు మంగళ వారం ఘనంగా జరిగాయి. ఎంపిపి ప్రతి నిధి పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పీ టీసీ అప్పలనాయుడు, బెల్లాన బంగారు నాయుడు, జమ్ముస్వామినాయుడు తదితర ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు ఒకరినొకరు కేక్‌ను పంచుకుని తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థ నాయకుడు, ఉత్తరాంధ్ర జిల్లా రాజకీయ ఉద్దండులు, జననేత అయిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలో ముఖ్య నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ మంత్రి బొత్స జన్మదిన వేడుకలు

చీపురుపల్లి, జూలై 9 ప్రభాతవార్త



పట్టణంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మాజీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్య నారాయణ పుట్టినరోజు వేడుకలన చీపురుపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి బొత్స జన్మదినం సందర్భంగా భారీ ఎత్తున బాణాసంచా పేల్చారు. అనంతరం మండల కార్యాలయం నుంచి స్థానిక రావివలస మార్గంలో శ్రీ బాపూజీ వృద్ధాశ్రమం నందు వృద్దులను పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బెల్లాన చంద్రశేఖర్‌తోపాటు జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మండల అధ్యక్షురాలు ఇప్పిలి వెంకట నరసమ్మ, చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి, దేవర ఉమా కుమారి, వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్పిలి అనంతం తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ టాప్ ఎకో సిస్టం అభివృద్ధి చేసేందుకు నెక్స్ట్ భారత్ వెంచర్స్ నిధులు విడుదల

టెక్కలి, జూలై 9 ప్రభాతవార్త

సుజుకి మోటార్ కార్పోరేషన్ యొక్క అనుబంధ సంస్థ నెక్స్ట్ భారత్ వెంచర్స్ ఐఎఫ్ఎస్ సి ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో సోషల్ ఇంపాక్ట్ స్టార్టప్ ఎకో సిస్టమ్‌కు వృద్ధి ఉత్ప్రేరకంగా పని చేసే లక్ష్యంతో రూ.340 కోట్ల ఫండ్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. టైర్2 దిగువ భౌగోళిక ప్రాంతాలకు విలువను సృష్టించే సామాజిక ప్రభావ వ్యవస్థాపకులను ప్రోత్సహించడానికి అంకితం చేయబడిన సామాజిక ప్రభావ పెట్టుబడి నిధి నెక్స్ట్ భారత్. ఈ ఇంపాక్ట్ ఎంటర్ ప్రెన్యూర్‌లకు మద్దతు ఇవ్వడం ద్వారా భారతదేశం యొక్క తదుపరి బిలియన్లకు సాధికారత కల్పించడం నెక్స్ట్ భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. సంస్థ యొక్క ప్రతిష్టాత్మక కార్యక్రమం నెక్స్ట్ భారత్ రెసిడెన్సీ ప్రోగ్రామ్. ప్రారంభదశ వ్యవస్థాపకులకు 4 నెలల లీనమయ్యే రెసిడెన్సీని కలిగి ఉంది. రెసిడెన్సీ ప్రోగ్రామ్ కోసం ధరఖాస్తులు ఇప్పుడు ప్రారంభ దశ అభిరుచి గల వ్యాపారవేత్తలందరికీ తెరవబడ్డాయి.ప్రోగ్రాం కోసం ఎంపిక చేయబడిన వ్యక్తులు జీవితాంతం నెక్స్ట్ భారత్ కమ్యూనిటీలో భాగంగా ఉంటారు.

# ఉచిత ఇసుక కార్యక్రమం ప్రారంభం

శ్రీకాకుళం, జూలై 9 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మేనిఫెస్టో లో చెప్పిన విధంగానే మంగళవారం ఉచిత ఇసుక కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుల ఆదేశాల మేరకు టెక్కలి కేంద్రంలో గల ఇసుక రీచ్‌లో టెక్కలి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు, టెక్కలి సబ్ కలెక్టర్ నూరల్ కుమార్, టెక్కలి తహశీల్దార్ మైనింగ్ ఏడీల ఆధ్వర్యంలో ఉచిత ఇసుక కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమంతు రామకృష్ణ, మట్ట పురుషోత్తం, మామిడి రాము, పోలాకి చంద్రశేఖర్, ఇప్పిలి జగదీష్, మెండ దమయంతి, పోలాకి షన్ముఖరావు, పొన్నాడ రాజారావు, దల్లి ప్రసాద్‌రెడ్డి, పేరా మురళి, దాసరి వాసు, ప్రపుల్ల పరిద, మల్లిపెద్ది మధు, ధోని, బుజ్జి, తెలగవలస అప్పన్న, గున్న రమణ, చల్ల అప్పన్న, పంగ మన్మధరావు, బెహర కాళీ, గూన సింహాచలం, సునీల్, చిరంజీవి, శ్యాహ , పొట్నూరు వినాయకరావు, పొట్నూరు శంకర్ మరియు టెక్కలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శారదా డిగ్రీ కాలేజ్‌లో ఈ నెల 11న జాబ్‌మేళా

శ్రీకాకుళం, జూలై 9 ప్రభాతవార్త

శ్రీకాకుళంలోని శారదా డిగ్రీకాలేజ్‌లో ఈ నెల 11 గురువారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబ్‌మేళాలో మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్, నిట్ ఐసిఐసిఐ బా ్యంక్, డెక్కన్ కెమికల్స్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డిఆబి ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆల్‌స్టామ్ డెక్సాన్, హోండాయ్ మోబీస్ అండ్ రాక్‌మెన్ ఇండస్ట్రీస్ కంపెనీల్లో జూనియర్ హెచ్.ఆర్. ఎగ్జిక్యూటివ్, యు.ఎస్ ఐటి రిక్రూటర్, రిలేషన్ షిప్ మేనేజర్ ట్రైనీ, బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, టెక్నిషియన్, క్వాలిటీ ప్రొడక్షన్ అండ్ మెయిన్ టెనెన్స్ విభాగాల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. పై ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమో ఏదైనా డిగ్రీ అండ్ బి.టెక్ ఉత్తీర్ణులైన 35 సంవత్సరాల్లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.12వేలు నుంచి 25వేలు వరకు జీతం మరియు ఇన్సెంటివ్స్, భోజనం, వసతి మరియు రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 11వ తేదీ గురువారం శారదా డిగ్రీ కాలేజ్, శ్యాంపాలెం జంక్షన్, అరసవిల్లి రోడ్డు, శ్రీకాకుళం వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో హాజరు కావలెను. మరిన్ని వివరాలకు 9493292381, 8977195677, 9553640929 సెల్ నెంబర్లుకు సంప్రదించవలెను.

# గొట్టిపల్లి గిరిజన ప్రాంతంలో ఆకస్మిక సందర్శన చేపట్టిన ఎంపీడీఓ



కొత్తూరు, జూలై 9 ప్రభాతవార్త

మండలంలోని ఎత్తయిన కొండ ప్రాంతం కలిగిన గొట్టిపల్లి ఏరియాలోని డెప్పిగూడ చీపురుపలి కొత్త గూడ తదితర గిరిజన గ్రామాల్లో మంగళవారం కొత్తూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.త్రివిక్రమరావు ఆకస్మిక సందర్శన చేపట్టారు. ఈ మేరకు సోమవారం జరిగిన వైద్యశిబిరంలో గుర్తించిన రెండు కేసులు (సవర సాదు, సవర అప్పలమ్మ)ల పరిస్థితిని వైద్య సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. ఇద్దరికీ వైద్యసహాయం కొనసాగించాలని వైద్య సిబ్బందికి సూచించారు. దీంతో పాటు గిరిజన గ్రామాల్లోని త్రాగునీటి వనరులను నీటి కుండీలను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో రోజువారీ వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వీలైనంత వరకు కాచి వడగట్టిన నీటిని త్రాగాలని తెలియజేశారు. అలాగే దోమతెరలు విధిగా వాడాలని సూచించారు. ఎంపీడీఓ వెంట ఎఎన్ఎం పి.నిర్మల, కె.రాజు తదితరులు ఉన్నారు.

# ప్రసవ వేదనతో ఇబ్బంది పడితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి

## పశువైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్

కోటబొమ్మాళి, జూలై 9 ప్రభాతవార్త



పశువులు ప్రసవ వేదనతో ఇబ్బంది పడినట్లయితే వెంటనే పశువైద్యాధికారులను సంప్రదిం చాలని లేకుంటే పశువులు చనిపోయే పరిస్థితి ఉందని స్థానిక పశువైద్యా ధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన వాడాన మల్లేశ్వరరావుకు సంబంధిం చిన ఆవు ఉదయం ఏడు గంటల నుంచి ప్రసవ వేదనతో ఇబ్బంది పడుతూ ఉండడంతో పాటు ప్రేగులు గర్భాశయ ముఖ ద్వారం నుంచి బయటకు రావడంతో భయపడి వెంటనే అదే గ్రామంలో ఉన్న గ్రామీణ పశువైద్య సిబ్బందిని సంప్రదించగా ఆయన డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్‌ను పిలిపించడంతో ఆయన ఆవుకు పరీక్షించగా ప్రేగులు తల్లికి సంబంధించినవి కాదని దూడకి సంబంధించినవని నిర్ధారించి దూడ జన్యుపరమైన లోపంతో వింతగా తయారై ఉందని, పొట్ట భాగం తయారు కాలేదు కనుక దూడ యొక్క అంతర అవయవాలు అలా బయటకు వచ్చేసాయని పాడి రైతుకు చెప్పారు. ఇదే కాకుండా దూడ వెన్నెముక, ముందరి కాళ్లు వంకరగా ఉన్నాయి. కనుక సాధారణ ప్రసవం జరిగేటట్టు లేదని శస్త్ర చికిత్స చేసుకుంటేనే తల్లి బ్రతుకుతుందని సలహా ఇచ్చారు. రైతు వెంటనే శస్త్ర చికిత్స చేయించుకోవడానికి అంగీకరించడంతో శస్త్రచికిత్స చేయించుకున్నారు. సుమారు గంటర్నర సేపు శస్త్రచికిత్స చేసి లోపల వింత ఆకారంలో ఉన్న దూడను బయటకు తీయగా జీవం లేకుండా ఉంది. దీనినే ఫీటర్ మానిస్టర్ అంటరాని రైతుకు వివరించారు. శస్త్రచికిత్స అనంతరం ఆవు ఆరోగ్యంగా ఉండి నిల్చుని, ఆహారం తీసుకుంటుంది. మేత మేసుకుంటుంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేసి డాక్టర్ కిరణ్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

# నేడు సంతబొమ్మాళిలో ఉచిత కంటి వైద్య శిబిరం

సంతబొమ్మాళి, జూలై 9 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శంకర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో స్థానిక బస్టాండ్ సమీపంలో శ్రీ వెంకటేశ్వర ఆప్టికల్ కేంద్రం వద్ద ఈ శిబిరం జరుగుతుందన్నారు. ఉదయం 8గంటలకు జరగనున్న ఈ ఉచిత వైద్య శిబిరంలో సంతబొమ్మాళి గ్రామస్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# మండలంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

వీరఘట్టం, జూలై 9 ప్రభాతవార్త



వీరఘట్టం మండలంలోని నీలనగరం, తెట్గంగి, కుమ్మరిగుంట గ్రామాల్లో మంగళవారం త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందు జ్ఞానవేదిక శ్రీకాకుళం కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారాన్ని నిర్వహించారు. త్రిమత ఏకైక గురువు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ఆచార్య ప్రబోదానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందన్నారు. అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోద సేవాసమితి హిందూ జ్ఞానవేదిక శ్రీకాకుళం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు సంతోష్‌కుమార్, అప్పన్న, వెంకటరావు, అప్పలనాయుడు, లక్ష్మి, స్వాతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి పలు సమస్యలపై వినతిపత్రం అందజేత



కంచిలి, జూలై 9 ప్రభాతవార్త

మండలం బూరగాం గ్రామానికి ఆనుకుని ఉన్న హైవే రోడ్ దగ్గర అండర్ పాస్ సమస్య, జాతీయ రహదారి నుంచి రైల్వే గేట్ వరకు సీసీ రోడ్డు సమస్య ప్రజలకు తాగునీరు అందించే 80000 లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ సమస్యలను క్యాంపు కార్యాలయంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు తెలుగుదేశం నాయకులు, జనసేన పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు, బద్రి నాగేష్, బద్రి ఢిల్లీరావు, రాపాక బాలరాజు, బొట్టా కోదండరావు, కొరికాన మోహనరావు, తలగాన వాసు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, జూలై 9 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి, తన కుమారుడు, వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు రెడ్డి శ్రావణ్‌తో కలిసి మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని అతని నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు.

# వరుణ దేవుని కోసం అమ్మవారికి ప్రత్యేక పూజలు

సంతబొమ్మాళి, జూలై 9 ప్రభాతవార్త



వర్షాలు కురవాలని, పంటలు పండాలని బోరుభద్ర గ్రామస్తులు మంగళవారం వరుణి యాగం చేశారు. వర్షాకాలంలో చుట్టూ గ్రామాల్లో వర్షాలు పడుతున్న ఆ గ్రామంలో కొంత కాలంగా సక్రమంగా వర్షాలు పడడం లేదు. దీంతో గ్రామస్తులంతా ఏకమై గ్రామదేవత పాలపోలమ్మ తల్లికి ప్రత్యేకపూజలు చేయాలని సంకల్పించారు. ఈ మేరకు గ్రామపెద్దలు మేళతాళాలతో ప్రతి ఇంటి నుంచి మహిళలు, ముర్రాటలతో పెద్ద ఎత్తున తరలి వెళ్లి మొక్కులు సమర్పించారు. గ్రామంలో వర్షాలు కురవకపోవడం ఇంతకు ముందెన్నడు లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామదేవత కరుణించైనా వర్షాలు కురుస్తాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ ఇసుక తరలింపుపై సీరియస్ అయిన ఎమ్మెల్యే ఎంజీఆర్

పాతపట్నం, జూలై 9 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గంలో ఇసుకను అక్రమ రవాణా చేస్తే ఊరుకునేది లేదని పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. ఒడిశా తప్పుడు బిల్లులతో ఆంధ్రాలో ఇసుకను తరలిస్తున్నారని వరుస ఫిర్యా దులు రావడంతో అక్రమ రవాణాపై దృష్టి సారించిన ఎమ్మెల్యే మంగళవారం హిరమండలం మండలం గొట్టబ్యారేజ్ సెంటర్ సమీపంలో లారీతో ఇసుకను అక్రమ రవాణా చేస్తుండగా లారీని ఆపి తనిఖీ చేయగా ఒడిశా అనుమతులతో తరలిస్తున్నట్లు గ్రహించి బార్‌కోడ్ స్కాన్ చేయగా మ్యాచ్‌కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసి లారీని పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు.


# భూసార పరీక్షల ఆధారంగా రైతులు ఎరువులు వినియోగించాలి

## మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు

మెళియాపుట్టి, జూలై 9 ప్రభాతవార్త



మండలం శంకరాపురం, చాపర మరియు మెళియాపుట్టి గ్రామాల్లో రైతు సేవా కేంద్రంలో కౌలుదారు కార్డులు తీసుకున్న ప్రతి కౌలుదారుకు ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు అందుతాయని తెలియజేశారు. కౌలుదారు కార్డు తీసుకున రైతులు పంట నమోదు, పంటల బీమా, విత్తనాలు మరియు ఎరువులు తీసుకోవడానికి, ధాన్యం మద్దతు ధరకు విక్రయించుకోవడానికి, ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే పంట నష్టపరిహారం, అలాగే రుణ సదుపాయం పొందవచ్చని తెలిపారు. కౌలుదారు కార్డు 11 నెలల కాలపరిమితి ఉంటుందన్నారు. కౌలు చేస్తున్న రైతులు రైతు సేవా కేంద్రంలో విఆర్వో లేదా విఎఎకి ధరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. కౌలు రైతులకు భూయజమానులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం రైతులకు 2023 సంవత్సరంలో తీసిన భూసార పరీక్ష ఫలితాలను అందజేశారు. భూసారపరీక్ష ఆధారంగా పొలాలకు రైతులు ఎరువులు ఉపయోగించాలని తెలియజేశారు. అలాగే సేంద్రీయ కర్బనం తక్కువగా ఉన్నందువల్ల ప్రతి రైతు విధిగా సేంద్రీయ ఎరువులను భూసారం నిమిత్తం వాడుకోవాలని కోరారు. అనంతరం రైతులకి ప్రస్తుత పరిస్థితుల్లో కలుపు యాజమాన్యం అలాగే ఎరువుల యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి వాసు, వైస్ సర్పంచ్ భానూజీరావు, ఎంపీటీసీ ప్రతినిధి జయమునిరావు, టీడీపీ నాయకులు పోలినాయుడు, తిరుపతిరావు, భాస్కరరావు, రాజమోహనరావు, మోహన్‌రావు, వీఆర్వో రామయ్య, కోటేశ్వరరావు, వీఏఏలు సూర్య, పల్లవి, త్రివేణి, రైతులు పాల్గొన్నారు.



మండలం కత్తివరం గ్రామ పంచాయితీలో పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ప్రభాతవార్త-కంచిలి



కంచిలి మండలం పెద్ద శ్రీరాంపురంలో ఉచిత గ్యాస్ పొయ్యిలు పంపిణీ చేయడం జరిగింది. ఈశ్వరరావు, శంకర్, చిరంజీవి, ప్రసాద్, శ్రీధర్, లజపతి, కామేష్, విద్యాసాగర్ పాల్గొన్నారు. -ప్రభాతవార్త-కంచిలి

శ్రీకాకుళం వార్త



# ఆకట్టుకున్న గాత్ర కచేరి

ఇచ్ఛాపురం, జూలై 9 ప్రభాతవార్త



జగన్నాధస్వామి రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా గుడించా మందిరం వద్ద రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. మంగళవారం వరహా అవతారంలో జగన్నాధస్వామి, పరశురామునిగా బలభద్రస్వామి, కూర్మనాధ స్వామి అవతారంలో చిన్న జగన్నాధ స్వామి దర్శనమిచ్చారు. అంతకు ముందు మత్స్యఅవతారంలో జగన్నాధ స్వామి, కూర్మావతారంలో బలభద్రస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. మహతి సంగీత బృందం గాత్రం అలరించింది. లక్కోజి భవానీ, పరపటి లింగమూర్తి, పటాన రాహిత్య గాత్ర సహకారం అందించగా తిప్పన ధనుంజయరెడ్డి, చలపరాయి వినోద్‌కుమార్, చలపరాయి సాయిచరణ్‌లు వాయిద్య సహకారం అందించారు. అలాగే వెంకటేశ్వర భక్తిరంజని చిన్నా గురుస్వామి ఆధ్వర్యంలో భక్తిగీతాలు ఆలపించారు. హేమంత్‌కుమార్ బాడిత్య, నిత్యానంద బాడిత్య వాయిద్య సహకారం అందించారు.

# వెలుగు ఏపీఎం ప్రసాద్‌పై డిఆర్‌డిఎ పీడీకి ఫిర్యాదు



ఇచ్ఛాపురం, జూలై 9 ప్రభాతవార్త

స్థానిక వెలుగు ఏపీఎం సనపల ప్రసాద్‌పై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఇటీవల కేసుపురం పంచాయతీలో జరిగిన నూతన సిఎఫ్ నియామకం ఎన్నికల్లో ఏపీఎం ప్రసాద్ అక్రమాలకు పాల్పడ్డారని అయ్యప్ప స్వయంశక్తి సంఘం ఆర్గనైజర్ పిలక గౌతమి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గౌతమి భర్త పిలక కృష్ణతేజ పిర్యాదు పత్రాన్ని అందజేశారు. పత సీఎఫ్‌ను తొలగించి ఖాళీ చూపకుండా ఎన్నిక నిర్వహించారని, రహస్యంగా ఓటింగ్ జరపలేదని, పురుషుల సమక్షంలో నిర్వహించారని, ఎన్నికల నిబంధనలు పాటించలేదని అన్నారు. ఇదే విషయమై అదే గ్రామానికి చెందిన స్వయంశక్తి సంఘాలు వివరణ ఇచ్చాయి. సూరు లక్ష్మీకాంతం అనే సిఎఫ్ ఆరోగ్యం బాగోలేనందున 45 సంఘాల సమ్మతితో నేతాజీ సంఘం ఆర్గనైజర్ సూరు కల్పనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని, ఎటువంటి అవకతవకలు, రాజకీయ ఒత్తిళ్లు లేవని సంఘ ప్రతినిధులు మరో ప్రకటనలో వివరణ ఇచ్చారు.

# ఘనంగా అంతర్జాతీయ ఆటో దినోత్సవం వేడుకలు

కోటబొమ్మాళి, జూలై 9 ప్రభాతవార్త



అంతర్జాతీయ ఆటో దినోత్సవం సందర్భంగా మండలం హరిశ్చంద్రపురం పంచాయతీలో ఆటో డ్రైవర్లు ఘనంగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు వ్యవసాయశాఖ అధికారి పూజారి సత్యన్నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆటో యూనియన్ సభ్యులు, డ్రైవర్లు కేక్‌ను కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా సత్యన్నారాయణ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు వారు నమ్ముకున్న ఆటోను నడుపుకుంటూ నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్నారని, కష్టకాలంలో ఏ రాత్రి సమయంలో ఫోన్ చేసినా వారు వెంటనే వచ్చి మనకు తోడుగా ఉంటున్నారని వారి సేవలను ఆయన కొనియాడారు. అంతకు ముందు ఆటో డ్రైవర్లు సత్యన్నారాయణకు ఘనంగా సన్మానించి సత్కరించారు.

# హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే జైలుశిక్ష, జరిమానా




## జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, జూలై 9 ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేకుంటే జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధించడం జరుగుతుందని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాసంఘం అధ్యక్షురాలు బిఎంఆర్ ప్రసన్నలత అన్నారు. ఆమె మంగళవారం స్థానిక కోర్టు ఆవరణలో ద్విచక్ర వాహనదారులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ రహదారిలో ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ లేకపోవడం వల్ల తలకు తీవ్ర గాయాలు అయి ప్రాణాలు కోల్పోతున్నారని అందుకు ప్రతి ఒక్కరు వాహనాలు నడిపినప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆమె సూచించారు. మోటార్ వెహికల్ చట్టం ద్వారా ఇప్పుడు లైసెన్స్, ఇన్సురెన్స్, కాలుష్య నివారణ సర్టిఫికేట్ అదే విధంగా హెల్మెట్ లేకపోతే అధిక మొత్తంలో అంటే రూ.1000 నుంచి 10వేల రూపాయలు వరకు కూడా జరిమానాలు విధించబడతాయని శరీరంలో ఏ భాగానికి అయినా దెబ్బ తగిలితే కొంత వరకు వైద్యం ద్వారా సరి చేయవచ్చని, తలకి దెబ్బ తగిలితే వ్యక్తి తీవ్రంగా నష్టపోతారని, కోమాలోకి వెళ్లవచ్చని లేదా అక్కడికి అక్కడే మరణించవచ్చని కనుక ప్రతి ఒక్కరు తప్పనిసరిగా శిరస్త్రానం ధరించి మాత్రమే ద్విచక్ర వాహనాలు నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాది దుంపల నరసింహమూర్తి, బి.నారాయణరావు, యు.తిరుమలరావు, న్యాయవాద సంఘ కార్యదర్శి సీనియర్ న్యాయవాదులు పూజారి వాసుదేవరావు, అప్పలనాయుడు, పల్లి వాసుదేవరావు, బి.జీవం, బి.ధర్మారావు, కె.మన్మధరావు, ఏజీపీ తిరుపతి, పోలీస్ సిబ్బంది, కోర్టుస ఇబ్బంది 65 మంది కక్షిదారులు పాల్గొన్నారు.

# నా ఇటుక-నా అమరావతికి ఆర్థిక సాయమందించిన తెదేపా

కొత్తూరు, జూలై 9 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పిలుపు మేరకు స్పందించిన కొత్తూరు మండలం బలద గ్రామానికి చెందిన మండల తెలుగుదేశం కీలక నేతల్లో ఒకరైన మాతల గాంధీ నా ఇటుక-నా అమరావతి కార్యక్రమానికి మంగళవారం తన వంతు సహాయార్ధంగా రూ.10001 లను విరాళంగా ప్రకటించారు. ప్రకటించిన విరాళం రూ.10001లను నగదు రూపంలో స్థానిక సభ్యులు మామిడి గోవిందరావుకు అందజేశారు. నా ఇటుక-నా అమరావతి కార్యక్రమానికి స్పందించి రూ.10001 విరాళంగా అందించిన తెదేపా నేత మాతల గాంధీకి ఇది వరకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అమరావతి నిర్మాణానికి రూ.21వేలు విరాళం

మెళియాపుట్టి, జూలై 9 ప్రభాతవార్త



అమరావతి అభివృద్ధిలో భాగంగా పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పిలుపు మేరకు నా ఇటుక నా అమరావతి కొరకు తన వంతు సహాయంగా మెళియాపుట్టి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి రూ.21వేలు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హనుమంతు చంద్రశేఖర్, బమ్మిడి భాస్కరరావు, తారక, తదితరులు పాల్గొన్నారు.

10-7pg10exHMNWJQEBT.qxd:10-7pg10exHMNWJQEBT.qxd 1/1/02 6:06 AM Page 1



# వరల్డ్ సెకండ్ ర్యాంకర్ కోకో గాఫ్ ఓటమి



**ఢిల్లీ:** వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో మరో సంచలనం నమోదైంది. మహిళల సింగిల్స్ విభాగంలో ఇప్పటికే ప్రపంచ నంబర్ వన్, టాప్ సీడ్ పోలాండ్‌కు చేందిన స్వియాటెక్ ఇంటి ముఖం పట్టగా, తాజాగా ప్రపంచ రెండో ర్యాంకర్, రెండో సీడ్ అమెరికాకు చెందిన కోకోగాఫ్ కూడా ఈ జాబితాలో చేరింది. గత ఏడాది యూ ఎస్ ఓపెన్ టైటిల్ నెగ్గిన 20 ఏళ్ల కోకో గాఫ్‌కు వింబుల్డన్ టోర్నీ మరోసారి కలిసిరాలేదు. ఐదో ప్రయత్నంలోనూ ఆమె ప్రిక్వార్టర్ ఫైనల్‌ను దాటలేదు. అమెరికాకే చెందిన 23 ఏళ్ల ఎమ్మా నవారో ధాటికి కోకో గాఫ్ టోరీన నుండి నిష్క్రమించింది. 74 నిముషాల పాటు జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 17వ ర్యాంకర్ ఎమ్మా నవారో 6-4, 6-3తో కోకో గాఫ్‌ను ఓడించి తన కెరీర్‌లో తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. నెట్ వద్దకు దూసుకొచ్చిన 9 సార్లూ పాయింట్లు నెగ్గిన నవారో ప్రత్యర్థి సర్వన్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది. ఇతర ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో నాలుగో సీడ్ కజకిస్తాన్‌కు చెందిన రిబాకినా6-3,3-0తో రష్యాకు చెందిన కలిన్‌స్కాయాపై 13వ సీడ్ లాతేవయాకు చెందిన ఓస్టాపెంకో 6-2,6-3తో కజకిస్తాన్‌కు చెందిన పుతింత్‌సెవా, ఉక్రెయిన్‌కు చెందిన స్వితోలినా 6-2, 6-1తో చైనాకు చెందిన జిన్‌యువాంగ్‌పై గెలిపి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు.

# ఐసిసి బాస్ పోస్టుకు జై షా



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బాస్ పదవికి భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సెక్రటరీ జై షా పోటీలోకి దిగనున్నారు. తన హయంలో భారత్ క్రికెట్‌ను ఉన్నత శిఖరాకు తీసుకెళ్లే ప్రయత్నం చేసిన జైషా ఇప్పుడు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అధ్యక్ష పదవిపై కన్నేశారు. వాస్తవానికి వచ్చే నవంబరులో ఐసీసీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఈ మేరకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రస్తుత కార్యదర్శిగా వ్యవహారిస్తునన జై షా ఈ పదవికి బలమైన పోటీదారుగా పరిగణించారు. ఈ పదవికి జై షా ఎంపికైతే క్రికెట్ కౌన్సిల్‌కు అత్యంత పిన్న వయస్కుడైన ప్రసిడెంట్‌గా గుర్తింపు లభించనుంది. కాగా గత నాలుగేళ్లుగా ఐసీసీ అధ్యక్ష పదవిని న్యూజిలాండ్ ఆటగాడు గ్రెగ్ బార్క్లే నిర్వహిస్తున్నాడు. బార్క్లే మరో పర్యాయం అధ్యక్షునిగా కొనసాగ డానికి అర్హులు. అయితే జై షా ఎన్నికల్లో పోట చేస్తే మాత్రం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యే అవకాశాలు ఉన్నాయి. మరోక్క ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడి పదవీ కాలాన్ని సవరించింది. గత మూడు పర్యాయాల నుండి ఐసీసీ అధ్యక్షుని పదవీ కాలాన్ని 3 సంవత్సరాలకు మార్చారు. అలాగే ఒకే అధ్యక్షుడు రెండు పర్యాయాలు మాత్రమే ఈ పదవిని చేపట్టే వీలుండేలా నిబంధనలను మార్చారు. జై షా ఎంపికైతే క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షునిగా మూడేళ్లు పాటు కొనసాగనున్నారు.

# టీమిండియా కోచ్ నుండి వైదొలగిన రాహుల్ ద్రవిడ్



**ఢిల్లీ:** టీమిండియా హెడ్ కోచ్ పదవి నుడి రాహుల్ ద్రవిడ్ వైదొలగాడు. టీమిండియాకు వరల్డ్ అందించడంలో సఫలమైన కోచ్‌గా ప్రశంసల మధ్య తన పదవి నుండి తప్పుకున్నాడు. రవిశాస్త్రి తర్వాత 2021 నంబరులో టీమిండియాకు కోచ్‌గా వచ్చిన ద్రవిడ్ తన మార్క్ చూపించాడు. రొటేషన్ పద్ధతిలో కుర్రాళ్లను ప్రోత్సహిస్తూ లైనప్‌ను పటిష్టం చేశాడు. అంతే కాదు రోహిత్ శర్మతోతో సమన్వయంతో జట్టును ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు తీసుకెళ్లాడు. ఆ తర్వాత శ్రీలంక గడ్డపై ఆసియా కప్ విజేతగా నిలిపాడు. అయితే సొంతగడ్డపై జరిగిన వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్ సేన ఆఖరి మెట్టుపై తడబడి ఆస్ట్రేలియాకు ట్రోఫీ అప్పగించింది. ఆ ఓటమితో ద్రవిడ్ ఇక కోచ్‌గా ఉండకూడదని డిసైడ్ అయ్యాడు. అతడి పదవీ కాలం 2023 వన్డే ప్రపంచ కప్ వరకూ ఉండేది. అయితే టీ 20 ప్రపంచ కప్-2024 దృష్ట్యా అతడిని పొడిగిస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిర్ణయం తీసుకుంది. దీనికి రాహుల్ కూడా అంగీకరించాడు. టీ 20 ప్రపంచ కప్‌ను టీమిండియా కైవసం చేసుకున్న దదుపరి ద్రవిడ్ పదవీ కాలం ముగుస్తోంది. ఇక ఆ తర్వాత రోహిత్, ద్రవిడ్ అనుకున్నట్లుగానే కరీబియన్ గడ్డపై టీ 20 వరల్డ్ కప్ గెలిచి చూపించారు. దీంతో హెడ్ కోచ్ పదవి నుండి గౌరవంగా వైదొలగాడు. ఇక కొత్త హెడ్ కోచ్ కోసం ఇప్పటికే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఇంటర్వ్యూలు నిర్వహించింది. హెడ్ కోచ్ పదవికి దాదాపు ఎంపిక చేసినా, ఇంకా దాన్ని ప్రకటించ లేదు.

# భారత్, పాక్ హై ఓల్టేజ్ మ్యాచ్ ఖరారు

## వచ్చే మార్చి 1న లాహోర్ వేదికగా ఢీ.. 8 దేశాలు, 15 మ్యాచ్‌లు




**ఢిల్లీ:** దాయాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ-2025 జరగనుంది. ఇందులో భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. దీనికి సంబంధించి పాకిస్థాన్ షెడ్యూల్ విడుదల చేసింది. దీని డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పంపించింది. ఛాంపియన్ ట్రోఫీ టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుండి మార్చి 9వ తేదీ వరకూ జరగనుంది. ఇందులో మొత్తం ఎనిమిది దేశాలు పాల్గొంటున్నాయి. భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా దేశాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి. ఈ ఎనిమిది జట్లను రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్-ఎలో టీమిండియా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లు, గ్రూప్-బిలో ఆస్ట్రేలియా, దక్షినాఫ్రికా, ఇంగ్లండ్, ఆఫ్గనిస్థాన్‌లు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లన్నింటినీ పాకిస్థాన్‌లోని మూడు ప్రాంతాల్లో నిర్వహించనుంది.లాహోర్, రావల్పిండి, కరాచీవేదికగా టోర్నమెంట్ మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం 15 మ్యాచ్‌లు జరుగుతాయి. ఇందులో 7 మ్యాచ్‌లు లాహోర్‌లో జరగ్గా, 3 కరాచీ,5 రావల్పిండిలో నిర్వహించేలా షెడ్యూల్ డిజైన్ చేసింది. సెమీ ఫైనల్స్‌కు కరాచీ, రావల్పిండి వేదికలుగా, ఫైనల్‌కు లాహోర్ ఆతిధ్యం ఇవ్వనున్నాయి. ఈ క్రమంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కరాచీ, లాహోర్, రావల్పిండిలోని తన స్టేడియంలను మరమ్మతు చేయడం ప్రారంభించింది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో జరిగే మ్యాచ్‌ల్లో భారత్ సెమీ ఫైనల్స్, ఫైనల్స్ కాకుండా, మూడు దేశాలతో తలపడనున్నట్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు విడుదల చేసిన షెడ్యూల్‌లో పేర్కొంది. భారత్, పాకిస్థాన్ మధ్య మార్చి 1వ తేదీన హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. అలాగే ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్‌తో పాటు,బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లతో టీమిండియా తలపడనుంది. ఛాంపియన్స్ ట్రోఫీప్రతిపాదిత షెడ్యూల్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ఫిబ్రవరి 19వ తేదీన కరాచీలో న్యూజిలాండ్-పాకిస్థాన్‌కు మధ్య మ్యాచ్ జరగనుంది. అలాగే 20వ తేదీన లాహోర్‌లో బంగ్లాదేశ్-భారత్, 21న కరాచీలో ఆఫ్గనిస్తాన్- దక్షిణాఫ్రికా, 22న లాహోర్‌లో ఆస్ట్రేలియా-ఇంగ్లండ్, 23న లాహోర్‌లో న్యూజిలాండ్-భారత్, 24న రావల్పిండిలో పాకిస్థాన్-బంగ్లాదేశ్, 25న లాహోర్‌లో ఆఫ్గనిస్థాన్-ఇంగ్లండ్, 26న రావల్పిండిలో ఆస్ట్రేలియా-దక్షిణాఫ్రికా, 27న లాహోర్‌లో బంగ్లాదేశ్-న్యూజిలాండ్, 28న రావల్పిండిలో ఆఫ్గనిస్థాన్-ఆస్ట్రేలియా, మార్చి 1వ తేదీన లాహోర్‌లో పాకిస్థాన్-భారత్, 2వ తేదీన రావల్పిండిలో దక్షిణాఫ్రికా-ఇంగ్లండ్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. అలాగే మార్చి 5వ తేదీన కరాచీలో సెమీ ఫైనల్స్-1, 6వ తేదీన రావల్పిండిలో సెమీ ఫైనల్స్-2, మార్చి 9వ తేదీన లాహోర్‌లో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అయితే పాక్ పర్యటనకు టీమిండియా వెళ్లే అవకాశం లేదనేది ఇప్పటికే స్పష్టమైంది. దీంతో భారత్, పాక్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు హైబ్రిడ్ మోడల్ తదితన ప్రత్యమ్నాయ మార్గాలపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దృష్టి సారించింది.

### చివరిగా 1996లో పాక్ ఐసీసీ వన్డే వరల్డ్ కప్

పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిధ్యమిచ్చింది. ఆ తర్వాత 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్‌లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమ్ ఇండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత నుండి ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా ఇండో పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్‌లలో మాత్రమే తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. టీమ్ ఇండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించడంతో చివరకు హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్‌ను నిర్వహించారు. ఈ పరిస్థితుల్లో వచ్చే ఏడాది జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం వేదికను మార్చడం లేదా గత ఆసియా కప్ మాదిరిగానే హైబ్రిడ్ మోడల్‌ను ఏర్పాటు చేయడంపై సమాలోచనలు జరుగుతున్నాయి.

# పారిస్ ఒలింపిక్స్ చెఫ్ దే మిషన్‌గా షూటర్ నారంగ్

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ చెఫ్ దే మిషన్‌గా షూటర్ గగన్ నారంగ్ నియమితులయ్యారు. ఇప్పటి వరకూ చెఫ్ దే మిషన్‌గా ఉన్న బాక్సర్ మేరీ కోమ్ స్థానంలో నారంగ్‌ను ఎంపిక చేస్తూ భారత్ ఒలింపిక్స్ సంఘం నిర్ణయం తీసుకుంది. నారంగ్ గత ఒలింపిక్స్‌లో నాలుగు పతకాలు సాధించాడు. అలానే ఈ ఒలింపిక్స్ ప్రారంభోత్సవ వేడుకల్లో భారత జాతీయ పతాకాన్ని చేతపట్టి ముందు వరుసలో నడిచే గొప్ప అవకాశాన్ని పివి సింధు కూడా దక్కించుకుంది. భారత్ జట్టు తరపున మహిళా ఫ్లాగ్ బేరర్‌గా సింధు వ్యవహరించనుంది. పురుషుల్లో శరత్ కమల్ కూడా ఫ్లాగ్ బేరర్‌గా వ్యవహరించనున్నాడు ఈ విషయాన్ని ఇండియన్ ఒలింపిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిటి ఉష వెల్లడించారు.

# లంక టూర్‌కు హార్థిక్, రాహుల్‌కు టీమిండియా పగ్గాలు!

## 27 నుండి అగస్టు 7 వరకూ టి20, వన్డేలు




**ఢిల్లీ:** టీమిండియా ప్రస్తుతం ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌లో భాగంగా జింబాబ్వేలో పర్యటిస్తోంది. ఇది ముగిసిన వెంటనే భారత్ జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఈ నెల 27వ తేదీన జరగనున్న టీ 20తో శ్రీలంకలో భారత్ టీమిండియా పర్యటన ప్రారంభమవుతుంది. ఈ టూర్‌లో భాగంగా టీమిండియా ఆతిధ్య శ్రీలంక జట్టుతో మూడు టీ 20లు, మూడు వన్డేల సిరీస్‌లో తలపడనుంది. ఈ క్రమంలో శ్రీలంక టూర్‌కు రెండు వేర్వేరు జట్లను వచ్చే వారం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సెలక్షన్ కమిటీ ప్రకటించనుంది. ముఖ్యంగా లంకతో వన్డే సిరీస్‌కు టిమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు, క్రికెటర్లు విరాట్ కోహ్లీ, జస్ప్రిత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బోర్డు భావిస్తోంది. దీంతో లంకతో టీ 20ల్లో హార్థిక్ పాండ్యాకు, వన్డే సిరీస్‌లో కెఎల్ రాహుల్‌కు టిమిండియా పగ్గాలు అప్పగించాలని అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కెప్టెన్సీ పోటీలో శుభమాన్ గిల్ కూడా ఉన్నాడు. కాగా సిరీస్‌లో భాగంగా మొదట టీ 20 జూలై 27వ తేదీన, చివరి రెండు మ్యాచ్‌లు జూలై 28, 30 తేదీల్లో జరుగుతాయి. ఈ టీ 20 సిరీస్ అనంతరం అగస్టు 2, 4, 7 తేదీల్లో వరుసగా మూడు వన్డేలు ఆడనుంది. టీ 20 సిరీస్‌లో భాగంగా ఫస్ట్ మ్యాచ్ జూలై 27వ తేదీన, సెకండ్ మ్యాచ్ 28వ తేదీన, థర్డ్ మ్యాచ్ 30వ తేదీన, వన్డే సిరీస్‌లో భాగంగా అగస్టు 2వ తేదీన మొదటి మ్యాచ్, 4వ తేదీన రెండవ మ్యాచ్, 7వ తేదీన మూడో వన్డే మ్యాచ్ జరగనున్నాయి. భారత్ కాలమాన ప్రకారం టీ 20 మ్యాచ్‌లన్నీ సాయంత్రం 7.30 గంటలకు, వన్డే మ్యాచ్‌లు మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమవుతాయి. ఈ ఆరు మ్యాచ్‌లకు వేదికలను ప్రకటించాల్సి ఉంది. శ్రీలంక జట్టుక వనిందు హసరంగా కెప్టెన్‌గా కొనసాగుతాడు. ఇక భారత్ జట్టుకు కెప్టెన్‌గా ఎవరిని ఎంపిక చేస్తారనే విషయం ఆసక్తికరంగా మారింది. శ్రీలంకతో తలపడే టీమిండియా జట్టుకు హార్థిక్ పాండ్యా, శుభమాన్ గిల్, రాహుల్ కెప్టెన్సీ రేసులో ఉన్నారు.

# వాణిజ్యం

# పెరిగిన జీవితబీమా ప్రీమియంలు!

**ముంబై, జులై 9:** దేశంలో బీమా చేసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. దాదాపు ప్రతి దానికి బీమా ఉంది. దీంతో బీమా రంగంలోకి అనేక కంపెనీలు అడుగుపెడుతున్నాయి. అయితే పాలసీ ప్రీమియాలను కూడా కంపెనీలు పెంచుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జీవిత బీమా కంపెనీల కొత్త బిజినెస్ ప్రీమియం దాదాపు 23శాతం పెరిగింది. జీవిత బీమా కంపెనీలలో, దేశంలోని అతిపెద్ద కంపెనీ ఎల్ఐసి కొత్త వ్యాపార ప్రీమియంలో అత్యధికంగా 28శాతం పెరిగింది. ప్రభుత్వరంగ ఎల్ఐసితో పాటు ప్రైవేట్ రంగ జీవిత బీమా కంపెనీల కొత్త బిజినెస్ ప్రీమియం కూడా 14.6శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీవిత బీమా కంపెనీల మొదటి సంవత్సరం ప్రీమియం వార్షిక ప్రాతిపదికన దాదాపు 23శాతం పెరిగింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ డేటా ప్రకారం, న్యూ బిజినెస్ ప్రీమియం వార్షిక ప్రాతిపదికన 22.91 శాతం పెరిగింది. ఇది 2025 మొదటి త్రైమాసికంలో రూ.89,726.7 కోట్లకు పెరిగింది. ఇది 2024 మొదటి త్రైమాసికంలో రూ.73,004.87 కోట్లుగా ఉంది. గ్రూప్ ప్రీమియం పెరుగుదల ఆధారంగా జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ 28.11 శాతం పెరుగుదలతో రూ.57,440.9 కోట్లు ఆర్జించింది. గ్రూప్ ఇన్సూరెన్స్ విభాగంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న ఎల్ఐసి, 2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో గ్రూప్‌సింగిల్ ప్రీమియం ద్వారా రూ.44,671.86 కోట్లు ఆర్జించినట్లు డేటాను బట్టి తెలుస్తోంది. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే 33.49శాతం పెరిగింది. ఇంకోవైపు ప్రైవేట్ బీమా కంపెనీల న్యూ ఇయర్ ప్రీమియం 14.62 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. దీంతో 28,167.66 కోట్ల రూపాయల నుంచి 32,285.8 కోట్ల రూపాయలకు పెరిగింది. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం 13శాతం పెరిగి 7,032.69 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా 23.5 శాతం పెరిగి రూ.3,768.55 కోట్లకు చేరుకుంది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ 9.19శాతం, బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ 17.78శాతం, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ 11.87శాతం వృద్ధిని నమోదు చేశాయి. బీమా రంగంలో ప్రస్తుతం ఎల్ఐసి మార్కెట్ వాటా 64శాతంగా ఉంది.





# హాల్దీరామ్స్‌లో బ్లాక్ స్టోన్ వాటా కొనుగోలు!

**ముంబై, జులై 9:** ప్రముఖ పెట్టుబడి సంస్థ బ్లాక్ స్టోన్ దేశంలోని అతి పెద్ద సావరీస్, స్నాక్స్ కంపెనీ హాల్దీరామ్స్‌లోవాటా కొనుగోలు చేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. రూ.70వేల కోట్ల విలువతో ఉన్న వ్యాపారంలో నియంత్రణ వాటా కోసం చర్చలు జరుగుతోన్నాయని కూడా తెలుస్తోంది. బ్లాక్‌సోన్, కన్సార్టియం భాగస్వాములు అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, సింగపూర్‌కు చెందిన జిఐసి-బ్లాక్ స్టోన్ ఖరారైతే, హాల్దీరామ్ రూ.70వేల కోట్ల విలువను పొందవచ్చు. ఇంతకుముందు ఖరీదైన వాల్యుయేషన్ కారణంగా చర్చలు ప్రారంభమయ్యాయి. బ్లాక్‌స్టోన్ కన్సార్టియం స్నాక్ మేకర్‌లో 76శాతం వరకు వాటాను కొనుగోలు చేసేందుకు చర్చలు జరుపుతోందని ఒక సంస్థ మే 14న నివేదించింది. గత కొన్ని వారాలుగా హాల్దీరామ్ ప్రమోటర్లు, బ్లాక్‌స్టోన్ మధ్య చర్చలు మరోసారి ఊపందుకున్నట్లు తెలుస్తోంది. ఒక ఒప్పందం కార్యరూపం దాల్చినట్లయితే, ఇది ఇప్పటివరకు భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ ఈక్విటీ కొనుగోలు అవుతోంది. హాల్దీరామ్ ప్రమోటర్లు కూడా ఐపిఒ ద్వారా వాటాలను విక్రయించే ఆలోచనలో ఉన్నందున బ్లాక్‌స్టోన్‌తో చర్చలు విచ్ఛిన్నం కావచ్చని తెలుస్తోంది. హాల్దీరామ్ స్నాక్స్ ప్రైవేట్ లిమిటెడ్, హాల్దీరామ్ ఫుడ్స్ ఇంటర్నేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లను హాల్దీరామ్ స్నాక్ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో విలీనం చేస్తున్నారు. కొత్త కంపెనీలో ఢిల్లీ బ్రాంచ్ 56శాతం వాటాను కలిగి ఉండగా, నాగ్‌పూర్ బ్రాంచ్ 44శాతం వాటాను కలిగి ఉంటుంది. ఈ విలీనానికి కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఈ ప్రక్రియ త్వరలో పూర్తవుతుంది. గత నెలలో అగర్వాల్ కుటుంబం కూడా తన వ్యాపారం ఐపిఒను తీసుకురావాలని ఆలోచిస్తున్నట్లు కూడా తెలిసింది. గ్లోబల్ ఫండ్స్ మద్దతుదారులు గత కొన్ని నెలలుగా హాల్దీరామ్స్ యజమానులైన అగర్వాల్ కుటుంబానికి చెందిన ఢిల్లీ, నాగ్‌పూర్‌కు చెందిన సభ్యులతో చర్చలు జరుపుతున్నారు. ఈ కొనుగోలుకు సంబంధించిన డీల్





# మారుతి మార్కెట్ విలువ రూ.4 లక్షల కోట్లు

**ముంబై, జులై 9:** దేశంలోని అతి పెద్ద ఆటోమొబైల్ కంపెనీ మారుతి సుజుకీ స్టాక్ మంగళవారం ట్రేడింగ్ సెషన్‌లో భారీగా పెరిగింది. జులై 9, 2024 సెషన్‌లో మారుతి సుజుకి స్టాక్ 7శాతం పెరిగి రూ.856 పెరిగి రూ.12,959.59కి చేరుకుంది. హైబ్రిడ్ కార్ల రిజిస్ట్రేషన్‌పై పన్నుకు సంబంధించి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మారుతి స్టాక్ పెరిగింది. ఉత్తరప్రదేశ్‌లో పర్యావరణానికి మేలు చేసే హైబ్రిడ్ కార్లపై రిజిస్ట్రేషన్ పన్నును పూర్తిగా రద్దు చేయాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించింది. యోగి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఉత్తర ప్రదేశ్‌లో హైబ్రిడ్ కార్ల ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. రాష్ట్రంలో విక్రయించే చిన్న నుంచి పెద్ద హైబ్రిడ్ కార్ల ధరలు రూ.50 వేల నుంచి రూ.3.50 లక్షల వరకు తగ్గవచ్చని భావిస్తున్నారు. యోగి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం హైబ్రిడ్ కార్లపై ఎక్కువ దృష్టిసారించిన మారుతి సుజుకికి పెద్ద ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. కంపెనీకి చెందిన హైబ్రిడ్ కార్లు చౌకగా ఉంటే, అమ్మకాలు పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో కంపెనీ లాభాలు పెరిగే అవకాశం కూడా ఉంది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మారుతి సుజుకి స్టాక్‌లో పెరుగుదల కనిపించింది. గత సెషన్‌లో ఈ షేరు రూ.12,104 వద్ద ముగిసింది. ఇది మంగళవారం సెషన్‌లో రూ.12,325 వద్ద ప్రారంభమై, 7శాతం పెరిగి రూ.12,960కి చేరుకుంది. మారుతి సుజుకి మార్కెట్ విలువ రూ.4 లక్షల కోట్లు దాటింది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ప్రపంచ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లతో మార్కెట్లో ఉత్సాహం నెలకొంది. ముఖ్యంగా బ్లూచిప్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలను నడిపించింది. సెన్సెక్స్ ఉదయం 80,107.21 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోకి కొనసాగింది. చివరికి సెన్సెక్స్ 391.26 పాయింట్లు పెరిగి 80,351.64 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 112.65 పాయింట్లు పెరిగి 24,433.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.49గా ఉంది. మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, సన్‌ఫార్మా, టైటాన్ కంపెనీల షేర్లు రాణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూస్టీల్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ రకం బ్యారెల్ చమురు ధర 85.47, బంగారం ఔన్సు ధర 2370 డాలర్ల వద్ద నిలిచింది.





# రైల్వే స్టాక్స్ రయ్..రయ్

**ముంబై, జులై 9:** కేంద్ర ప్రభుత్వం మౌలిక సదు పాయాలపై దృష్టిసారిస్తోంది. ముఖ్యంగా రవాణాకు సంబంధించి రోడ్లు, రైల్వేలపై ఖర్చు పెడుతోంది. దీంతో రైల్వేసంబంధిత కంపెనీల స్టాక్స్ జోరుగా ట్రేడవుతున్నాయి. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్ఎల్) షేర్లు భారీగా పెరిగాయి. 15శాతంకంటే ఎక్కువగా పెరిగింది. ఐఆర్ఎఫ్‌సి షేరు తొలిసారిగా రూ.200పైన కొనసాగింది. జులై 23, 2024న సమర్పించే బడ్జెట్‌లో ప్రభుత్వం రైల్వేలకు భారీ నిధులు కేటాయించే అవకాశం ఉందని వార్తలు రావడంతో రైల్వే స్టాక్‌ల్లోర్యాలీ కనిపిస్తోంది. మంగళవారం ట్రేడింగ్ అన్ని ప్రభుత్వ పిఎస్‌యు రైల్ స్టాక్స్ పెరుగుతున్నాయి. రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ స్టాక్ 16శాతం కంటే ఎక్కువనే పెరిగి రూ.568 వద్ద జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకుంది. ఒక నెలలో 50శాతం, ఆరు నెలల్లో 200శాతానికి పైగా స్టాక్ పెరిగింది. మూడు సంవత్సరాలలో స్టాక్ 16 రెట్లు పెరిగింది. ఐఆర్ఎఫ్‌సి స్టాక్‌లో కూడా బలమైన పెరుగుదల కనిపిస్తోంది. తొలిసారి గా ఐఆర్ఎఫ్‌సి షేర్లు రూ.200దాటి రూ.206 కు చేరాయి. ఐఆర్ఎఫ్‌సి షేర్లు 2024లో 101 శాతం రాబడిని ఇచ్చాయి. రెండు సంవత్సరాల్లో స్టాక్ 9 రెట్లు పెరిగింది. ఇర్కాన్ ఇంటర్నేషనల్ షేర్లు జీవిత కాల గరిష్టస్థాయి రూ.334 వద్ద కొనసాగింది. బిఇఎంఎల్ 3.36 శాతం పెరిగి 5236 రూపాయల వద్ద, రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 3.28 శాతం వృద్ధితో కొనసాగుతోంది. టెక్స్‌మాకో రైల్‌షేర్ 4.50 శాతం పెరుగుదలతో 285 రూపాయల వద్ద ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను జులై 23న సమర్పించనున్నారు. ఈ సంవత్సరం 10వేల కొత్త రైలు కోచ్‌లతో పాటు 2500 ప్యాసింజర్ కోచ్‌లను తీసుకు రానున్నట్లు రైల్ మంత్రి ప్రకటించిన విషయం విదితమే.




# ఫండ్స్‌లోకి రూ.40వేల కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జులై 9:** గత కొద్ది కాలంగా మార్కెట్లో పెట్టుబడులు క్రమంగా పెరుగుతున్నాయి. అధిక రాబడి, ఇన్వెస్ట్ చేసిన అమౌంట్ వేగంగా రెట్టింపు కావడం, పెట్టుబడి ప్రాసెస్ కూడా సులభంగా ఉండడంతో ప్రజలు పెద్దఎత్తున ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లలో పెట్టుబడులు పెడు తున్నారు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) జులై 9న విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం జూన్‌లో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ లోకి పెట్టుబడులు 17శాతం పెరిగి రూ.40,608.19 కోట్లకు చేరుకున్నాయి. అంతకుముందు మే నెలలో ఇన్‌ఫ్లోల విలువ రూ.34,697 కోట్లుగా ఉంది. అదే ఏప్రిల్ నెలలో రూ.18,917 కోట్లుగా నమోదయ్యాయి. మొత్తంగా జూన్‌లో మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నిర్వహణలో ఉన్న ఆస్తులు రూ.61.16 లక్షల కోట్లకు చేరాయని డేటా చూపించింది. అదే సమయంలో డెట్ మ్యూచువల్ ఫండ్స్ పరంగా, మేలో రూ.42,295 కోట్ల ఇన్‌ఫ్లోతో పోలిస్తే మొత్తం అవుట్‌ఫ్లో రూ.1,07,357 కోట్లుగాఉంది. సిప్ ఇన్వెస్ట్‌మెంట్ల ప్రజలకు అవగాహన ఉండడం, పరిశ్రమల వృద్ధి, భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ దేశాల కంటే బాగా రాణిస్తుండడం, మార్కెట్లుర్యాలీ చేస్తుండడం వల్ల లాంగ్ టర్మ్‌లో అధిక రాబడి కోసం ప్రజలు ఈక్విటీ ఫండ్స్‌లోకి పెద్ద ఎత్తున నికర పెట్టుబడులు పెడుతున్నారని కోటక్ మహీంద్రా మ్యూచువల్ ఫండ్ నేషనల్ హెడ్,సేల్స్, మార్కెటింగ్ అండ్ డిజిటల్ బిజినెస్ మనీష్ మెహతా అన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.